జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 05, జూన్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

కూటమి సునామి

హలో ఏపీ.. బైబై వైసీపీ

- టీడీపీ విజయతాండవం
- ఫ్యాన్ తునాతునకలు
- వికసించిన 'కమలం'
- మెరిసిన 'గ్లాసు'
- టీడీపీకి ఒంటరిగానే 136 సీట్లు
- 16 లోక్‌సభ స్థానాల్లో గెలుపు
- 10తో సరిపెట్టుకున్న వైకాపా
- 4 లోక్‌సభ స్థానాల్లో గెలుపు
- 21కి 21 సీట్లు గెలిచేసిన జనసేన
- 2 లోక్‌సభ స్థానాల్లో విజయం
- బీజేపీకి 8 అసెంబ్లీ, 3 లోక్‌సభ

(మార్తి సుబ్రహ్మణ్యం)

విధ్వంసం ఎలా ఉంటుంది?.. ఊచకోత ఎలా ఉంటుంది?.. భూకంపం ఎలా ఉంటుంది?.. సునామీ ఎలా ఉంటుంది?.. ప్రళయం ఎలా ఉంటుంది?.. మహోత్పాతం ఎలా ఉంటుంది?..కంటికి కనిపించని భూతం విరుచుకుపడితే ఎలా ఉంటుంది? వందటన్నుల ఆటంబాబు ఒక్కసారి ఒక్కచోటనే పేలితే ఎలా ఉంటుంది? పిడుగులన్నీ కూడబలుక్కుని ఒకే చోట గర్జిస్తే ఎలా ఉంటుంది? ప్రశాంతంగా సాగే ప్రయాణంలో ల్యాండ్‌మైన్ పేలితే ఎలా ఉంటుంది? ఎలా ఉంటుందంటే.. ఏపీలో ప్రజాగర్జనలా ఉంటుంది. ఎన్డీయే కూటమి రూపంలో, ప్రత్యర్థి వైసీపీపై విరుచుకుపడిన జనసునామీలా ఉంటుంది. అవును ఇదో ప్రజావిప్లవం. ఇదో ఉవ్వెత్తున పడిలేచిన చైతన్య కెరటం. జనసేనుగర్జనకు వైసీపీ 'ఫ్యాను' తునాతునకలయిన సందర్భం. అన్ని వర్గాలూ ఒక గొంతుకతో కూటమిని నినదిస్తూ గర్జించిన సమయం. ఐదేళ్ల జగన్ నియంత పాలనకు ముసుగేసి, రోడ్డుమీద నిర్దయగా ఈడ్చుకెళ్లిన తిరుగుబాటుకు నిలువెత్తు సంకేతం.

అవును.. బ్రహ్మాండం బద్ధలయిదంటామే. ఏపీలో నిజంగా అదే జరిగింది. 151 స్థానాల తిరుగులేని బలంతో విర్రవీగి.. ప్రజాస్వామ్యాన్ని పరిహసించి... అంబేద్కర్ రాజ్యాంగానికి పాతరేసి.. రాజారెడ్డిస్వామాన్ని స్థాపించి.. వికృత వికటాట్టహాసంతో జనాలను వేధించిన, నయా పులకేసి జగన్మోహన్‌రెడ్డి పాలనను ప్రజలు నిలువుపాతరేశారు. ఒకప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకే సాహసించని టీడీపీని ప్రజలు నెత్తినపెట్టుకున్నారు. ఫలితాలు వెలువడినప్పటి నుంచీ కూటమి ప్రభంజనం సునామీలా వెల్లువెత్తింది. ఆరా మస్తాన్, పరిపూర్ణానంద స్వామి, వేణుస్వామి, ప్రొఫెసర్ నాగేశ్వర్, తెలికెపల్లి రవి, జకీర్, మిగతా.. 2లో

విజయంతో పాటే విపత్తు!

(మార్తి సుబ్రహ్మణ్యం)

ప్రపంచ సైకిల్ దినోత్సవం మరుసటిరోజు ఆంధ్రా ప్రజలు సుమానీలా సైకిల్ ఎక్కారు. గత ఎన్నికల్లో కేవలం 23 సీట్లు ఇచ్చిన ఆంధ్రా ఓటరు, ఈసారి ఆ ఒక్క పార్టీకే 137 స్థానాలు పువ్వుల్లో పెట్టి అప్పగించడం రికార్డే. ప్రజాగ్రహం-ప్రజాభిమానం ఒక్కోసారి అంత వింతగా-ఊహించని విధంగా ఉంటుంది. దానికే పొంగిపోయి తలకెక్కిన అహంకారంతో నిర్ణయాలు తీసుకుంటే, వైసీపీలా పతనం తప్పదు.

ఎన్డీయేతో జతకట్టి విజయభేరి మ్రోగించిన టీడీపీకి అభినందనలు. అయితే ఈ విజయం ఆషామాషీగా దక్కింది కాదు. లక్షలాదిమంది కార్యకర్తల రెక్కల కష్టం. వేలాదిమంది నేతల శ్రమ. అంతకుమించి అధినేత చంద్రబాబునాయుడు మేధస్సు. కాయకష్టం. ప్రజావ్యతిరేకతను ఓటుగా మలిచిన చాణక్యం. లోకేష్, పవన్ కల్యాణ్‌ల దన్ను. అన్నీ కలసి వెరసి చంద్రబాబును నాలుగోసారి పాలకుడిగా గద్దెనెక్కేందుకు అక్కరకొచ్చిన అంశాలే. దీనికి ప్రధాన కారణం పవన్‌కల్యాణ్ సహకారం అన్నది మనం మనుషులం అన్నంత నిజం. పవన్‌ను తన దారిలోకి తెచ్చుకుని, ఆయనతో సమన్వయం నెరిపిన రాజకీయ చతురతే ఈ ఘన విజయానికి అసలు రహస్యం.

ఈ అపూర్వ-అనన్య-అనితర సాధ్యం-అద్భుతమైన విజయంతో కూటమి పొంగిపోతే అది పొరపాటే. అసలు కష్టం ఇప్పుడే మొదలుకాబోతోంది. ఇప్పుడు దక్కింది అధికారం అనుకుంటే పొరపాటే. అది పెను బాధ్యతగానే గుర్తించాలి. జగన్ పాలనా వ్యవస్థతోపాటు, ఖజానాను కుప్పకూల్చారు. అప్పుల చిప్ప అందించి వెళ్లిపోతున్నారు. దాదాపు 15 లక్షల కోట్ల రూపాయల అప్పులు, భద్రంగా చంద్రబాబు చేతికి ఇచ్చి నిష్క్రమిస్తున్నారు. సంక్షుభిత రాష్ట్రాన్ని గాడిలో పెట్టడంతోపాటు, ఖాళీ అయిన ఖజానాను పూడ్చడం ఆర్థిక నిపుణుడైన బాబుకు సరికొత్త సవాలు. కేంద్రంలో ఎన్డీయేనే అధికారంలో ఉన్నందున సాయానికి కొదవ ఉండకపోవచ్చు. కాకపోతే ఏపీలోని బీజేపీ నేతల భిన్న స్వరాలతోనే రాజకీయంగా ఇబ్బంది.

కానీ జగన్ పతనాన్ని దగ్గరుండి శాసించిన ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలివ్వడమే చంద్రబాబుకు తక్షణ సవాలు. జగన్ పెండింగ్‌లో పెట్టి వెళ్లిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు అంశం కత్తిమీద సాము. జగన్ నేర్పిన గుణపాఠాలతో ఉద్యోగులు ఇకపై గొంతెమ్మకోర్కెలు కోరకుండా, తమ స్థానమేమిటో తెలిసి నడుచుకోవచ్చు. ఎందుకంటే ఇప్పుడు ఉద్యోగులకు వైసీపీ దన్ను కూడా ఉండదు. ఉద్యోగుల ఓట్లకు కత్తెర పెట్టాలని ధీల్లీదాకా వెళ్లిన వైసీపీని, ఉద్యోగులు ఏ మొహం పెట్టుకుని ఆశ్రయిస్తారు?

ఫలితాలు పరిశీలిస్తే, రాష్ట్రంలోని దాదాపు అన్ని వర్గాలూ కూటమికే పట్టం కట్టినట్లు స్పష్టం చేస్తున్నాయి. అంటే అందరి ఆశలు నెరవేర్చడం కూటమికి సవాలు. సంక్షేమ పథకాలు అందుకున్న వారు సైతం కూటమికే జై కొట్టారంటే, కూటమి మేనిఫెస్టోపై పెట్టుకున్న ఆశలే దానికి కారణం. మేనిఫెస్టోను సంపూర్ణంగా అమలుచేయడం పైనే కూటమి భవితవ్యం ఆధారపడి ఉంది. కూటమి మధ్య సమన్వయం కొనసాగించడం కూడా ఒక సవాలే. నిజం చెప్పాలంటే.. అసలు కూటమి ఎలాంటి హామీలు ఇవ్వకపోయినా ఎన్నికల్లో విజయం సాధించేది. ల్యాండు టైటిలింగ్ యాక్టు, పాసు పుస్తకాలపై జగన్ ఫొటో అంశాలే జగన్ ఓటమిని శాసించాయి. జగన్ అన్ని పథకాలిచ్చినా జనం ఎందుకు ఓటు వేయలేదంటే.. సంక్షేమ పథకాల తాయిలాలు విజయానికి గీటురాయి కాదన్నది తేలిపోయింది.

ప్రధానంగా..ఈ ఐదేళ్లలో పార్టీ జెండా మోసి ఆర్థికంగా-శారీరంకంగా-రాజకీయంగా నష్టపోయిన వారిని ఆదుకోవడం చంద్రబాబు నైతిక బాధ్యత. చంద్రబాబు ఎప్పటిమాదిరిగా ఈసారి కూడా.. అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులకు పెద్దపీట వేసి, పార్టీ కోసం పనిచేసిన వారిని చిన్నబుచ్చితే, వ్యతిరేకత వచ్చేందుకు పెద్దగా సమయం పట్టదని గ్రహించాలి. పాలకుడిగా ప్రభుత్వానికి ప్రాధాన్యం ఇచ్చి, పార్టీని విస్మరిస్తే మళ్లీ కష్టాలు తప్పవు. కష్టకాలంలో దన్నుగా నిలిచిన వారిని అందలెక్కిస్తేనే, బాబుపై ఉన్న పాత ముద్ర చెరిగేది.

సూటు-బూటు వేసుకున్నవారికే బాబు ప్రాధాన్యం ఇస్తారన్న భావన తొలగించాలన్నదే కార్యకర్తల మనోభావన. ఇక కొత్తగా చేరిన వారికి- పాత కాపుల మధ్య స్థానికంగా మనస్పర్ధలు వచ్చే ప్రమాదం లేకపోలేదు. ఎన్నికల ముందు భారీ సంఖ్యలో వైసీపీ నుంచి వచ్చి చేరిన వారికి సత్వరన్యాయం చేస్తే, అది పార్టీ జెండా మోసిన వారి మనోభావాలను గాయపరిచినట్టే అవుతుంది. ముందు వారి మధ్య సమన్వయం సాధించడమే సవాలు. ఐదేళ్లూ పార్టీకి దూరంగా ఉండి, ఇప్పుడు బోకేలు తీసుకువస్తున్న వారితో ప్రయోజనం ఏమిటన్న పార్టీ వాదుల ప్రశ్నను కొట్టివేయలేం. జనంలో తిరగకుండా, పార్టీ ఆఫీసులో హడావిడి చేసే వారికంటే జనం మధ్యలో తిరిగేవారికే పట్టం కట్టాలన్నది కార్యకర్తల మనోభావన.

ఐదేళ్ల తర్వాత గద్దెనెక్కుతున్న టీడీపీ.. అదే ఐదేళ్ల క్రితం తన పతనానికి దారితీసిన పరిస్థితులు గుర్తు చేసుకుని, అడుగులు వేయటం అనివార్యం. ఐదేళ్ల క్రితం పార్టీపై వేసిన కులముద్ర వల్ల, అనుభవంలో వచ్చిన ప్రమాదాన్ని పరిగణనలోకి తీసుకోకపోతే మళ్లీ కష్టాలు తప్పవు. ఎందుకంటే కులం-మతం ప్రమాదకరమైన అస్త్రాలు. చంద్రబాబు చేతికి పార్టీ పగ్గాలు వచ్చిన తర్వాత, ఏ ఎన్నికల్లోనూ రెండోసారి పార్టీ విజయం సాధించలేదు.

దాన్ని దృష్టిలో ఉంచుకుని, మరో 30 ఏళ్లు వ్యవస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాలంటే..నమ్ముకున్న వారిని కులాలకు అతీతంగా సామాజికన్యాయం తప్పనిసరి. ప్రభుత్వంలో భాగస్వామ్యం లేని కులాలను అందలమెక్కించడం మరో బాధ్యత. ప్రభుత్వంలో ఒకే కులం వారికి ప్రాధాన్యం ఇస్తే వచ్చే గత్తర ఏమిటో జగన్ ద్వారా అర్థమయింది కాబట్టి, జగన్ చేసిన తప్పులనే టీడీపీ చేయకపోవడం ఉత్తమం.

విపక్షంలో ఉన్నప్పుడు పార్టీనేతలను వేధించిన అధికారులు మళ్లీ కులం-మతం-ప్రాంతం కార్డుతో పాలకుల చుట్టూ చేరే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికే 'ఆర్ట్ ఆఫ్ లివింగ్'లో ఆరితేరిన ఆ బాపతు అధికారులు అదే పనిలో ఉంటారు. ఉన్నారు కూడా! విశాఖ కలెక్టర్‌గా పనిచేసిన ఒక అధికారి, పొలిట్‌బ్యూరో సభ్యుడి దన్నుతో మళ్లీ వెలిగేందుకు ప్రయత్నిస్తున్నారట. ఇక గతంలో బాబు పేషీలోనే పనిచేసి, తర్వాత జగన్‌కు దగ్గరైన ఓ 'జాకెట్ అధికారి' తాను మళ్లీ సీఎంఓలోకి వస్తున్నానని ప్రచారం చేసుకుంటున్నారట. ఆయన సతీమణి వైసీపీ లీగల్‌సెల్‌కు కర్త-కర్మ-క్రియలా వ్యవహరించారు. ఇవన్నీ కొన్ని ఉదాహరణలే. పైగా యవనేత లోకేష్ తరచూ చెప్పిన రెడ్‌బుక్ అమలుపై, ఇప్పుడు పార్టీ శ్రేణులు ఆసక్తితో ఎదురుచూస్తున్నాయి. అందుకుభిన్నంగా జరిగితే క్యాడర్ మనోభావాలు దెబ్బతినడం ఖాయం.

విపక్షంలో ఉన్నప్పుడు అనేక రూపాల్లో పార్టీకి దన్నుగా నిలిచిన వారిని గుర్తించకపోతే, నాయకత్వంపై విశ్వసనీయత పోవడం ఖాయం. నేతలు ఎదురుచూసే నామినేటెడ్ పదవుల పంపిణీ బాబు జమానాలో ఎప్పుడూ ఆలస్యమేనన్న అపవాదును చెరిపేయడం కూడా, నాయకత్వం ముందున్న మరో కర్తవ్యం. ఈ సందర్భంలో జనాలకు ఏమీ చేయకపోయినా, నమ్ముకున్న నాయకులకు మాత్రం న్యాయం చేసిన నేతగా జగన్ సక్సెస్ అవడాన్ని విస్మరించకూడదు.

టీవీ చర్చల్లో తీరి కూర్చుని పార్టీ వాదనలు వినిపించేవారు, సెల్‌ఫోన్‌లలో నాలుగు పోస్టులు పెట్టేవారికంటే.. యుద్ధరంగంలో నిలబడి, ప్రత్యర్థితో పోరాడిన వారికే పట్టం కట్టడం నాయకత్వ ధర్మం. జగన్ పుణ్యాన ఐదేళ్లపాటు ప్రధాన పోస్టులకు దూరమై, లూప్‌లైన్‌లో మగ్గుతున్న పోలీసు-రెవిన్యూ అధికారులకు మోక్షం కలిగించడం నైతిక బాధ్యతనే. అధికారంలో ఉన్నప్పుడు పార్టీ ముద్ర పడి, చంద్రబాబుకు నమ్మినబంటనే ఏకైక కారణంతో జగన్ వేధింపుల వల్ల, చివరివరకూ పోస్టింగుకు నోచుకోని.. సీనియర్ ఐపిఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు లాంటి వారికి, ఎలాంటి గుర్తింపు ఇస్తుందనేది నాయకత్వ విశ్వసనీయతకు పరీక్షలాంటిదే.

ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమం జమిలిగా నడిపించడమే ఇప్పుడు సవాలు. అమరావతిని మునుపటి మాదిరి మీనమేషాలు లెక్కించకుండా, పట్టాలెక్కించడం మరో బాధ్యత. ప్రజలిచ్చిన ఐదేళ్ల అధికార కాలానికే పరిమితమయి, నిర్ణయాలు తీసుకోవడమే ఉత్తమం. ఎందుకంటే ప్రజల ఆశలు-కోరికలు-అవ సరాలు పెరిగిపోతుంటాయి. వారి కోరికలు అనంతం. ప్రజలను సంతృప్తిపరచడం బ్రహ్మదేవుడి తరం కూడా కాదన్నది అనుభవంలో రుజువయింది. కాబట్టి ఇరవై-ముప్ఫై ఏళ్ల సుదీర్ఘ ప్రణాళికల వల్ల ప్రయోజనం సున్నా.

నిరుద్యోగులకు ఉద్యోగ-ఉపాధి అవకాశాలు- రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు, బాబు మాత్రమే తీసుకురాగలరన్న నమ్మకమే కూటమిని గెలిపించిందన్న వాస్తవాన్ని విస్మరించకూడదు. ఒక్కముక్కలో చెప్పాలంటే.. జగన్ ఏరంగంలో అయితే విఫలమయ్యారో.. ఏ అంశాల్లో అయితే ప్రజావ్యతిరేకతకు గురయ్యారో.. ఏ నిర్ణయాలతో అయితే అన్ని వర్గాలకూ దూరమయ్యారో గ్రహించి, అందుకు భిన్నమైన బాటలో నడిస్తేనే వచ్చే ఐదేళ్లకు భవిష్యత్తు!

◆

బాబు ప్రమాణ స్వీకారం 9న

- అమరావతి వేదికగా
- నాలుగోసారి సీఎం కానున్న చంద్రబాబు

మంగళగిరి,మహానాడు:

సార్వత్రిక ఎన్నికల్లో విజయభేరి మ్రోగించిన టీడీపీ ఏపీ అధికార పీఠాన్ని సొంతం చేసుకుంది. సొంతగానే సంపూర్ణ మెజారిటీ సాధించిన టీడీపీ, రెండోసారి అధికారంలోకి రానుంది. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈనెల 9న అమరావతిలో ఆయన సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.

ముఖ్యమంత్రి పదవికి జగన్

రాజీనామా

విజయవాడ: వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన రాజీనామా లేఖను గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు సమర్పించారు. జూన్ 4 నుంచి రాజీనామా అమల్లోకి వచ్చేలా గవర్నర్ ఆమోదిస్తూ కొత్త ప్రభుత్వం ఏర్పడేంత వరకు అపద్ధర్మ ముఖ్య మంత్రిగా పదవిలో కొనసాగాలని జగన్‌ను కోరారు.

ఫాఫం.. ప్రతిపక్ష హోదా కూడా పాయె!

4 లో

నేటితో అరాచక సామ్రాజ్యానికి స్వస్తి

8 లో

బలం.. బరాబర్!

- తెలంగాణలో చెరో 8 సీట్లు గెలిచిన బీజేపీ, కాంగ్రెస్
- ఆశించిన రీతిలో కనిపించని 'హస్త'వాసి
- షెడ్డుకెళ్లిన 'కారు'
- డిపాజిట్లు దక్కని బీఆర్ఎస్ విషాదం
- మోదీ ప్రభంజనంతోనే 'కమలవికాసం'
- అభ్యర్థులపై వ్యతిరేకత ఉన్నా మోదీతో గెలిచిన వైనం
- మహబూబ్‌నగర్‌లో బీజేపీ 'అరుణ'పతాక
- సొంత జిల్లాలో రేవంత్ రెండో ఓటమి
- మల్కాజిగిరిలోనూ గెలవని కాంగ్రెస్
- మెజారిటీవీరుడిగా రఘువీర్‌రెడ్డి

"తెలంగాణలో హెూరెత్తించిన పార్లమెంటు ఎన్నికలు రెండు జాతీయ పార్టీలకు సమాన సంతృప్తిని ఇచ్చాయి. కాంగ్రెస్-బీజేపీ అభ్యర్థులు చెరో 8 స్థానాలు సాధించగా, యధావిధిగా మజ్లిస్ తన హైదరాబాద్ స్థానాన్ని నిలబెట్టుకుంది. అయితే సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్లు.. ఈ ఫలితాలతో బీఆర్ఎస్ 'కారు' షెడ్డుకు వెళ్లక తప్పనిసరి పరిస్థితి సృష్టించింది. 'నువ్వు మగాడివైతే ఒక్క స్థానంలో గెలువు' అన్న రేవంత్ సవాల్‌కు, కేసీఆర్ ఫలితాల్లో జవాబివ్వలేకపోయారు. రెండు స్థానాలు మినహా, మిగిలిన అన్ని స్థానాల్లో ధరావతు దక్కని దయనీయం ఆ పార్టీకి సొంతమైన విషాదం. తాను ప్రధాని రేసులో ఉన్నానని సగర్వంగా ప్రకటించుకున్న కేసీఆర్‌కు, తాజా ఓటమి ఫలితాలు వజ్రాఘాతమే. అటు సీఎం రేవంత్ కూడా, తన సొంత గడ్డపై రెండోసారి ఓడిన చేదు అనుభవం. తాజా ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నుంచి బీజేపీ అభ్యర్థి డికె అరుణ అనూహ్య విజయం సాధించగా.. తెలుగురాష్ట్రాల్లోనే అత్యధిక మెజారిటీ సాధించిన వీరుడిగా.. నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి రికార్డు సృష్టించారు. ఈ ఫలితాలతో ఇక తెలంగాణలో పోటీ.. రెండు జాతీయ పార్టీలకే పరిమితమయ్యే సంకేతాలు స్పష్టం చేశాయి." మిగతా.. 2లో

ప్రజా మద్దతు కాంగ్రెస్‌కే ఉంది

- విజయం కోసం పనిచేసిన వారికి ధన్యవాదాలు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,మహానాడు:

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ 100 రోజుల పాలనను ఆశీర్వదిస్తూ... ఎనిమిది లోక్‌సభ స్థానాలతో పాటు కంటోన్మెంట్ శాసన సభ ఉప ఎన్నికలో విజయం చేకూర్చిన రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. మిగతా.. 2లో

చీకటిరోజులు పోయాయ్..

మెగా డీఎస్సీ నా బాధ్యత

- గెలుపు అహంకారాన్ని పెంచలేదు.. బాధ్యతగా నడుచుకుంటాం
- వ్యవస్థల్లో నేతల ప్రమేయాన్ని తగ్గిస్తాం
- గెలుపు అనంతరం జనసేన నేత పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలు

అమరావతి,మహానాడు:

విజయం సాధించి జనసేన పార్టీ సరికొత్త రికార్డు సృష్టించింది. పదేళ్ల ప్రస్తానంలో సరికొత్త విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. గత ఎన్నికల్లో ఒక్కసీటు కూడా గెలుపొందని జనసేన ఈ ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలుపొంది అశ్చర్యపరిచింది. ఇక జనసేన నేత పవన్‌కళ్యాణ్ పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచి మెజారీ ఆధిక్యతతో గెలుపొందారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ జనసేన గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇది కక్ష సాధింపు విజయం కాదని ప్రజలకు విజ్ఞప్తి మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు

మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 05, జూన్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

కూటమి సునామి

చంద్రబాబు నివాసంలో నారా, నందమూరి సంబరాలు

ఉండవల్లి: సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించడంతో ఉండవల్లిలోని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నివాసంలో సంబరాలు మిన్నంటాయి. నారా, నందమూరి కుటుంబసభ్యులు, బంధువులు కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మనవడు దేవాన్ష్ కేక్ కట్ చేసి చంద్ర బాబుకు, బంధువులకు కేక్ తినిపించారు.

బలం.. బరాబర్!

(మార్తి సుబ్రహ్మణ్యం)

తెలంగాణలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో 10-12 స్థానాలు సాధించాలన్న అధికార కాంగ్రెస్ పార్టీ కోరిక నెరవేరలేదు. అదే సంఖ్యపై కన్నేసి ప్రముఖులను ప్రచారబరిలోకి దించిన బీజేపీకి సైతం, పూర్తి స్థాయి సంతృప్తి దక్కలేదు. ఓటర్లు ఎవరికీ సంపూర్ణ స్థానాలు కట్టబెట్టకుండా చెరో ఎనిమిది స్థానాలు ఇచ్చి, ఇద్దరినీ

సంతృప్తి పరిచారు.

కాంగ్రెస్ పార్టీ 10 నుంచి 12 స్థానాలు సాధించాలని సర్వశక్తులూ ఒడ్డినప్పటికీ.. 8 స్థానాలతోనే సరిపెట్టుకోవలసి వచ్చింది. నల్లగొండలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి 5,59,905 మెజారిటీ ఘన విజయం సాధించి, తెలుగు రాష్ట్రాల్లోనే అత్యధిక మెజారిటీ సాధించిన ఎంపీగా రికార్డు సృష్టించారు. ఖమ్మంలో రఘురామిరెడ్డి, మహబూబాబాద్‌లో బలరాం నాయక్, వరంగల్‌లో కడియం కావ్య, భువనగిరిలో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, పెద్దపల్లిలో గడ్డం వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్‌లో మల్లు రవి, జహీరాబాద్‌లో సురేష్ షెట్కార్ విజయం సాధించారు.

అటు బీజేపీలో మల్కాజిగిరి అభ్యర్థి ఈటల రాజేందర్ 3,91,4753 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. కరీంనగర్‌లో బండి సంజయ్ 2,25,209 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. సికింద్రాబాద్‌లో కిషన్‌రెడ్డి 49,944 ఓట్లు, నిజామాబాద్‌లో ధర్మపురి అర్వింద్ 1,09,241 ఓట్లు, ఆదిలాబాద్‌లో నాగేష్ 90,652 ఓట్లు, మెదక్‌లో రఘునందన్‌రావు 39,139 ఓట్లు, మహబూబ్‌నగర్‌లో డికె అరుణ 4,500 ఓట్లు, చేవెళ్లలో కొండా విశ్వేశ్వరరెడ్డి 1,72,897 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

ఇక బీఆర్ఎస్ ఖమ్మంలో మాత్రమే గట్టి పోటీ ఇవ్వగలిగింది. బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు రెండోస్థానంలో నిలిచారు. ఆ తర్వాత మహబూబాబాద్‌లో కవిత మాత్రమే పోటీ ఇవ్వగలిగారు. నాగర్‌కర్నూలులో ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ 3.2 లక్షల ఓట్లు సాధించగలిగారు. మిగిలిన అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు ధరావతు దక్కకపోవడమే విషాదం. కేసీఆర్,కేటీఆర్, హరీష్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సొంత పార్లమెంటు నియోజకవర్గాలలో కూడా, పార్టీని గెలిపించుకోలేకపోవడం గమనార్హం.

జగన్ రికార్డు బద్దలు కొట్టిన రఘువీర్‌రెడ్డి

కాగా ఈ ఫలితాల్లో బ్రహ్మాండమైన రికార్డు ఒకటి కాంగ్రెస్ సొంతం కావటం విశేషం. నల్లగొండ కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేసిన మాజీ మంత్రి జానారెడ్డి తనయుడు రఘువీర్‌రెడ్డి, ఈ ఎన్నికల్లో తెలుగురాష్ట్రాల్లోనే అత్యధిక మెజారిటీ సాధించిన ఎంపీగా రికార్డు సృష్టించారు. 2011లో జగన్ కడప ఎంపీగా సాధించిన 5.43 లక్షల ఓట్ల మెజారిటీని, రఘువీర్‌రెడ్డి బద్దలుకొట్టారు. ఆయన 5,59,905 లక్షల మెజారిటీతో నల్లగొండను కొల్లగొట్టారు.

నిజానికి రఘువీర్ తొలి నుంచీ గెలుపుపై కాకుండా.. జగన్ మెజారిటీని బద్దలు కొట్టడంపైనే దృష్టి సారించారు. ఆమేరకు ఆయన నియోజకవర్గాల వారీగా ప్రత్యేక వ్యూహం అనుసరిం చారు. పార్లమెంటు పరిధిలో ఒకటి మినహా, మిగిలిన అన్ని నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఉండటం ఆయనకు కలసివచ్చింది. దానికితోడు తండ్రి జానారెడ్డి వ్యూహరచన, ఆయనకు మిగిలిన పార్టీలో ఉన్న గౌరవాభిమానాలు కూడా, రఘువీర్‌రెడ్డికి తెలుగు రాష్ట్రాల్లోనే అధిక మెజారిటీ వచ్చేందుకు కారణమ యింది. మొత్తానికి తెలుగు రాష్ట్రాల్లోనే అత్యధిక మెజారిటీ సాధించిన యంగ్‌టర్క్‌గా రఘువీర్ లోక్ సభలో అడుపెట్టనున్నారు.

రఘు.. ఆల్‌దిబెస్ట్!

రేవంత్‌కు వరసగా రెండో ఓటమి

కాంగ్రెస్ పార్టీని 8 స్థానాల్లో గెలిపించిన సీఎం రేవంత్‌రెడ్డి.. తన సొంత జిల్లాల్లో చిరకాల రాజకీయ ప్రత్యర్థి డికె అరుణ గెలవకుండా అడ్డుకోలేకపోయారు. హోరాహోరీగా జరిగిన ఈ ఎన్నికలో చివరకు బీజేపీ అభ్యర్థి 'అరుణ' పతాకం ఎగురవేశారు.

ఇది రేవంత్‌కు వ్యక్తిగతంగా ఓటమి కిందే లెక్క. అటు నాగర్ కర్నూలులో మల్లు రవిని గెలిపించుకున్న రేవంత్, ఇటు మహబూబ్‌నగర్‌లో మాత్రం పార్టీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డిని మాత్రం గెలిపించుకోవడంలో విఫలమయ్యారు. రెండురోజుల క్రితమే మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా, కాంగ్రెస్ అభ్యర్థి ఓడిన సంగతి తెలిసిందే. తాజా ఎంపీ ఎన్నికల్లో వంశీచంద్ ఓటమితో.. రేవంత్ ఖాతాలో రెండవ పరాజయం నమోదయినట్టయింది.

ప్రజా మద్దతు కాంగ్రెస్‌కే ఉంది

మొదటి పేజీ తరువాయి..

ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉన్నదన్న విషయాన్ని ఈ ఎన్నికల ఫలితాలు మరోసారి రుజువు చేశాయి. కాంగ్రెస్ విజయం కోసం పని చేసిన కార్యకర్తలు, నాయకులు, శ్రేయోభిలాషులందరికీ అభినందనలు, కృతజ్ఞతలు. ఇది కార్యకర్తల విజయం.

వారి శ్రమ, కష్టం పార్టీ గుర్తిస్తుందన్నారు. రేపటితో ఎన్నికల కోడ్ ముగుస్తోంది. మళ్లీ ప్రజా ప్రభుత్వ పాలన మొదలవుతుంది. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అద్భుత మైన పాలన అందిస్తామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా ప్రజా పాలన ఉంటుందని పేర్కొన్నారు. కాగా రేవంత్‌ను ఆయన నివాసంలో కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. రేవంత్ ఆయనను అభినందించారు.

చీకటిరోజులు పోయాయ్..

మెగా డీఎస్సీ నా బాధ్యత

మొదటి పేజీ తరువాయి..

చేశారు. 5 కోట్ల మంది ప్రజలకు చెబుతున్నా.. ఆ చీకటి రోజులు అయిపో యాయి. ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాల్సిన సమయం ఇది. సినిమా ల్లో ఉన్నప్పుడు తొలిప్రేమ అనే మూవీతో విజయం సాధించాను. ఈ రోజు 21 స్థానాలకు 21 గెలిచేవ వరకు మళ్లీ గెలుపు రుచి చూడలేదు. గెలిచింది 21 స్థానాలే.. కానీ 175 స్థానాలు గెలిస్తే ఎంత బాధ్యత ఉంటుందో అంత బాధ్యత ఇచ్చారు ప్రజలు. బాధ్యతతో మేం పనిచేస్తాం. వ్యవస్థల్లో రాజకీయ నేతల ప్రమేయం అతితక్కువ ఉండేలా మేం చర్యలు తీసుకుంటాం. మెగా డీఎస్సీ ప్రకటించే బాధ్యత నాది. చాలా పెద్ద బాధ్యత ఇచ్చారు నాకు. 2019లో ఓడిపోయినప్పుడు ఎలా ఉన్నానో .. ఈరోజు కూడా అదే మానసిక స్థితిలో ఉన్నాను. గెలుపు నాలో అహంకారాన్ని పెంచలేదు. ఇల్లు అలకగానే పండగ కాదు. ధర్మం కోసం నిలబడితే..అదే ధర్మం ఈ రోజు మన వెంట నిలబడిరది. కనిపించని దేవుళ్లందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. పిఠాపురంలో పవన్ కళ్యాణ్‌ను మాత్రమే గెలిపించలేదు. 5 కోట్ల మంది ప్రజల నమ్మకాన్ని గెలిపిం చారు' అంటూ పవర్ ఫుల్ స్పీచ్ ఇచ్చారు.

డిక్లరేషన్ పత్రాలు అందుకున్న లోకేష్, జీవీ

గుంటూరు: మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో గెలుపొందిన టీడీపి అభ్యర్థి నారా లోకేష్ రిటర్నింగ్ అధికారి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి చేతుల మీదుగా డిక్లరేషన్ పత్రం అందుకున్నారు. వినుకొండ టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు 30267 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. తన సహచర నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఆర్వో, తహసీల్దారు చేతులమీదుగా డిక్లరేషన్ ఫారం అందుకున్నారు.

హలో ఏపీ.. బైబై వైసీపీ

మొదటి పేజీ తరువాయి..

ప్రసాద్ అండ్ అదర్స్ చెప్పినట్లు వైసీపీకి 120 సీట్లు కాదు కదా.. కనీసం 12 కూడా దక్కకపోవడమే విషాదం. పోనీ సజ్జల చెప్పినట్లు 'మా సెక్షన్ ఆఫ్ ఓటర్స్' వేరనుకున్నా.. ఆ సెక్షన్ వాళ్లు ఓటు వేసినందుకే, వైసీపీకి ఈ మాత్రం సీట్లయినా దక్కి ఉండాలి.

జగన్ స్వయంగా వేదనాభరిత హృదయంతో చెప్పినట్లు.. అటు పథకాలు తీసుకున్న అక్కాచెల్లెమ్మలు, అవ్వాతాతలు కూడా జగనన్నకు ఓటేయలేదు. అంటే దీన్నిబట్టి ప్రజలు జగన్ పాలనపై ఎంత కసితో ఓటేశారో సుస్పష్టం. సూటిగా చెప్పాలంటే జగన్ నియంత పాలనను బండకేసి బాదారు. ఆరా మస్తాన్ చెప్పినట్లు.. బయట రాష్ట్రాల నుంచి వచ్చిన వారంతా టీడీపీకి మాత్రమే ఓట్లు వేయకుండా, వైసీపీకి ఓటు వేసినట్లయితే కనీసం 20 సీట్లయినా దక్కి ఉండాలి కదా? వీరంతా జగనన్న కళ్లలో ఆనందపు మెరుపుల కోసమే.. 'స్వకుచమర్దన కమ్ పరకుచమర్దన' చేసుకున్నట్లు స్పష్టమయింది.

ఇక టీడీపీ 135 అసెంబ్లీ-16 లోక్‌సభ స్థానాల్లో విజయదుందిభి మోగించింది. వైసీపీ 11 అసెంబ్లీ-4 లోక్‌సభ స్థానాలతో సంతృప్తి చెందింది. ఇక జనసేన తాను పోటీ చేసిన 21 స్థానాల్లో 100 శాతం విజయంతో 21 అసెంబ్లీ స్థానాలతోపాటు, 2 లోక్‌సభ సీట్లు కైవసం చేసుకుంది. 10 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 8 అసెంబ్లీ, 3 ఎంపీ స్థానాల్లో విజయం సాధించింది. జగన్ క్యాబినెట్‌లోని మంత్రులు ఇంటిబాట పట్టగా.. ఐదేళ్లపాటు టీడీపీపై నోరుపారేసుకున్న మంత్రులు-మాజీ మంత్రులకూ పరాభవం తప్పలేదు. ప్రధానంగా ఎగిరిపడిన వంశీ, కొడాలి నాని, రోజా, స్పీకర్ తమ్మినేని సహా ప్రముఖులంతా ఓటమిపాలయ్యారు. జగన్‌కు తన పులివెందులలో మెజారిటీ తగ్గటం విశేషం.

టీడీపీ-జనసేన-బీజేపీకి చెందిన కొందరు అభ్యర్థులు ఖాయంగా ఓడిపోతారన్న అంచనా ఆయా పార్టీలలో ఉండేది. ఉదాహరణకు ఎచ్చెర్ల, తుని, నరసరావుపేట, కడప వంటి స్థానాల్లో కూటమి అభ్యర్థులు గెలవరన్న భావన సొంత పార్టీ శ్రేణుల్లోనూ ఎన్నికల ముందు వరకూ బలంగా ఉండేది. ఫలితాల్లో వారు సైతం విజయధ్వంకా మ్రోగించారంటే..ఓటర్లు జగన్ పాలనపై ఎంత విరక్తి చెందారో.. చంద్రబాబునాయుడు పాలన కోసం, ఎంత తపించారో స్పష్టమవుతుంది.

ఈ ఫలితాలు పరిశీలిస్తే అన్ని వర్గాలు కూటమికే జైకొట్టి, జగన్‌కు ఝలక్ ఇచ్చిన ట్లు కనిపించింది. వైసీపీకి సీట్లు రాకపోయినా, 40 శాతం ఓట్లు రావడం బట్టి.. క్రైస్తవ, మాల వర్గాలు ఆ పార్టీ వెంట ఉన్నట్లు స్పష్టమయింది. లేకపోతే అన్ని శాత ం ఓట్లు రావడం కష్టం. విచిత్రంగా ఈసారి టీడీపీలోని రెడ్ల అభ్యర్థులలో ఎక్కువశాతం విజయం సాధించడం బట్టి.. రెడ్లు కూడా జగన్‌కు ఝలక్ ఇచ్చినట్లు కనిపిస్తోంది.

జనం గుండె చప్పుడు

మహానాడు

3

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 05, జూన్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

కూటమి సునామి

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో విజయం సాధించిన టీడీపీ అభ్యర్థి నజీర్ అహ్మద్‌కు ఆచార్య నాగార్జున విశ్వావిద్యాలయం కౌంటింగ్ సెంటర్‌లో డిక్లరేషన్ అందజేస్తున్న నగర కమిషనర్, గుంటూరు ఈస్ట్ రిటర్నింగ్ అధికారి చేకూరి కీర్తి

వైసీపీ ప్రభుత్వాన్ని ఓటర్లు తిరస్కరించారు

- అహంకారానికి, అరాచకానికి చెంపపెట్టు
- జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

గుంటూరు: ఐదేళ్ల కాలంలో అహంకారపూరితంగా, అరాచకంగా, అవినీతిమ యంగా, అభివృద్ధికి ఆస్కారం లేకుండా చేసిన వైకాపా ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ ఓటర్లు తిరస్కరించారని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భావ వ్యక్తీకరణకు అవకాశం ఇవ్వకుండా 13.5 లక్షల కోట్ల అప్పులు చేసి ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ఊబిలో ఉంచటంపై ఆంధ్ర ఓటర్లు ఆగ్రహించారన్నారు. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించి ప్రజా సమస్యలు పరిష్కారమవు తాయనే నమ్మకంతో కూటమిని గెలిపించారని తెలిపారు. ప్రభుత్వ పథకాలకు బతికి ఉన్న జగన్ పేరు పెట్టడం, ప్రజల డబ్బు ప్రజలకుకిచ్చి ఉచిత పథకాలతో ఓట్లు కొనుగోలు చేయాలనే దుగ్ధను ప్రజలు గమనించారన్నారు.

భూమి హక్కు చట్టంపై ప్రజలు ఆగ్రహించారన్నారు. వైకాపా అభ్యర్థులను ఉద్యోగులను మార్చి నట్లు వివిధ నియోజకవర్గాలకు బదిలీ చేయడం నష్టం కలిగిందన్నారు. వైకాపా పార్టీకి నిర్మాణం లేదని, కమిటీలు, సభ్యత్వం, సమీక్షలు లేవని, ఆధునిక రాజుగా జగన్ ప్రవర్తించడాన్ని ప్రజలు గమనించారన్నారు. భవిష్యత్‌లో వైసీపీ కనుమరు గవుతుందని వివరించారు. విద్యుత్ ధరలను గణనీ యంగా పెంచి షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లాంటి బినామీలకు వేలాది కోట్లు లబ్ధి చేకూర్చడాన్ని ప్రజలు అసహ్యిం చుకున్నారని పేర్కొన్నారు.

మోదీ మెచ్చిన నారా లోకేష్

ప్రధాని సభల విజయవంతంతో ప్రశంసలు

సభల్లో మోదీ పక్కనే టీడీపీ యువనేతకు స్థానం

అమిత్ షాతో భేటీ వెనుక రాజకీయ చతురత

చిన్నవాడైనా పెద్దలను గౌరవించడంలో పరిణితి

అమరావతి,మహానాడు:

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నారా లోకేష్ టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న సంక్షోభ సమయంలో తన నాయకత్వ పటిమను ప్రదర్శించి కేంద్ర పెద్దలతో శెహభాష్ అనిపించుకున్నారు. టీడీపీ, జనసేన పొత్తు కుదర్చడం.. అనంతరం ఢిల్లీ

వెళ్లి కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అవడం వెనుక లోకేష్ రాజనీతిజ్ఞత బయటపడిరది. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడ్డాక ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రానికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి లోకేష్ సభలలో పాల్గొన్నారు. ఏపీలో పరిస్థితులను ప్రధాని మోదీకి వివరించారు. ప్రధాని పాల్గొన్న సభలు విజయవంతం కావడానికి తెరవెనుక కీలకంగా వ్యవహ రించిన నారా లోకేష్‌ను నరేంద్ర మోదీ అభినందించారు. వేదికపై తన పక్కనే నారా లోకేష్‌కు స్థానం ఇచ్చారు. ప్రధానికి స్వాగతం పలికేటప్పుడు తన మంగళగి రి నియోజకవర్గం గొప్పతనాన్ని, బీసీల్లెన పద్మశాలీయుల కృషి-సృజనాత్మక కళను మోదీ దృష్టికి తీసుకెళ్లడంలో గొప్ప పరిణితి ప్రదర్శించారు. వయసులో చిన్న వాడ్నెనా పెద్దలను గౌరవించడంలో మాత్రం ఉన్నతంగా నిలిచాడు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనలు, సభలు విజయవంతం చేయడంతో దేశవ్యాప్తంగా లోకేష్ పేరు మారుమోగింది. తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు పోటీ చేసిన పార్లమెంటు స్థానం పరిధిలో తెలుగువారున్న ప్రాంతాల్లో నారా లోకేష్‌ను ప్రత్యేకంగా ఎన్నికల ప్రచా రానికి బీజేపీ తీసుకెళ్లడం లోకేష్ పట్ల వారికున్న నమ్మకానికి నిదర్శనం.

39 ఏళ్ల తర్వాత మంగళగిరిలో పసుపు జెండా రెపరెపలు

- నారా లోకేష్ నాయకత్వంలో టీడీపీ జయకేతనం
- 1985 తర్వాత ఇన్నేళ్లకు విజయంతో రికార్డ్
- ఓడిన చోటే పోరాడి గెలిచిన యువనేత

మంగళగిరి,మహానాడు:

ఎన్నాళ్లకు..ఎన్నేళ్లకు మంగళగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం గెలుపు పిలుపు వినపడి... పసుపుజెండా విజయగర్వంతో ఎగిరింది. 39 ఏళ్ల తర్వాత మళ్లీ మంగళగిరి నియోజకవర్గంపై తెలుగుదేశం పార్టీ జెండా రెపరెప లాడిరది. మంగళగిరి నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన యువనేత నారా లోకేష్ భారీ మెజారిటీతో గెలిచారు. టీడీపీ ఆవిర్భావం తరువాత 1983, 1985 సంవత్సరాలలో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు గెలిచారు. అప్పటినుంచి మంగళగిరి నియోజకవర్గం పొత్తులతో కొన్నాళ్లు, పట్టుచిక్కక కొన్నాళ్లు అందని నియోజకవర్గం అయింది. ఆ తరువాత 1989లో కాంగ్రెస్ అభ్యర్థి గోలి వీరాంజనేయులు, 1994లో సీపీఎం నుంచి ఎన్.రామమోహనరావు, 1999, 2004లో కాంగ్రెస్ నుంచి మురుగుడు హనుమంతరావు, 2009లో కాంగ్రెస్ అభ్యర్థి కాంద్రు కమల, 2014, 2019లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆళ్ల రామకృష్ణారెడ్డి విజయం సాధిస్తూ వచ్చారు. మంగళగిరి నియోజకవర్గం టీడీపీకి అందని ద్రాక్షలా మారింది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ముందుగా ప్రకటించినట్టుగానే మంగళగిరి నియో జకవర్గాన్ని కైవసం చేసుకుని మాట నిలబెట్టుకున్నారు.

39 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ గెలుపు పిలుపు వినపడని మంగళగిరి నియోజకవర్గంలో గెలిచి సంచలనం సృష్టించారు. తెలుగుదేశం జెండా ఎగురవేయడమే తన లక్ష్యమంటూ ప్రతినబూని మరీ అహర్నిశలు కష్టపడి ప్రజల మనస్సులు గెలుచుకుని విజేతగా సరికొత్త చరిత్ర సృష్టించారు.

ఉండవల్లి: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును ఉండవల్లిలోని నివాసంలో బీజేపీ ఏపీ వ్యవహారాల ఇన్‌చార్జ్ సిద్ధార్థ్‌నాథ్ సింగ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడంతో శుభాకాంక్షలు తెలిపారు.

నారా లోకేష్ లుక్ క్లాస్.. స్పీచ్ ఊర మాస్

- లోకేష్ మాట తీరు, మనిషి రూపం మారిపోయింది
- కరోనా ఆంక్షల సమయంలో డైట్, వర్కవుట్స్‌తో న్యూ లుక్
- విమర్శలను సలహాలుగా స్వీకరించి తీర్చిదిద్దుకున్న మిస్టర్ పర్‌ఫెక్ట్

అమరావతి,మహానాడు:

కరోనా ఆంక్షలు ముగిశాక చాలారోజుల తరువాత కనిపించిన నారా లోకేష్ న్యూ లుక్ చూసి టీడీపీ నేతలు ఆశ్చర్యపోయారు. లావుగా..నున్నగా షేవ్ చేసిన లోకేష్‌ను చాలారోజులుగా చూసిన జనం లైటుగా గెడ్డం, సన్నని మీసకట్టు, స్లిమ్ అయి అద్దిరిపోయే లుక్‌తో కనిపించాడు. నారా లోకేష్‌ను ట్రోల్ చేసేందుకు వందల కోట్లు వెచ్చించి ఏళు గా టీములను రన్ చేసిన వైసీపీ సర్జరీ చేయించుకున్నాడని పుకార్లు లేపింది. ఫేక్ పోస్టులు వేసింది. టీడీపీ లీడర్లు, మీడియా మిత్రులు ఉండబట్టలేక నారా లోకేష్ 2.0 రహస్యం ఏంటని అడిగేశారు. డైట్, వర్కవుట్స్ గురించి వివరించాడు. కరోనా కాలంలో ఇంట్లో ఉంటూ యాప్ వేసుకుని చేసిన వర్కవుట్స్, వాడిన డైట్ వెల్లడిరచాడు. తూటాల్లాంటి మాటలు, అనర్గళంగా తెలుగు మాట్లాడటం.. స్పీచులో సైటైర్లు పెరిగాయి. మీడియా సమావేశాల్లోనూ సాక్షి, టీవీ 9, ఎన్టీవీ వాళ్లు వచ్చారా అని అడగటం.. వచ్చారని చెబితే పిలిచి మరీ ఏం మిత్రమా ఏమైనా ప్రశ్నలు ఉన్నాయా? మీ వాడిలా నేను పారిపోను.. అంటూ ర్యాగింగ్ కూడా ఆరంభించాడు. బొద్దుగా ఉన్నారని విమ ర్శలు వస్తే వాటిని పాజిటివ్‌గా తీసుకుని వర్కవుట్స్‌తో ముద్దుగా మారిపోయాడు. మాట్లాడేటప్పుడు తడబడుతున్నారని ట్రోల్ చేస్తే.. ఎస్.. నా చదువు మొత్తం ఇంగ్లీషు మీడియంలోనే సాగింది.. తెలుగులో మాట్లాడేటప్పుడు ఒక పదం అటు ఇటు అవ్వొచ్చంటూ నే...అనర్గళంగా తెలుగు మాట్లాడుతున్న లోకేష్‌ను చూసి ఆశ్చర్యపోవడం వైసీపీ పేటీఎం బ్యాచుల వంతయింది. శిలా తానే, శిల్పీ తానే అయి అద్భుత శిల్పంగా తనను తాను మార్చుకున్న నారా లోకేష్ లుక్ క్లాస్, స్పీచ్ ఊర మాస్ అంటున్నారు జనాలు.

నాయుడు కొడుకు... నాయకుడై నడిపించాడు

- ఐదు కోట్ల మంది గొంతుక వినిపించిన యువగళం నారా లోకేష్
- లోకేష్ పాదయాత్రతో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం
- మూడు ప్రాంతాల పట్టభద్రుల నియోజకవర్గాల ఎమ్మెల్సీల గెలుపు
- ఈ ఎన్నికల్లో కూటమి అద్భుత విజయం వెనుక లోకేష్ పాత్ర

మంగళగిరి,మహానాడు:

వైసీపీ అరాచకపాలనలో మూగబోయిన జనస్వరాన్ని చైతన్యపరిచి వినిపించేందుకు యువగళం పాదయాత్రను 2023 జనవరి 27న కుప్పం వరదరాజస్వామి ఆలయం నుంచి మొదలుపెట్టారు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్. కోట్లాది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజాచైతన్యమే లక్ష్యంగా ముందుకు సాగింది పాదయాత్ర. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 2,104 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కిమీ మేర యువగళం పాదయాత్ర సాగింది. ఇప్పటివరకూ సాగిన రాజకీయ నేతల పాదయాత్రలకు విభిన్నమైంది లోకేష్ యువగళం పాద యాత్ర. అడుగులు వేసుకుంటూ వెళ్లిపోవడం కాదు.. సమస్యలు ప్రత్యక్ష పరిశీలన, పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, సత్వర సాయం, మేథోమథనం, అన్నివర్గాల ఆకాంక్షలు తెలుసుకున్న ఓ రాజకీయ యువపరిశోధకుడు సాగించిన మహా ప్రయాణం ఇది. యువగళం పాదయాత్రలో 70 బహిరంగ సభలు, 155 ముఖాముఖి, 8 రచ్చబండలు, 12 ప్రత్యేక కార్యక్రమాల్లో లోకేష్ పాల్గొని వివిధ వర్గాలు, ప్రాంతాల సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు 4,353 వినతిపత్రాలు అందజేశారు. పాదయాత్రలో కోటి 50 లక్షల మందితో మమేకయ్యారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రతో ప్రజాచైతన్యాన్ని మేల్కొలిపారు. అధికారం అండతో వైసీపీ సాగిస్తున్న అణచివేత, అవినీతి, అరాచక పాలనపై ప్రజలు ప్రశ్నిం చడం మొదలుపెట్టారు. రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో 3 పట్టభద్రుల నియోజక వర్గాల్లో టీడీపీ మద్దతుతో పోటీ చేసిన అభ్యర్థులు ఘనవిజయం సాధించారు. యువగళం పాదయాత్రతో ప్రజలకు భరోసా, తెలుగుదేశం పార్టీలో నూతనోత్తేజం నింపారు లోకేష్. 2024 ఎన్నికల్లో కూటమి ఘనవిజయానికి యువగళం పాదయాత్ర కూడా దోహదం చేసింది.

జనం గుండె చప్పుడు

మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 05, జూన్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

కూటమి సునామి

ఫాఫం..

ప్రతిపక్ష హోదా కూడా పాయె!

- వైసీపీకి విషాద సంఖ్య
- జనసేనకు దక్కనున్న విపక్ష హోదా

(మార్తి సుబ్రహ్మణ్యం)

వైసీపీకి ఇదో విషాదం. పార్టీ స్థాపించిన తర్వాత తొలిసారి జరిగిన ఎన్నికల్లో 67 స్థానాలు సాధించింది. అధికారం సాధించిన టీడీపీకి కేవలం ఐదున్నర లక్షల ఓట్ల తేడా మాత్రమే. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీకి విపక్షంగా ఉన్న టీడీపీకి వచ్చిన సీట్లు 23. ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి చెప్పే రివర్స్ సిద్ధాంతమే ఫలితాల్లో అమలయింది.

మధ్యాహ్నం 12 గంటల సమయానికి వచ్చిన ఫలితాల ప్రకారం.. టీడీపీ 134, వైసీపీ 13, జనసేన 20, బీజేపీ 7 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. అంటే వైసీపీకి విపక్ష హోదా కూడా దక్కే అవకాశం కూడా దక్కదన్నమాట. ఇది వైసీపీకి విషాద ఘంటికనే. కన్నూ మిన్నూ కానక అహంకారం, నియంతృత్వ పోకడలు అవలంబించి, ప్రత్యర్థులపై రాక్షస దాడులతో శునకానందం పొందిన వైసీపీ నేతలకు... ఈ ఘోర పరాజయం ఓ చెంపదెబ్బ. ఇక కొత్త అసెంబ్లీలో సరికొత్త దృశ్యాలు చూడబోతున్నాం. ఆ ప్రకారం విపక్ష హోదా దక్కనున్న జనసేన దళపతి పవన్‌కల్యాణ్, ప్రధాన ప్రతిపక్ష నేతగా అవతరించనున్నారు. తాజా మాజీ సభాపక్షనేత జగన్ మాత్రం అవమానభారంతో అడుగుపెట్టనున్నారు.

అన్నట్లు.. జగన్ తరచూ చెప్పే దేవుడి స్క్రిప్టు ఈ ఎన్నికల్లో తరగబడింది. 'దేవుడిబిడ్డ'కు ఆ దేవుడి ఆశీస్సులు లేవని ఫలితాలు తేల్చాయి. అంటే ఆ దేవుడి చల్లని చూపులు, అన్న పార్టీ మీద పడలేదని తేలి పోయింది. అక్కాచెల్లెమ్మలు-అవ్వా తాతలు ఎవరూ ఈ 'మేనమామ'కు ఓటు వేయలేదని స్పష్టమయిందన్నమాట. ఆ ప్రకారంగా అన్నయ్య బటను నొక్కితే డబ్బులు తీసుకున్న అక్కచెల్లెమ్మలు కూడా.. అన్నయ్య ఇచ్చిన డబ్బులు తీసుకుని మోసం చేశారన్నమాట. సో.. సంక్షేమ పథకాలు ఓట్లు కురిపించవన్న నగ్నసత్యం నిన్న తెలంగాణలో, నేడు ఏపీలో తేలిపోయిందన్నమాట!

ఇది ప్రజా విజయం

- సహకారించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు
- కాంగ్రెస్, మజ్లిస్ కుట్రలను తిప్పికొట్టిన ఓటర్లు
- విజయోత్సవ ర్యాలీలో కిషన్‌రెడ్డి

హైదరాబాద్:

సికింద్రాబాద్ ఎంపీగా తనను గెలిపించడంలో కీలక పాత్ర పోషించిన బీజేపీ కార్యకర్తలకు కిషన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం ప్రజా విజయమని తెలిపారు. మంగళవారం విజయం అనంతరం సికింద్రా బాద్ నియోజకవర్గంలో ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలను ప్రజలు తిప్పికొట్టి బీజేపీని బలపరిచారని తెలిపారు. బుధవారం ఉదయం ఢిల్లీలో పార్టీ సమావేశానికి హాజరయ్యేందుకు వెళుతున్నానని, తాను ఢిల్లీ నుంచి వచ్చాక బీజేపీ విజయానికి కృషి చేసిన ప్రతిఒక్కరిని కలుస్తానని హామీ ఇచ్చారు. రెండో వారంలో నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేయను న్నారని స్పష్టం చేశారు. తన విజయంలో బీజేపీ మహిళా మోర్చా, స్థానిక మహిళా కమిటీల పాత్ర కీలకమని అక్కాచెల్లెమ్మళ్లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇది ప్రజావిజయం.. ప్రజలకే అంకితం

- నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

ఇది ప్రజావిజయం. 27,395 ఓట్ల మెజారిటీ ఇచ్చిన ప్రజలకే ఈ విజయం అంకితం. గెలుపు నా బాధ్యతని మరింత పెంచింది. అంతా కలిసి నందిగామ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుందాం.

ఘనవిజయం అందించిన నందిగామ నియోజకవర్గ ప్రజలు, టిడిపి నేతలు, కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది, మీడియా మిత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

సుజనాకు బీజేపీ నేతల అభినందన

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుండి అప్రతిహత విజయంతో గెలిచి తన నివాసానికి విచ్చేసిన సుజనా చౌదరిని వారి నివాసంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.డి.విల్సన్ అభినందిస్తున్న దృశ్యం. విల్సన్‌తో పాటు నాయి బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు కే రామారావు, పద్మశాలి సంఘం నేత బోసు, హైకోర్టు అడ్వకేట్ మరియు చమర్ ఇండియా నేత రాజేష్ తదితరులు.

టిడిపి కేంద్ర కార్యాలయంలో

విజయోత్సవాలు

అమరావతి: అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక విజయాలను కైవసం చేసుకుందని, ఈ విజయాన్ని చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రజలకు అంకిత మిస్తున్నామని తెలుగుదేశం పోలిట్ బ్యూరో సభ్యులు, మీడియా కమిటీ ఛైర్మన్ టి.డి. జనార్దన్ అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో తెలుగుదేశం పార్టీ అప్రతిహత విజయం సాధించిన నేపథ్యంలో టిడిపి కేంద్ర కార్యాలయంలో టిడిపి సమాచార హక్కు విభాగం ఆధ్వర్యాన తెలుగుదేశం నాలెడ్జ్ సెంటర్ ఛైర్మన్ గురజాల మాలాద్రి, టీడీపీ సమాచార హక్కు రాష్ట్ర విభాగం ఇన్ చార్జ్ గంగాధర్ నాయకత్వంలో టి.డి. జనార్దన్ కేక్ కట్ చేశారు. నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ నాయకత్వంలో మరో 30 ఏళ్ళ పాటు రాష్ట్ర ప్రజలకు నిరంతరాయంగా టిడిపి సేవలందిస్తుందని టిడి జనార్దన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు పాతర్ల రమేష్, ఎస్ పి సాహేబ్ పాల్గొన్నారు.

జనసేనకు 3, బీజేపీకి 2

మంత్రి పదవులు?

బాబు క్యాబినెట్‌లో జనసేన-బీజేపీ?

కేంద్ర క్యాబినెట్‌లో టీడీపీ?

ఏపీ నుంచి పురందేశ్వరి లేదా సీఎం రమేష్?

విజయవాడ, మహానాడు:

తాజా ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్డీయే కూటమి అధికార పగ్గాలు అందు కోనుంది. ఈనెల 9న సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్న చంద్రబాబు నాయుడు తన మంత్రి వర్గంలోకి కూటమి పార్టీలను భాగస్వాములను చేయ నున్నట్లు తెలుస్తోంది. ఆ మేరకు 20 స్థానాలు సాధించిన జనసేనకు మూడు, 7 స్థానాలు గెలిచిన బీజేపీకి రెండు మంత్రి పదవులు ఇచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బీజేపీ నుంచి సుజనాచౌదరి, సత్యకుమార్‌కు క్యాబినెట్‌లో స్థానం దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అదే విధంగా ప్రధాని మోదీ సారథ్యంలోని ఎన్డీయే క్యాబినెట్‌లో టీడీపీకి 2 నుంచి 3 కేంద్రమంత్రి పదవులు దక్కే అవకాశాలు కనిపిస్తు న్నాయి. ఏపీ నుంచి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, ఎంపి సీఎం రమేష్‌లలో ఒకరికి కేంద్రమంత్రి పదవి లభించ వచ్చుంటున్నారు.

కూటమి విజయం ప్రజల గెలుపు

రాష్ట్రంలో బీజేపీ నిర్మాణాత్మక పాత్ర

బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్

విజయవాడ: రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి భారీ విజయానికి మద్దతు తెలిపిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఏపీ బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్ ధన్యవాదాలు తెలిపారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి 90 శాతం అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు గెలిపించి ప్రజలు ప్రజాస్వామ్య స్ఫూర్తి చాటారు. దేశంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ కోసం ప్రజలు మద్దతు తెలిపారు. వికసిత భారత్‌లో వికసిత ఆంధ్రప్రదేశ్ భాగస్వామ్యం కావడం సంతోషం. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీపై ప్రజలు అచంచల విశ్వాసాన్ని చాటారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అసమర్థ అవినీతి విధ్వంసకర పాలనకు ప్రజలు చరమగీతం పాడారు. రాష్ట్రంలో పార్టీ బలం చాలా గణనీయంగా పెరిగింది. తల్లి, పిల్ల కాంగ్రెస్‌లు ఏన్ని కుట్రలు, కుయుక్తులు పన్నినా ప్రజల మద్దతుతో ఎన్డీఏ భారీ విజయం సాధించింది. గెలిచిన కూటమి అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర బీజేపీ రాష్ట్ర రాజకీయాలలో నిర్మాణా త్మక పాత్రను పోషిస్తుందని వ్యాఖ్యానించారు.

పవన్‌కళ్యాణ్‌కు దాసోజు శ్రవణ్ శుభాకాంక్షలు

హైదరాబాద్:

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు తెలంగాణ నేత దాసోజు శ్రవణ్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రశ్నించే గొంతుకగా, పీడిత తాడిత వర్గాల హక్కుల కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం అలుపెరుగని పోరాటం చేశారని, పోటీ చేసిన ప్రతి స్థానంలో ప్రజల అత్యంత అదరణతో 100 శాతం సీట్లు గెలుపొంది దేశంలోనే రికార్డు సృష్టించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆత్మీయ మిత్రుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అద్భు తంగా అభివృద్ధి చెందాలని, ప్రజాస్వామిక విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తారని ఆశిస్తూ, ఆది దేవుడు మరింత శక్తి ప్రసాదించాలని, మరిన్ని రాజ కీయ ఉన్నత శిఖరాలుఅధిరోహించాలని ప్రార్థించారు.

జగన్ ఇక కోర్టుకు హాజరుకావలసిందే!

(మార్తి సుబ్రహ్మణ్యం)

- సీఎంగా హాజరు నుంచి మినహాయింపు
- జగన్ ఈసారి కోర్టుకు హాజరుకాక తప్పదు

మాజీ ముఖ్యమంత్రిగా మారిన వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి ఇక సినిమా కష్టాలు మొదలుకానున్నాయి. ఇప్పటివరకూ అక్రమాస్తుల కేసులో, బెయిల్‌పై బయట ఉన్న జగన్.. సీఎం కావడంతో సీబీఐ కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకున్నారు. ముఖ్యమంత్రి హోదాలో.. ప్రతి శుక్రవారం హైదరాబాద్‌కు వస్తే ట్రాఫిక్ సమస్యలతోపాటు, భద్రతాపరమైన సమస్యలు వస్తాయని వాదించారు. దానికితోడు ఆర్థికభారం కూడా అవుతుందని విన్నవించారు. దానితో కోర్టు ఆయనకు హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. ప్రస్తుతం జగన్‌కు ఆ పరిస్థితి లేదు. ఇప్పుడాయన ప్రతిపక్ష నాయకుడు కూడా కాదు. అంతా ఖాళీగానే ఉంటారు. కాబట్టి ఇకపై ప్రతి శుక్రవారం సీబీఐ కోర్టుకు హాజరుకాక తప్పని పరిస్థితి. అంటే మిగిలిన వారిలా జగన్మోహన్‌రెడ్డి కూడా, సహ నిందితుల మాదిరిగానే జడ్జి ఎదుట చేతులుకట్టుకుని దణ్ణం పెట్టి నిలబడాల్సిందే.

అవును.. అంతా మీ వల్లే!

- చివరి మీడియా భేటీలో ఏడ్చినంత పనిచేసిన జగన్
- ఆ ఓట్లన్నీ ఏమయ్యాయో తెలియదన్న ఆవేదన
- ఏడుపు దిగమింగుకుని మరీ ప్రసంగం
- మీడియాకు ప్రశ్నలు వేయనివ్వకుండా జంప్
- ఆఖరి రోజునా అదే అహంకారం

జగన్.. అహంకారానికి నిలువెత్తు నిదర్శనం. లెక్కలేని తనానికి పరాకాష్ఠ. ఎన్నికల్లో ఘోర పరాజయం మూటకట్టుకున్నా తగ్గని అహంభావం మరోసారి ఆవిష్కృతమయింది. ఫలితాల రోజున జగన్ మీడియాతో మాట్లాడతారని ఆహ్వానం పంపారు. దానితో మీడియా ప్రతినిధులు తాడేపల్లి ప్యాలెస్‌కు చేరారు. జగన్‌తో మాట్లాడి, ఆయనను చూసి ఎన్నేళ్లయిందో.. కనీసం చివరిరోజు నయినా ఆయనను ప్రశ్నించాలన్న అత్యాశతో వెళ్లిన మీడియాకు, చివరాఖరకు మళ్లీ నిరాశే ఎదురయింది. మళ్లీ అదే అహంకార ధోరణి. తాను చెప్పాల్సిందల్లా చెప్పి, మీడియా ప్రశ్నలు వేస్తుంటే వాటికి జవాబివ్వకుండా లేచి వెళ్లిపోయిన అహంకారం దర్శనమిచ్చింది.

ఇక ఈ భేటీలో జగన్.. బొమ్మరిల్లు సినిమాలో సిద్ధార్థ్ చెప్పిన 'అంతా మీ వల్లే జరిగింది' అన్న డైలాగు వినిపించారు. 'ఇలాంటి ఫలితం ఊహించలేదు. పథకాలు అందుకున్న వారి ఆప్యాయత ఏమైందో తెలియదు. ప్రజలకు మంచిచేసినా ఓడిపోయాం. అరకోటి రైతన్నల ప్రేమ ఏమైందో అర్థం కావడం లేదు. అక్కచెల్లెమ్మలు, అవ్వాతాతల ఓట్లు ఏమయ్యాయో అర్థం కావడం లేదు' అని దాదాపు ఏడ్చినంత పనిచేశారు. అంటే.. 'ఇంత చేసినా నాకు మీరు ఓట్లు వేయలేదు. అంతా మీరే చేశారు. మీరే నన్ను ఓడించారు అన్నంతగా రోదించారు' జగనన్న.

మీడియా సమావేశంలో జగన్ గద్గద స్వరంతో మాట్లాడారు. చివరి పది నిమిషాల ముందు.. తాను ఇంత మంచి పనులు చేసినా ఓడిపోయానని చెబుతున్నప్పుడు ఆయన గొంతు వణికింది. మధ్యలో ఏడుపు దిగమింగుకుని మళ్లీ ప్రసంగం ప్రారంభించారు. ఒక దశలో జగన్ భోరున ఏడ్చేసే వాతావరణం అక్కడ స్పష్టంగా కనిపించింది. అయితే ఆయనను ఓదార్చేందుకు, సర్కారు మాజీ సలహాదారు సజ్జల అక్కడే ఉన్నారనుకోండి. అది వేరే విషయం.

అయితే చింత చచ్చినా పులుపుచావలేదన్నట్లు.. మీడియా పట్ల జగన్ అహంకారవైఖరి మాత్రం అలాగే కొనసాగింది. జగన్ సీఎం అయిన తర్వాత, ఇప్పటివరకూ ఒక్కసారి కూడా మీడియాతో భేటీ కాలేదు. మీడియా ప్రతినిధులు కూడా ఆయనను కలిసిన దాఖలాలు పెద్దగా లేవు. నిజానికి జగన్ ఎప్పుడైనా టీవీ9, ఎన్టీవీ, హెచ్‌ఎంటివితోపాటు.. మరికొన్ని స్థాన విద్వాంస మీడియా సంస్థలను మాత్రమే పిలిచేవారు.

కానీ ఫలితాల రోజు మాత్రం.. మిగిలిన కొందరు జర్నలిస్టుల పుణ్యం పుచ్చిపోయిందట. ఆస్థాన విద్వాంసులు కాకుండా, పాపం ఎప్పుడూ బయట మాత్రమే ఉండే నలుగురైదుగురు జర్నలిస్టులనూ లోపలికి పిలిచారట. దానితో వారి జన్మధన్యమయింది.

వేర్ ఈజ్.. వేణు స్వామి?

- జగన్ గెలుస్తాడని చెప్పిన జ్యోతిష పండితుడు వేణుస్వామి
- ఫలితాల తర్వాత పత్తా లేని వేణుస్వామి
- కేసీఆర్ గెలుస్తాడని చెప్పింది ఈ ముఖమేనంటూ సెటైర్లు
- ఇక తాను సినిమా, రాజకీయ జోస్యం చెప్పనంటూ దయతలచిన స్వామి

వేణుస్వామి గుర్తున్నాడా? అదేనండీ.. యూట్యూబుల్లో చిన్న గడ్డం వేసుకుని, పెద్ద కళ్లజోడుతో కనిపిస్తాడు చూడండి. ఆయనే. "ఈ ఎన్నికల్లో జగన్ ఖాయంగా గెలుస్తాడు. ఆయనకు భాగ్యస్థానంలో గురువున్నాడు. రాజయోగస్థానంలో రాజ్యాధికారం ఇచ్చే స్థానంలో రాహువు ఉన్నాడు చంద్రబాబుకు అష్టమ శని ఉంది. ఆయనకు రాజయోగం లేదు' అని వాక్రుచ్చిన వేణుస్వామి జోస్యం బోల్తాపడింది.

పాపం చివరకు జగన్‌కు రెండంకెల స్థానమే మిగిలింది. అన్నట్లు ఈ వేణుస్వామి ఇటీవలి తెలంగాణ ఎన్నికల్లో కూడా, కేసీఆర్ గెలవడం పక్కా అని తేల్చేశారు. బట్. నో యూజ్. ఇక్కడా.. అక్కడా షేమ్ టు షేమ్ టు రిజల్ట్ అన్నమాట. ఈయన గారి జోస్యం విని చాలామంది బెట్టింగులు కట్టి బికారులయ్యారట.

అయితే చివరాఖరిలో.. బుద్ధి వచ్చిన వేణుస్వామి, ఇకపై తాను సినిమా-రాజకీయ జ్యోతిషం చెప్పనని ప్రజలపై దయతలిచారు. సంతోషం. "ఇలాంటి దిక్కుమాలిన తెలివితేటలు ముందే ఉంటే.. ఏదో జ్యోతిషం చెప్పి నాలుగురాళ్లు సంపాదించుకోవచ్చుకదా. ఆ ఏడుపేదో ముందే ఏడవచ్చు కదా" అని నెటిజన్లు వాతలు పెడుతున్నారు.

ఇలాంటి దిక్కుమాలిన, మతిలేని, గతితప్పిన పబ్లిసిటీ జ్యోతిష పండితులకు ఉచిత ప్రచారం ఇచ్చే మీడియాను.. చెప్పుతో కొట్టాలన్నది, ఇప్పుడు సోషల్‌మీడియాలో నెటిజన్ల నినాదం. "మీడియా హైప్ వల్లే అసెంబ్లీ ఎదురు చిలక జోస్యం చెప్పాల్సిన ఈ ముఖాలన్నీ, టీవీ చానెళ్లలో కాళ్లమీద కాలేసుకుని జోస్యం చెబుతున్నాయ"ని నెటిజర్లు ఫైరవుతున్నారు. హలో మీడియా ఫ్రెండ్స్.. వింటున్నారా? మిమ్మల్నే!

హ్యాట్రిక్ వీరులు!

తాజా ఎన్నికల్లో అనేక అద్భుతాలు ఆవిష్కృతమయ్యాయి. వరసగా మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్ సాధించిన ప్రముఖులు తమ నియోజకవర్గాల్లో ఎదురులేదని నిరూపించుకున్నారు. శ్రీకాకుళం ఎంపీగా కింజరాపు రామ్మోహన్‌నాయుడు, హిందూపురంలో హీరో బాలకృష్ణ , టెక్కలిలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, రాజమండ్రి రూరల్‌లో గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఇచ్ఛాపురంలో బెందాళం అశోక్, పెద్దాపురంలో నిమ్మకాయల చినరాజప్ప, అద్దంకిలో గొట్టిపాటి రవి, పర్చూరులో ఏలూరు సాంబశివరావు, విజయవాడ తూర్పులో గద్దె రామ్మోహన్‌రావు, పాలకొల్లులో నిమ్మల రామానాయుడు హ్యాట్రిక్ సాధించి, తమ నియోజకవర్గాల్లో పట్టు కొనసాగించారు.

జనం గుండె చప్పుడు

మహానాడు

5

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 05, జూన్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

కూటమి సునామి



జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి విచ్చేసిన టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకి హృదయపూర్వక స్వాగతం పలికిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్. పవన్ కళ్యాణ్, అనా కొణిదెల, అకిరా నందన్ కలసి చంద్రబాబు నాయుడుని సత్కరించారు. పవన్ కళ్యాణ్‌ని చంద్రబాబు సత్కరించారు

గెలుపొందిన అభ్యర్థులకు డిక్లరేషన్ పత్రాలు

అమరావతి: ఎన్నికల్లో గెలుపొందిన ప్రత్తిపాడు టీడీపీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు, తెనాలి జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్, పొన్నూరు టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్రకుమార్, తాడికొండ టీడీపీ అభ్యర్థి తెనాలి శ్రావణకుమార్‌లకు రిటర్నింగ్ అధికారులు డిక్లరేషన్ ఫారాలను అందజేశారు.



మంగళగిరి: ఫలితాల అనంతరం టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చారు. ఆయనకు పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు.

ఎనీఆర్‌కు చంద్రబాబు నివాళి

సాక్షిలో ఏడుపులు..పెడబొబ్బలు..

వేదనలు.. రోదనలు

- జనాలకు విశ్వాసం లేదు, ఆశపోతులట
- పథకాలను వాడుకుని ఓట్లేయలేదట
- ఓటమిని జనం మీదకు నట్టేసిన ఎర్నలిస్టులు
- ఇంకా చాలా రౌండ్లు ఉన్నాయంటూ దింపుడుకల్లం ఆశలు

(మార్తి సుబ్రహ్మణ్యం)

కౌంటింగ్ జరుగుతోంది. అప్పటికే దాదాపు రౌండ్లు దాటాయి. ఉదయం పదిన్నర గంటలకు ఎన్డీయే కూటమి 128 అసెంబ్లీ, 15 లోక్‌సభ స్థానాల ఆధిక్యానికి చేరింది. అసలు తొలి నుంచీ ప్రశ్నార్థ కంగా మారిన ఎచ్చెర్ల బీజేపీ అభ్యర్థి భవితవ్యం కూడా వెలిగిపోయింది. అంటే కూటమి

గాలి ఏ స్థాయిలో వీచిందో సుస్పష్టం.

కానీ.. వైసీపీ అధికార మీడియా, జగన్ మానస పుత్రిక సాక్షి చానెల్‌లో మాత్రం వింత ధ్వనులతో ఏడుపులు.. పెడబొబ్బలు.. వేదనలు.. రోదనలు.. శోకాలు. ఎర్నలిస్టులు కమ్ 'జనరలిస్టు'ల విశ్లేషణతో స్టుడియో దద్దరిల్లిపోతోంది. వారి అశ్రునయనాలతో స్టుడియో ఫ్లోర్లు నిండిపోయాయి. అది చివరకు మెయిన్ గేట్ వరకూ ప్రవహిస్తున్న కన్నీటి విషాద దృశ్యం. దానితో సిబ్బంది పసుపు బట్టలతో నీళ్లు పిండుతున్న మరో దృశ్యం. స్టుడియోలో అశ్రునయ నాలతో, గుక్కపట్టి వస్తున్న ఏడుపును ఆపేసుకుని.. జగనన్న, వదినల ఓదార్పు కోసం ఎదురుచూస్తున్న ఎర్నలిస్టుల వెయిటింగ్ దృశ్యాలు కమనీయం. రమణీయం! ఎన్నిసార్లు చూసినా తనివితీరని అదో చూడచక్కని ముచ్చట.

* * *

సాక్షి స్టుడియోలో కూర్చుని ఫలితాలపై విశ్లేషిస్తున్న ఎర్నలిస్టులు కమ్ జనరలిస్టులు, ముందస్తు ఓటమిపై ఇచ్చిన వక్రభాష్యం భలేగా ఉంది. అసలు జగనన్న తప్పేమీ లేదట. తప్పంతా

జనాలదేనట. ఇందులో 'వైసీపీ గెలవకపోతే నేను ఉండను. ఫలితాల తర్వాత మా ఇంటికి వచ్చి మా ఆవిడ ఇచ్చేది తిని, నా ఫొటోకు దండ వేసి వెళ్లిపొమ్మన్న' ఒక 'అతి ఎర్నలిస్టు' కూడా ఉండటమే విచిత్రం. వీళ్లంతా ఏమంటారంటే.. జగనన్న ఇచ్చిన పథకాలు తీసుకున్న లబ్ధిదారులు, వైసీపీకి చివరాఖరిలో చేయిచ్చారట. అన్నియ్య పార్టీకి ఓట్లేయలేదట. చంద్రబాబు ల్యాండ్ టైటిలింగ్ యాక్టు-పాసు పుస్తకాలపై జగన్ ముద్ర గురించి విష ప్రచారం చేసి, ఓటర్ల మెదళ్లను ఖరాబు చేశారట. ప్రజలు ఆశపోతులు కాబట్టి కూటమి వైపు మొగ్గు చూపారట. వారికి ఎంత చేసినా విశ్వాసం లేదట. జ్ఞాపకశక్తి తక్కువట. ఇలా సాగింది ఆ ఎర్నలిస్టులు-కమ్ జనరిస్టుల విశ్లేషణ పైత్యం!

* * *

అంతే తప్ప.. జగన్ ప్రజలను-ప్రజాప్రతినిధులను పూచికపుల్లలా చూశారని గానీ, తానొక దైవాంశ సంభూతుడిలా భావించి నియంతగా పాలించారని గానీ, ప్రజలపై దాడులు చేయించే జగన్ క్రూర మనస్తత్వమే అన్ని వర్గాలను దూరం చేసిందని గానీ, ఒక్క ముక్క కూడా చెప్పకపోవడమే వింత. మరొక ఎర్నలిస్టయితే.. ఇంకా చాలా రౌండ్లు

ఉన్నాయి కదా? అని దింపుడుకల్లం ఆశ కనబరిచారు. అసలు ఇంకో గమ్మతేమిటంటే.. అన్ని చానెళ్లూ మొదటి రౌండు నుంచే కూటమికి 50 సీట్ల ఆధిక్యం ఇస్తే.. జగన్మోహన్‌రెడ్డి మానసపుత్రిక సాక్షిలో మాత్రం.. వైసీపీకి 50, టీడీపీకి 60 అని ప్రసార చేయడం. కొద్దిసేపటి తర్వాత కనిపించిన మరొక విషాదమమే మిటంటే.. సాక్షి ప్రారంభించిన తర్వాత తొలిసారిగా టీడీపీకి ఆధిక్యమని ప్రకటించడం! శత్రువులకూ రాకూడని విషాద దృశ్యాలివి.

* * *

మొన్నటి ఎగ్జిట్‌పోల్స్‌లో వైసీపీ గెలుస్తుందన్న సెఫాల జిస్టులను సాక్షి ఎందుకు చర్చకు పిలవలేదన్నది ప్రశ్న. సహజంగా ప్రచార పిపాసులయిన సెఫాలజిస్టులు కూడా ఎగబడి, తాము చర్చకు వస్తామని సాక్షికి ఎందుకు చెప్పలేదన్నది మరో సందేహం. జర్నలిస్టు విప్లవ నేతలయిన శ్రీమాన్ దేవులపల్లి అమర్.. వైసీపీని భుజం పుళ్లు పడేలా మోసిన మరో మీడియా మేధావి కొమ్మినేని శ్రీనివాసరావు.. గత ఏడాది నుంచి జూనియర్ సజ్జల పోషించిన నవ రత్నాల వంటి ఎవర్నలిస్టులంతా, ఫలితాల రోజు సాక్షి డిబేట్‌లో ఎందుకు కనిపించలేదు చెప్మా?

* * *

నిన్నటి వరకూ.. మాకు ఓట్లేసే సెక్షన్ వేరే ఉంది. టీడీపీ, దాన్ని సమర్థించే మీడియాది శునకానందం. మేం మళ్లీ గెలవబోతున్నామని అరిగిపోయిన గ్రాంఫోన్‌రికార్డులా చెప్పిన సర్కారు సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి.. ఇల్లలకగానే పండగ కాదు. అధికారంలోకి వచ్చాక మీ సంగతి తేలుస్తామని బెదిరించిన పేర్ని నాని.. నీ జీవితంలో ఇక సీఎం కాలేవు చంద్రబాబూ అన్న కొడాలి నాని గానీ.. వైసీపీ అధికారంలోకి రాకపోతే ఆరా మస్తాన్ అనే వ్యక్తి ఉండడు అని ధీమాతో ప్రకటించిన, సెఫాలజిస్టు ఆరా మస్తాన్ గానీ.. ఎక్కడా టీవీలలో కనిపించకపోవడమే గమ్మతు.

రిటర్నింగ్ ఆఫీసర్ హేమంత్ కేశవ్ పటేల్ చేతుల మీదుగా సికింద్రాబాద్ ఎంపీ గా గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

రాజమహేంద్రవరం ఎంపీగా గెలుపొందిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి రిటర్నింగ్ అధికారి నుండి డిక్లరేషన్ ఫారం అందుకుంటున్న దృశ్యం

జనం గుండె చప్పుడు

మహానాడు

6

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 05, జూన్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

కూటమి సునామి

ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ఘన విజయం సందర్భంగా అమెరికాలోని డల్లాస్ సిటీలో తెలుగువారు ఉత్సవాలు జరుపుకుంటున్న దృశ్యాలు ఆనందోత్సవాలతో పచ్చ జెండాలతో అనేకమంది సాఫ్ట్వేర్ ఉద్యోగులు విద్యార్థులు పచ్చ డ్రస్సులు వేసుకొని కేరింతలు కొడుతూ హలో ఏపీ బాయ్ బాయ్ వైసిపి అంటూ నారా చంద్రబాబునాయుడు నాయకత్వం వర్ధిల్లాలని యువనేత లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలు చేస్తూ డల్లాస్ వీధుల్లో కేరింతలు కొట్టారు.

గుంటూరు వైసీపీ కార్యాలయంపై రాళ్ల దాడి

గుంటూరు: నగరంలోని వైసీపీ కార్యాలయంపై టీడీపీ కార్యకర్తలు రాళ్లు విసిరారు. దాంతో అద్దాలు పగిలాయి. అనంతరం విడుదల రజినికి, వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. పరిస్థితి చెయ్యి దాటుతుండటంతో పోలీసులు స్వల్ప లాఠీచార్జ్ చేసి చెదరగొట్టారు. విడుదల రజిని కార్యాలయం చుట్టుపక్కల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గుంటూరు ఈస్ట్ సబ్ డివిజన్ ఎసీపీ నచికేట్ షెల్కే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

కూటమి గెలుపుపై ఏపీజేపీసీ హర్షం

అమరావతి: నాల్గవసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న చంద్రబాబుకు ఉద్యోగుల పక్షాన ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ చెర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు, అసోసియేట్ చెర్మన్ టి.వి.ఫణి పేర్రాజు, కోశాధికారి వి.వి.మురళికృష్ణ నాయుడు మంగళవా రం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.

చరిత్ర సృష్టించాలన్నా... దాన్ని తిరగరాయాలన్నా కాంగ్రెస్సే..

- ఖమ్మంలో రికార్డు మెజారిటీ అందించిన ప్రజలకు కృతజ్ఞతలు
- మీ వాణిని ఆర్ఆర్ఆర్ ఢిల్లీలో వినిపిస్తారు
- తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం,మహానాడు:

ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో చరిత్ర సృష్టించాలన్నా.... దాన్ని తిరగ రాయాలన్నా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజక అభ్యర్థిగా రామసహాయం రఘురాం రెడ్డి విజయం సాధించడం పట్ల హర్షం

వ్యక్తం చేస్తూ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం లోక్‌సభ చరిత్రలో ఇప్పటి వరకు ఎవరికీ ఇవ్వని మెజారిటీని ఆర్ఆర్ఆర్‌కు అందించడం కాంగ్రెస్ పార్టీకి గర్వకారణమన్నారు. ఈ విజయం దేశం యావత్తు గర్వించేలా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పై నమ్మకముంచి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని మరోమారు ప్రజలు నిరూపించారన్నారు. ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటామన్నారు. 4,62,011 లక్షల ఓట్ల మెజారిటీతో చరిత్ర సృష్టించడంలో భాగస్వాములు అయిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఢిల్లీలో ఆర్ఆర్ఆర్ తన వాణిని వినిపిస్తారని తెలిపారు. ఢిల్లీలోని సోనియమ్మ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ దిగ్గజాలు హర్షించేలా ఖమ్మంలోని కాంగ్రెస్ శ్రేణులంతా సంబరాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

దళితులకు వెన్నుపోటే జగన్ ఓటమికి కారణం

- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.డి.విల్సన్

విజయవాడ,మహానాడు:

దేశంలో దళితులకు ఎవరూ చేయనంత ద్రోహం జగన్ చేశారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.డి.విల్సన్ అన్నారు. ఎన్నికల ఫలితాలపై విల్సన్ స్పందిస్తూ దళితులకు, గిరిజనులకు, బీసీలకు జగన్ చేసిన ద్రోహం వల్లే ఓటమి పాలయ్యారని అన్నారు. వైసీపీలో మగ్గే దళిత నేతలు ఆ పార్టీని వీడి పక్కకు రావాలని పిలుపు ఇచ్చారు. జగన్ రద్దు చేసిన 27 పథకాలను చంద్రబాబు పునరుద్ధరించాల్సి ఉందని తెలిపారు. అదే విధంగా డాక్టర్ సుధాకర్, కిరణ్, సుబ్రహ్మణ్యం మరణాలపై మళ్లీ విచారణ జరిపి నేరస్తులను శిక్షించాలన్నారు. సుబ్రహ్మణ్యంను హత్య చేసిన అనంతబాబు బెయిల్‌ను రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, జాబ్ క్యాలెండర్ ద్వారా పోస్టులు భర్తీ చేసి యువతను ఆదుకోవాలని కోరారు.

తెలంగాణలో బండి సంజయ్ రికార్డ్ విజయం

- కరీంనగర్‌లో కేసీఆర్, వినోద్ రికార్డులు బద్దలు
- 2.25 లక్షల పైచిలుకు ఓట్లతో విజయకేతనం
- 45 శాతం ఓట్లు సాధించిన సంజయ్
- రెండో స్థానం కోసమే పోటీపడ్డ కాంగ్రెస్, బీఆర్ఎస్
- కాంగ్రెస్‌కు 27.4, బీఆర్ఎస్‌కు 21.4 శాతం ఓట్లు
- అఖండ విజయంతో కరీంనగర్‌లో బీజేపీ కార్యకర్తల తీన్మార్
- బండి విజయంతో సంబరాల్లో మునిగితేలిన కార్యకర్తలు
- భుజాలపైకి ఎత్తుకుని ఆనందాన్ని పంచుకుంటున్న శ్రేణులు

కరీంనగర్,మహానాడు:

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ మరోసారి ప్రభంజనం సృష్టించారు. బీజేపీ గెలిచిన 8 స్థానాల్లో అత్యధిక ఓట్ల శాతాన్ని సాధించి టాప్ గేర్‌లో నిలిచారు. మొత్తం 13 లక్షల 3 వేలకుపైగా ఓట్లు పోల వగా, అందులో 45 శాతం ఓట్లు సాధించడం గమనార్హం. తెలంగాణలో గెలిచిన బీజేపీ అభ్యర్థులందరి కంటే ఎక్కువ శాతం ఓట్లు సాధించడం విశేషం. 2006 ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు 2,01,581 ఓట్లు రాగా, 2014లో వినోద్ కుమార్‌కు 2,05,007 ఓట్లు వచ్చాయి. ఇప్పటివరకు ఇవే అత్యధిక ఓట్లు. తాజా ఫలితాలతో బండి సంజయ్ ఆ రికార్డులను బద్దలు కొట్టి కరీంనగర్ చరిత్రలో

మరో కొత్త రికార్డు నెలకొల్పారు. ఏకంగా 2,25,209 ఓట్లు సాధించి కరీంనగర్ ఆల్ టైం రికార్డును కైవసం చేసుకున్నారు. 2019 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఆయనకు 89,508 ఓట్ల మెజారిటీ కట్టబెట్టిన ప్రజలు అంతకు మూడు రెట్లు ఓట్లు కట్టబెట్టి తమ అభిమానాన్ని చాటుకు న్నారు. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో మొత్తం 17,97,150 మంది ఓటర్లుం డగా... 13,03,690 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. పోస్టల్ బ్యాలెట్ సహా తొలి రౌండ్ నుండే బండి సంజయ్ ఆధిక్యత కనబర్చారు. మొత్తం 24 రౌండ్లకు 22 రౌండ్లలో స్పష్టమైన ఆధిక్యత వచ్చింది. సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గంలో తొలుత వెనుకబడినప్పటికీ క్రమేపి మెజారిటీ సాధిస్తూ వచ్చారు. ఇక చివరి దాకా రెండో స్థానం కోసమే నువ్వా నేనా అన్నట్లుగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీ పడటం విశేషం. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ 27.41 శాతం ఓట్లు(3,59,907 ఓట్లు) సాధించి రెండో స్థానంలో నిలిచారు. బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎంపీ వినోద్‌కుమార్ ఎంతగా ప్రయత్నించినప్పటికీ 21.49 శాతం ఓట్లతోనే (2,82163 ఓట్లు) సరిపెట్టుకోవడం విశేషం. వాస్తవానికి ఈ రెండు పార్టీల అభ్యర్థులు ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే లక్ష్యంతో పెద్ద ఎత్తున డబ్బు, మద్యం పంపిణీ చేశాయి. అయినప్పటికీ బండి సంజయ్ విజయాన్ని ఏ మాత్రం అడ్డుకోలేకపోయాయి. మరోవైపు వేలాది మంది కార్యకర్తలు కరీంనగర్ వీధుల్లోకి తరలివచ్చి సంబురాలు చేసుకున్నారు. ఎస్ఆర్ఆర్ కాలేజీ వద్దకు తరలివచ్చిన కార్యకర్తలు బాణసంచా పేలుస్తూ తీన్మార్ డ్యాన్సులు వేస్తూ... బండి సంజయ్‌కు ఘనస్వాగతం పలికారు. భుజాలపైకి ఎత్తుకుని చిందులు వేస్తూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. కరీంనగర్-జగిత్యాల రోడ్డు కిక్కిరిసి పోయింది.

భారీ మెజారిటీతో పెమ్మసాని జయకేతనం

- తొలి అడుగుతోనే 3.44 లక్షలకు పైగా మెజారిటీ
- రిటర్నింగ్ అధికారి చేతులమీదుగా డిక్లరేషన్

గుంటూరు,మహానాడు:

ప్రజాభిమానం పెల్లుబికితే ప్రజాతీర్పు ఇలానే ఉంటుందని గుంటూరు పార్లమెంట్ సభ్యుడు పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు పార్లమెంటుకు సంబంధించిన ఓట్ల కౌంటింగ్ నాగార్జున యూనివర్సిటీలో మంగళవారం నిర్వహించారు. వైసీపీ తరపున పోటీ చేసిన తన ప్రత్యర్థి కిలారు వెంకట రోశయ్యపై పెమ్మసాని చంద్రశేఖర్ 3,44,695 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా తొలి రౌండు ప్రారంభం నుంచి ఆధిక్యతను పెమ్మసాని కనబరిచారు. ప్రతి రౌండ్‌లోనూ వేలకొద్ది మెజారిటీతో ఆయన తన విజయ పరంపర కొనసాగించారు. కాగా 22 రౌండ్లు ముగిసేసరికి భారీ ఆధిక్యత దిశగా దూసుకువెళ్లిన పెమ్మసాని విజయాన్ని ఎన్నికల అధికారులు ఖరారు చేశారు. కాగా మంగళగిరి, తాడికొండ, తదితర నియోజకవర్గాలలో పార్లమెంట్ అభ్యర్థికి సంబంధించి నిర్వహించిన ఓట్ల కౌంటింగ్‌లో కొన్ని ఈవీఎంలు మొరాయించాయి.

కాగా మొరాయించిన ఈవీఎంలను అధికారులు ఉదయమే పక్కన పెట్టారు. సుమారు పది ఈవీఎం లను అలా పక్కన పెట్టడంతో పెమ్మసాని ఆ ఈవీఎంలను కూడా కౌంటింగ్‌కు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డిని విజ్ఞప్తి చేశారు. అయితే ఎన్నికల నిబంధనల ప్రకారం ఒకసారి కౌంటింగ్ ఆగిన తరువాత ఈవీఎంల లెక్కింపు చేయలేమని ఆర్వో వివరిం చారు. దీంతో అధికారుల సమక్షంలో పెమ్మసాని చంద్ర శేఖర్‌ను గుంటూరు పార్లమెంట్ సభ్యుడిగా ధ్రువీక రిస్తూ రిటర్నింగ్ అధికారి హోదాలో పెమ్మసానికి జిల్లా కలెక్టర్ డిక్లరేషన్ ఫారం ను మంగళవారం రాత్రి అందజేశారు.

నన్ను ఓడించాలని కుట్ర చేస్తే... కేసీఆర్ అడ్రస్ గల్లంతైంది

- కరీంనగర్ ప్రజలు దమ్మేందో చూపారు
- గ్యారంటీల కోసం కాంగ్రెస్ అంతు చూస్తాం
- కరీంనగర్ ప్రజలకు రుణపడి ఉంటా...
- మోదీ హవాతోనే ఇంతటి మెజారిటీ దక్కింది
- కాంగ్రెస్ విష ప్రచారంతోనే బీజేపీ మెజారిటీ తగ్గింది
- ఫలితాల అనంతరం బండి సంజయ్ వ్యాఖ్యలు

కరీంనగర్:

"బండి సంజయ్ గలీజోడు... ముస్లింలంతా ఏకమై ఆయనను ఓడిరచాలని కేసీఆర్ పిలుపునిచ్చిండు... ఏమైంది.. అందరూ ఏకమై నన్ను భారీ మెజారిటీతో గెలిపించారు. కేసీఆర్ అడ్రస్సే గల్లంతు చేశారు"అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ అన్నారు. తనను ఓడిరచేం దుకు ఒక వర్గం ఓట్లను ఏకం చేయాలనుకున్న కేసీఆర్, కాంగ్రెస్ నేతలు ఎన్ని కుట్రలు చేసినా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి కరీంనగర్ ప్రజల దమ్ము చూపారని కొనియాడారు. కరీంనగర్ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ హవాతోనే తనకు ఇంతటి మెజారిటీ దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇకన్నెనా ఇచ్చిన హామీలను నెరవేర్చా లని, లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాడి ఆ పార్టీ అంతు చూస్తామని హెచ్చ రించారు. ఎన్నికల ఫలితాలు ముగిసిన అనంతరం బండి సంజయ్ ఎస్ఆర్ఆర్ కళాశాల వద్దకు వెళ్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి చేతుల మీదుగా గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఈ విజయం కరీంనగర్ ప్రజలకు, కార్యకర్తలకు, మోదీకి అంకితం. వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామన్నారు.. 6 నెలలు దాటింది. మరో 3 నెలలు టైమిస్తున్నాం...అమలు చేసి తీరాలి. లేనిపక్షంలో ప్రజలను ఏకం చేస్తాం... తెగించి కొట్లాడతాం.

కాంగ్రెస్ సంగతి చూస్తామని హెచ్చరించారు. రాజ్యాంగం మారుస్తారని, రిజర్వేషన్లు ఎత్తేస్తారని ఇండీ కూటమి దేశవ్యాప్తంగా విష ప్రచా రం చేసి ప్రజలను భయభ్రాంతులను గురిచేసింది. ఇంటికో లక్ష రూపాయలు అకౌంట్లో వేస్తామంటూ సాధ్యంకాని హామీలు గుప్పించి ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేసింది. లేకుంటే ఎన్డీఏకు 400 సీట్లు వచ్చేవని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు వాస్తవాలు గ్రహించి బీజేపీకి అత్యధిక సీట్లు కట్టబెట్టారని తెలిపారు.

ధర్మారెడ్డి నీకు కౌంట్‌డౌన్ మొదలైంది..

- బట్టలూడదీసి కొట్టేరోజులు దగ్గరపడ్డాయి
- బీజేపీ నేత నవీన్‌కుమార్‌రెడ్డి హెచ్చరిక

తిరుపతి,మహానాడు:

తిరుమల తిరుపతి దేవస్థానానికి ధర్మారెడ్డి లాంటి నీచుడిని మూడో సారి తీసుకొచ్చి జగన్ తన నెత్తిన తానే భస్మాసుర హస్తం పెట్టుకున్నాడని బీజేపీ నేత నవీన్‌కుమార్ రెడ్డి హెచ్చరించారు. టీటీడీలో ధర్మారెడ్డి దుర్మార్గాలకు అంతు లేకుండా పోయింది.

జగన్ అండతో ధర్మారెడ్డి చేసిన అక్రమాలను దుర్మార్గాలను అవినీతిని భగవంతుడు కూడా భరించలేకపోయాడు. మీ పాపం పండిరది వెంకన్న ఆగ్రహానికి గురై భూస్థాపితం అయిపోతున్నారన్నారు. తిరుమల శ్రీవారికి భక్తులు సమర్పించే కానుకలు పరమ పవిత్రమైనటు వంటివని దాని జోలికి వెళ్లొద్దని జగన్‌ను పదేపదే హెచ్చరించినా అహంకారంతో, అధికార బలంతో కళ్లు నెత్తికెక్కి ధర్మారెడ్డి లాంటి నీచుడిని టీటీడీకి తీసుకొచ్చి తన రాజకీయ జీవితానికి తానే సమాధి కట్టుకున్నాడన్నారు. జగన్ అండ చూసుకుని శ్రీవారి భక్తులను వేధించావు..నీకు కౌంట్ డౌన్ ప్రారంభ మైందన్నారు. జగన్ అండతో నాపై పెట్టిన కేసు వెంకన్న అనుగ్రహంతో నిన్న హైకోర్టు కొట్టి వేసింది.. నీ చెంప చెల్లుమనిపించిందన్నారు. ధర్మారెడ్డి అవినీతి అక్రమాలపై ఎన్డీఏ కూటమి విచారణకు ఆదేశించాలని, భక్తులు, ఉద్యోగులు, అర్చకులను వేధించిన ధర్మారెడ్డిని బట్టలు ఊడదీసి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.

కూటమి గెలుపుతో దోచుకున్న సొమ్ము తో విదేశాలకు పారిపోవాలని చూస్తున్న ధర్మారెడ్డిపై కేంద్ర నిఘా వర్గాలు "రెడ్ కార్నర్" నోటీసు ఇచ్చి ఎన్డీఏ కూటమి అలర్ట్ చేయాలని శ్రీవారి భక్తునిగా డిమాండ్ చేశారు. శ్రీవారి సొమ్ము ప్రతి పైసా వెంకన్న ఖాతాకు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ధర్మారెడ్డికి చంచల్ గూడ జైల్లో చిప్ప కూడు తినే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.



గుంటూరు పశ్చిమలో గల్లా మాధవి ఘనవిజయం

గుంటూరు,మహానాడు:

పశ్చిమ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి సార్వత్రిక ఎన్నికల్లో 51,160 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. పోల్కెన 1,88,519 ఓట్లలో గల్లా మాధవికి 1,16,067, వైసీపీ అభ్యర్థి విడదల రజినికి 64,917 ఓట్లు పడ్డాయి. రిటర్నింగ్ అధికారి నుంచి ఆమె డిక్లరేషన్ పత్రాన్ని అందుకున్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న నందమూరి రామకృష్ణ

విజయవాడ,మహానాడు:

రాష్ట్రానికి, ప్రజలకు ఇకపై అంతా మంచి జరిగేలా ఆశీర్వదించాలని ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ ఆకాంక్షించారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను మంగళవారం ఆయన దర్శించుకున్నారు. ఎన్నికల ఫలితాలు కూటమికి సానుకూలంగా రాబోతు న్నాయని, ఇకపై ప్రజలకు అంతా మంచి జరగనుందన్నారు. ఐదేళ్లుగా అనుభవిస్తున్న నరకానికి ఈ రోజుతో ముగింపు కలగబోతోందన్నారు. అమ్మవారి చల్లని దీవెనలు రాష్ట్రంపై, ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరిం చారు. కార్యక్రమంలో వీరమాచనేని శివప్రసాద్, వల్లూరు కిరణ్, సాయిజ్యోతి, పేరేపి ఈశ్వర్, పఠాన్ హయ్యత్ ఖాన్, కాలేషావలి తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

మహానాడు

7

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 05, జూన్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

కూటమి సునామి

తాత పట్టుదల, తండ్రి విజన్‌ల
మేలు కలయిక లోకేష్

నిలదీయడంలో ఎన్టీఆర్‌ను తలపించిన యువసారథి

ఏ కష్టమొచ్చినా నేనున్నానంటూ ప్రజలతో మమేకం

యువగళానికే ముందే నియోజకవర్గాల్లో పాదయాత్రలు

సొంత నియోజకవర్గంలోనూ అభివృద్ధి కార్యక్రమాలు

రాష్ట్రాన్ని ఆకర్షించిన మంగళగిరి మోడల్

నిరంతర శ్రమతో పసుపుజెండా సగర్వంగా నిలిపిన యువనేత

అమరావతి:

రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలనను కూకటి వేళ్లతో పెకలించి తెలుగుదేశం పార్టీ విజయంలో కీలకపాత్ర వహించిన యువనేత నారా లోకేష్ వినూత్నమైన పంథాతో పసుపుజెండాను రెపరెపలాడిరచి యువతరానికి ఆదర్శంగా నిలిచారు. తాత ఎన్టీఆర్‌లోని పట్టుదల, తండ్రి చంద్రబాబు నుంచి పుణికిపుచ్చుకున్న విజన్ లోకేష్‌ను సమర్థవంతమైన రాజకీయవేత్తగా నిలిపాయి. పార్టీ కేడర్‌తో పాటు ప్రజలకు ఏ కష్టమొచ్చినా అరక్షణం ఆలోచించకుండా స్పందించే తత్వంతో యువనేత లోకేష్ అసలు సిసలైన ప్రజానేతగా తయార య్యారు. అధికార పార్టీ అకృత్యాలు, అన్యాయాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టడంలో లోకేష్ అన్న ఎన్టీఆర్‌ను తలపించారు. 2021 ఆగస్టు 15న 75వ స్వాతంత్ర్య దినోత్సవం రోజున గుంటూరులో రమ్య అనే బి.టెక్ విద్యార్థిని దారుణ హత్యకు గురైంది. ఆ మరుసటి రోజు రమ్య కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పేందు కు యువనేత నారా లోకేష్ గుంటూరు వెళ్లగా పోలీసులు అరెస్టు చేసి ప్రత్తిపాడు తరలించారు. జీవితంలో లోకేష్ తొలిసారి అరెస్టయి పోలీసుస్టేషన్‌కు వెళ్లింది ఈ సందర్భంలోనే. జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే పొన్నపు శివారెడ్డి 1993 ఆగస్టు 7న హైదరాబాద్‌లో ఓ బాంబు దాడిలో హత్యకు గురయ్యారు. ఆ సందర్భంలో తీవ్ర ఆగ్రహోద్రుడ్నెన ఎన్టీఆర్ శివారెడ్డి శవాన్ని భుజాన వేసుకుని నేరుగా రాజ్ భవన్ వద్దకు వెళ్లి రోడ్డుపై బైఠాయించిన విషయం పాతతరం రాజకీయ నాయకులకు గుర్తుండే ఉంటుంది. అన్యాయం, అరాచకం రాజ్యమేలుతున్నప్పుడు కష్టాల్లో ఉన్న ప్రజలు, పార్టీ కేడర్ కోసం ఎందాకైనా వెళ్లే తెగువను అన్న ఎన్టీఆర్ నుంచి యువనేత లోకేష్ పుణికిపుచ్చుకున్నారు. ఓర్పు, సహనం విషయంలో యువనేత లోకేష్‌కు తల్లి భువనేశ్వరి ఆదర్శం. యువగళం పాదయాత్ర సందర్భం గా వేలాది మంది మహిళలు తోబుట్టువుగా భావించి యువనేత లోకేష్‌కు తమ కష్టాలు చెప్పుకునేవారు. ఏ మాత్రం విసుగు చెందకుండా ప్రతి సమస్యను ఓపిగ్గా ఆలకిస్తూ నేనున్నానంటూ వారికి భరోసా ఇచ్చి ముందుకు కదిలేవారు. పార్టీ అంత ర్గత సమావేశాల సమయంలో సాధారణ కార్యకర్త మాదిరిగా కార్యకర్తల మధ్యే కూర్చుని వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం, సీనియర్లను అన్నా అని సంభోది స్తూ ఏ మాత్రం భేషజానికి పోకుండా వారి సలహాలు, సూచనలు తీసుకోవడం యువనేత లోకేష్ అరుదైన వ్యక్తిత్వానికి నిదర్శనం. ఈ విలక్షణమే వ్యక్తిత్వమే లోకేష్ ను తిరుగులేని ప్రజానేతగా తీర్చిదిద్దింది.

లోత్కెన అధ్యయనం తర్వాతే హామీలు

నిత్యం తమ దృష్టికి వచ్చే సమస్యలపై లోత్కెన అధ్యయనం చేశాకే వాటిపై లోకేష్ హామీ ఇస్తారు. సాంప్రదాయ రాజకీయ నాయకుల మాదిరి ఎడాపెడా హామీలిచ్చేసి తర్వాత ముఖం చాటేయనని, చేయగలిగింది మాత్రమే చెబుతానంటూ బహిరంగం గానే అంటుంటారు. ఈ విషయంలో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు విజన్ ను లోకేష్ ఆదర్శంగా తీసుకుంటారు. ఉదాహరణకు రాబోయే అయిదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ. ఎన్నికల సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా యువగళం పేరుతో యువతతో నిర్వహించిన ముఖాముఖి సమావేశాల్లో ఉద్యోగాల కల్పన విషయంలో పలువురు యువతీయువకులు తమ సందేహాలను వ్యక్తంచేశారు. అయిదేళ్ల జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో ఏవిధంగా లక్షలాది ఉద్యోగాలు కల్పిస్తారని ప్రశ్నించేవారు. కనీసం గూడు కూడా లేని విభజిత ఆంధ్రప్రదేశ్ కు చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఏ విధంగా అభివృద్ధి చేసింది కియా, ఫ్యాక్స్ కాన్, సెల్ కాన్ వంటి పరిశ్రమలను ఉదహరించారు. అత్యంత గడ్డుపరిస్థితులున్న సమయంలోనే తాము అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో పోటీపడి ఆనాడు 6 లక్షల ఉద్యోగాలు కల్పించామని, ఈ ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వచ్చాక చంద్రబాబు బ్రాండ్‌తో రాష్ట్రానికి పరిశ్రమలు వరదలా వస్తాయని, వాటిద్వారా ఉద్యోగాల పంటపండుతుందని వివరించారు. పరిశ్రమలు, పెట్టుబడుల రాకతో యువతకు ఉద్యోగాలు వస్తాయని, తద్వారా రాష్ట్ర ఆదాయం రెండిరతలు పెరుగుతుందని చెబుతూ తద్వారా మెరుగైన సంక్షేమాన్ని కూడా అందించగలమని లోకేష్ గణాం కాలతో వివరించిన తీరు యువతీయువకుల్లో నమ్మకాన్ని కలిగించింది. గ్రూప్-1 విద్యార్థులకు మూల్యాంకన విషయంలో అన్యాయం జరిగినపుడు లోకేష్ వారికి అండగా నిలబడ్డారు. చివరకు ఆ పరీక్ష రద్దయి ప్రతిభగల విద్యార్థులకు ఊరట లభించింది. ఏద్నెనా సమస్యను టేకప్ చేస్తే పరిష్కారమయ్యే వరకు వదలబోరన్న గుడ్ విల్ ను లోకేష్ సొంతం చేసుకున్నారు. ఈ నమ్మకమే ఎన్నికల్లో ఓట్లవర్షం కురిసేలా చేసి, తెలుగుదేశం పార్టీని విజయతీరాలకు చేర్చింది.

రాష్ట్రాన్ని ఆకర్షించిన మంగళగిరి మోడల్

తాను ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరిలో యువనేత లోకేష్ చేపట్టిన కార్యక్ర మాలు యావత్ రాష్ట్రాన్ని ఆకర్షించాయి. జగన్, చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ వంటివారు నివాసం ఉండే మంగళగిరి నియోజకవర్గంలో యువనేత చేపట్టిన కార్యక్రమాలు అందరిలోనూ ఆసక్తిని పెంచాయి. అధికారంలో లేకపోయి నా అయిదేళ్లపాటు నిత్యం ప్రజల్లో ఉంటూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి మంగళగిరి ప్రజల మనసులు గెలుచుకున్నారు. సొంత నిధులతో 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి శభాష్ అన్పించుకు న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ట్యాంకర్ల నుంచి పేదల ఆకలితీర్చే అన్నా క్యాంటీన్ల వరకు ప్రభుత్వంతో సంబంధం లేకుండా అమలుచేశారు. నియోజక వర్గంలో చేనేతలను ఆదుకుని మంగళగిరి చేనేతకు గతవైభవం చేకూర్చేందుకు వీవర్స్ శాలను ఏర్పాటుచేయడమేగాక టాటా సంస్థతో ఒప్పందం చేసుకుని మార్కెటింగ్ సౌకర్యం కల్పించారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ కూడళ్లలో సిమెంటు బల్లలు, పేదల స్వయం ఉపాధికి తోపుడు బళ్లు, మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలతో పాటు కుట్టుమిషన్లు, ఎన్టీఆర్ ఆరోగ్య రథాల ద్వారా వైద్యసేవలు అందించారు. పలు గ్రామాల్లో సొంత నిధులతో రోడ్లు కూడా నిర్మిం చారు. పేదల ఇళ్లలో వివాహం జరిగితే దంపతులకు పెండ్లికానుకలతోపాటు, కుటుంబసభ్యులు చనిపోతే మట్టిఖర్చులకు కూడా సాయం అందించి పెద్దకొడు కులా అండగా నిలిచారు. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టమొచ్చినా నేరుగా తానే వెళ్లి వారికి అండగా నిలిచారు. జగన్ ప్రభుత్వం రోడ్డువిస్తరణ పేరుతో ఇళ్లు కూల్చివేస్తే బాధితులకు అండగా నిలబడి పోరాడారు. యువగళానికి ముందే నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టి సమస్యలను పూర్తిగా ఆకళింపు చేసుకున్నారు. పేదరికం లేని మంగళగిరే నా లక్ష్యమంటూ ప్రజల్లోకి వెళ్లి తమ విజన్‌ను ప్రజలకు తెలియజెప్పడంలో సక్సెస్ అయ్యారు. నిరంతరం ప్రజల్లో మమేకమవుతూ పట్టుదల, మొక్కవోని దీక్షతో ఇంటా, బయట కూడా పసుపు జెండాను రెపరెపలాడేలా చేసి నవతరానికి రోల్ మోడల్‌గా నిలిచారు.

జగన్‌కు ఫ్యామిలీ దూరం...
లోకేష్‌కు ఫ్యామిలీ వరం

అండగా నందమూరి, నారా కుటుంబాలు

గెలుపు కోసం మంగళగిరిలో ప్రచారం

అమరావతి: జగన్‌రెడ్డి వెంట ఆయన తల్లి లేదు. జగన్‌తో పాటు వైసీపీని ఓడిరచా లని సొంత చెల్లెలు షర్మిల, బాబాయ్ కూతురు సునీత ప్రచారం చేశారు. బావ బ్రదర్ అనిల్ తనద్గెన శైలిలో వాక్యం చెబుతూ జగన్ రెడ్డికి శాపనార్థాలు పెట్టాడు. జగన్ మోసాలు తెలిసిన జనం ఛీకొట్టగా.. జగన్ నేరాలకు బల్మెన కుటుంబసభ్య లూ దూరం జరిగారు. తల్లి విజయలక్ష్మి జగన్ నుంచి ప్రాణభయంతో అమెరికా వెళ్లిపోయారని జోరుగా ప్రచారం జరిగింది. అక్కడి నుంచి తన కుమార్తెను గెలిపించాలని, అంటే వైసీపీని ఓడిరచాలని ఆమె రాసిన లేఖ పెనుసంచలనం అయింది. దీంతో జగన్ ఒంటరి పోరాటం చేశారు. ఇదే సమయంలో టీడీపీ జాతీ య ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంట ప్రజలు, టీడీపీ కేడర్, నందమూరి-నారా కుటుంబాలు నిలిచాయి. ప్రజల సంక్షేమం, రాష్ట్ర రక్షణ లక్ష్యంగా టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడ్డాయి. ఈ కూటమికి జనం జ్గె కొట్టారు. కూట మి విజయానికి కృషి చేసిన అందరికీ తమ కుటుంబాల నుంచి మద్దతు వెల్లువెత్తిం ది. టీడీపీ

కూటమికి మద్దతుగా మామ నందమూరి బాలకృష్ణ, రామకృష్ణ, తమ్ము డు నారా రోహిత్, నందమూరి-నారా కుటుంబాలు మొత్తం ఎన్నికల ప్రచారంలోకి వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా కూటమి అభ్యర్థుల కోసం లోకేష్ ప్రచారం చేస్తుండగా, లోకేష్ గెలుపు కోసం అన్నగారి కుటుంబమంతా మంగళగిరిలో ప్రచారం నిర్వహించింది.

మంగళగిరికి తొలి యువ
ఎమ్మెల్యేగా నారా లోకేష్

- 72 ఏళ్ల నియోజకవర్గ చరిత్రలో రికార్డ్

మంగళగిరి నియోజకవర్గం ఏర్పడిన నుంచి ఇప్పటివరకూ ఎన్నికైన ఎమ్మెల్యేలలో అతి పిన్న వయస్కుడు నారా లోకేష్. 1952లో ఏర్పడిన మంగళగిరి నియోజక వర్గం నుంచి 11 మంది ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. 12వ ఎమ్మెల్యేగా ఎన్నికైన లోకేష్ వయసు 41 సంవత్సరాలు. 1952 నుంచి 2024 వరకూ 16 సార్లు ఎన్నికలు జరగ్గా కొందరు రెండు సార్లు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. ఈ లెక్కన నారా లోకేష్‌తో 12 మంది ఎమ్మెల్యేలుగా పనిచేయగా, అత్యంత చిన్న వయసు వాడిగా నారా లోకేష్ మరో రికార్డు నెలకొల్పారు.

లీస్ట్ ఆళ్ల...
హయ్యస్ట్ రికార్డ్ నారా లోకేష్

మంగళగిరి నియోజకవర్గం ఎన్నికల చరిత్రలో అతి తక్కువ మెజారిటీతో గెలిచింది ఆళ్ల రామకృష్ణారెడ్డి. 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆళ్ల రామకృ ష్ణారెడ్డి అప్పటి టీడీపీ అభ్యర్థి గంజి చిరంజీవిపై 12 ఓట్ల తేడాతో గెలిచారు. 2024 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి మురుగుడు లావణ్యపై టీడీపీ అభ్యర్థి నారా లోకేష్ అత్యధిక మెజారిటీ సాధించి రికార్డు సృష్టించారు. 1952లో నియోజకవర్గం ఏర్పడినప్పుడు సీపీఐ అభ్యర్థిగా పోటీచేసి గెలిచిన డి.లక్ష్మయ్య ఇప్పటివరకూ 17,265 ఓట్ల మెజారిటీతో హయ్యస్ట్‌గా నిలిస్తే లోకేష్ సునామీతో దానిని అధిగమించి రికార్డ్ సృష్టించాడు.

మంగళగిరి సంక్షేమ సారథి

కష్టమొస్తే ఆదుకునేది లోకేష్..

సమస్య ఉంటే పరిష్కరించేది లోకేష్

- 29 సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు చేరువైన యువనేత

నిస్వార్థంగా సేవలు...ఐదేళ్లుగా వారితోనే మమేకం

నేటి విజయంతో శ్రమకు తగ్గ ఫలితం

అమరావతి: సాటి మనిషికి సాయం చేయాలంటే ఎమ్మెల్యే కానక్కర్లేదని, ప్రజల సమస్యలను ప్రభుత్వాలే పరిష్కరించాల్సిన పనిలేదని నిరూపిం చారు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్. మంగళగిరి నియోజకవర్గంలో ఐదేళ్లుగా ప్రజలకు ఏ కష్టమొచ్చినా నేనున్నానంటూ భరోసా ఇస్తున్నారు. సమస్య ఏద్నెనా, పరిష్కారాన్ని చూపుతున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ నారా లోకేష్ సాయమో, పలకరింపో, కానుకో అందుతుందంటే ఆశ్చర్యపోనవసరం లేదు. సొంత నిధులు, దాతల సహకారంతో 29 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజలకు లోకేష్ చేరువయ్యారు. నూతన వధూవరులకు పెళ్లి కానుక, మంగళగిరి, తాడేపల్లిలలో అన్నా క్యాంటీన్లు, చిరు వ్యాపారులకు టిఫిన్, తోపుడు బండ్లు, స్త్రీ శక్తి పేరుతో మహిళలకు ట్రెలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ, సంజీవని ఆరోగ్యకేంద్రాల ం/సంజీవని ఆరోగ్యరథం ద్వారా ప్రజలకు ఉచిత వైద్యసేవలు, యువ పేరుతో నిరుద్యోగులకు సాఫ్ట్‌వేర్ కోర్సులలో ఉచిత శిక్షణ, జలధార పేరుతో టాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా, వాటర్ ప్లాంట్ల ఏర్పాటు, నారా లోకేష్ క్రీడా ప్రాంగణాల నిర్వహణ, దివ్యాంగులకు ట్రై్ సైకిళ్లు, రజకులకు ఇస్త్రీ బండ్లు, లక్ష్మీ నరసింహ స్వర్ణకార సంక్షేమ సంఘం ద్వారా సేవలు, పురోహి తులకు, పాస్టర్లకు, ఇమామ్ -మౌజన్‌లకు పండుగ కానుకలు, నియోజకవర్గంలో గ్రావెల్ రోడ్లు, రోడ్ల మరమ్మతులు, నాయి బ్రాహ్మణులకు సెలూన్ చ్గెర్లు, కార్మికుల కు వెల్డింగ్ మెషీన్లు, కొవిడ్ సమయంలో వైద్య సహాయం, టీడీపీ కార్యకర్తలకు ఆర్థిక సహాయాలు, ఆర్ఎంపీలకు వైద్యసేవ పరికరాలు, వేసవిలో మజ్జిగ పంపిణీ కేంద్రాలు, క్రీడా టోర్నమెంట్ల నిర్వహణ, ఎస్సీల వివాహానికి తాళిబొట్టు, సోదరీ మణులకు రాఖీ కానుక, చేనేత లకు రాట్నాల పంపిణీ, నిరుపేదలు మృతి చెందితే వారి కుటుంబాలకు మట్టి ఖర్చులు, ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు నిత్యావసరాల పంపిణీ వంటి సాయాలు ప్రజలకు అందించి నిస్వార్థంగా సేవలు అందించారు. మన రాష్ట్రంలోనే కాదు, మన దేశంలోనే ఒక నియోజకవర్గంలో ఇన్ని సంక్షేమ పథకాలు సొంత నిధులతో అందించిన నేతలు లేరు.

యువగళం లోకేష్ విజయ శంఖారావం

ఓ వైపు మంగళగిరి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం

మరో వైపు రాష్ట్రవ్యాప్తంగా యువగళం సభలతో దూకుడు

పాదయాత్ర కవర్ చేయని జిల్లాల్లోనూ శంఖారావం సభలు

అమరావతి: తెలుగుదేశం పార్టీ నాయకుల కర్మాగారం అని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు తరచూ అంటుంటారు. తనయుడు నారా లోకేష్ కూడా టీడీపీ కర్మాగారంలో తయారైన నాయకుడే. మేలిమి నాయకత్వ లక్షణాలతో 2024 ఎన్నికల్లో విజయ శంఖారావం మోగించాడు. 226 రోజులు, 97 నియోజకవర్గాలు, 2100 గ్రామాలు, 3132 కిలోమీటర్ల పాదయాత్ర చేసిన లోకేష్, వెనువెంటనే పాదయాత్ర కవర్ చేయని జిల్లాల్లో శంఖారావం పేరుతో సభలు నిర్వహించారు. ఓ వైపు తాను పోటీచేస్తున్న మంగళగిరి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూనే.. మరోవైపు

రాష్ట్రవ్యాప్తంగా యువగళం సభలు నిర్వహించారు. నెల్లూరు, రాజంపేట, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, ఏలూరులో యువగళం సభలు జరిగాయి. యువగళం పాదయాత్ర సందర్భంగా నిర్వహించిన 'హలో లోకేష్' తరహాలో యువతతో ముఖాముఖి లోకేష్ మాట్లాడారు. యువతకు ఉద్యోగ-ఉపాధి అవకాశాలు ఎలా కల్పిస్తామో వివరించి కొత్త ఓటర్లు, యువత మద్దతు కూడగట్టడంలో విజయవంతమయ్యారు. రాష్ట్రంలో కూటమి ఎన్నికల ప్రచార సభలకు ప్రధాని, ప్రముఖుల రాక సందర్భంగా వాటి ఏర్పాట్ల బాధ్యతలు చూస్తూనే.. ఆ సభలకు టీడీపీ ప్రతినిధిగా హాజరయ్యారు లోకేష్. తమిళనాడు లోనూ కూటమి తరపున.. బీజేపీ అభ్యర్థి తరపున లోకేష్ ప్రచారం చేశారు. అలుపె రుగని ప్రచారం, రాష్ట్రమంతా వాయువేగం పర్యటనలతో యువత నుంచి కూటమికి మద్దతు కూడగట్టారు లోకేష్. యువగళం వినిపించిన లోకేష్...కూటమి విజయంలో కీలకపాత్ర పోషిస్తూ విజయ శంఖారావం పూరించారు.

జనం గుండె చప్పుడు

మహానాడు

8

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 05, జూన్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

కూటమి సునామి

మన లోకేష్ అని నినదించిన మంగళగిరి

ఓడిపోయినా నియోజకవర్గాన్ని వీడిపోని యువనేత

పాదయాత్రతో ఇంటింటికీ తిరిగిన లోకేష్

అపార్ట్‌మెంట్ వాసులు, వీధుల్లో రచ్చబండ సమావేశాలు

తటస్థుల ఇళ్లకు వెళ్లి సర్వతోముఖాభివృద్ధికి కలిసిరావాలని పిలుపు

అమరావతి: మంగళగిరి నియోజవర్గానికి 2019లో సరిగ్గా ఎన్నికలకు 20 రోజు లు ముందు టీడీపీ అభ్యర్థిగా వచ్చారు నారా లోకేష్. ఆ ఎన్నికల్లో 5 వేల పైచి లుకు ఓట్ల తేడాతో ఓడిపోయారు. అయినా మంగళగిరి నియోజవర్గాన్ని వీడిపోలే దు. మంగళగిరి నియోజకవర్గంలో ప్రతీ ఇల్లూ, ప్రతీ వీధి, ప్రతీ ఊరు, ప్రతీ వర్గంని పలకరించి బాగోగులు తెలుసుకున్న యువనేత వారి ఆకాంక్షలు తెలుసు కున్నారు. ప్రజల సమస్యలు, నియోజకవర్గంలో

చేపట్టాల్సిన అభివృద్ధి గురించి స్పష్టమైన అవగాహనకు వచ్చారు. యువగళం పాదయాత్ర 2023 జనవరి 27న ప్రారంభించారు. పాదయాత్ర సుదీర్ఘంగా సాగవచ్చనే ముందు చూపుతో మంగళగిరి నియోజకవర్గం మొత్తం పాదయాత్ర చేసిన లోకేష్ ఇంటింటికి వెళ్లారు. అందరినీ పలకరించారు. తాను పాదయాత్రలో ఉన్నా..మంగళగిరి నియోజక వర్గంలో తాను ఉన్నట్టే ఏ ఒక్క కార్యక్రమం ఆగకుండా తన టీముతో పర్యవేక్షించేవారు. పాదయాత్ర అనంతరం మళ్లీ మంగళగిరి నియోజకవర్గం అంతా

పర్యటనలతో చుట్టేశారు. ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గంలో 66 రచ్చబండ కార్యక్రమాలకు హాజరు అయ్యారు. 12 అపార్ట్‌మెంట్లలో సమావేశాల్లో పాల్గొన్నారు. వారి సమస్యలు తెలుసుకుని అవి ఎంతవరకూ పరిష్కరించగలమో చర్చించారు. లోకేష్ నిజాయితి, నిబద్ధత చూసిన అపార్ట్‌మెంట్ వాసులు పోలింగ్ బూత్‌లకు పోటెత్తారు. మంగళగిరి నియోజకవర్గానికి తమ విశేష సేవలు అంది స్తున్న వివిధ రంగాల ప్రముఖులను, తటస్థులను నేరుగా వారి ఇళ్లకే వెళ్లి కలిశా రు. మంగళగిరి సర్వతోముఖాభివృద్ధికి తన ప్రణాళికలు వివరించి మద్దతు కూడగ ట్టారు. అన్ని వర్గాలకు చేరువై అందరివాడ్నెన మన లోకేష్ అని నినదించింది మంగళగిరి.

తాత మహానాయకుడు...
తండ్రి దార్శనికుడు

మంగళగిరి: ఎండైనా, వానైనా, చలైనా, వడగాలైనా 226 రోజుల పాటు 3132 కిలోమీటర్లు యువగళం పాదయాత్రతో పల్లెపల్లెకూ చేరారు నారా లోకేష్. ప్రజల మనిషిగా ఎదిగారు. తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలకు కర్త, కర్మ, క్రియ అన్నీ అయిన కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా కార్యకర్తల సంక్షేమ విభాగం బాధ్యతలు తీసుకుని నారా లోకేష్ తెలుగుదేశం పార్టీలో తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా తనదైన శైలిలో పార్టీ బలోపేతానికి

కృషి చేశారు. ఎమ్మెల్సీగా ఎన్నికై మంత్రి పదవి చేపట్టి మూడుశాఖలను ప్రగతిపథంలో పరుగులు పెట్టించారు. ప్రత్యక్ష రాజకీయాల్లో మంగళగిరి నియోజకవర్గం నుంచి 2019లో పోటీ చేసి 5 వేలు పైచిలుకు ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఓడిపోయినా నియోజకవర్గాన్ని వీడిపోలేదు.. ఓడిన చోటే గెలవాలనే పట్టుదలతో పనిచేశారు. మంగళగిరి నియోజకవర్గంలో ప్రజలకు చేరువై సొంత నిధులతో 29 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. ప్రజల హృదయాలే కాదు...నియోజకవర్గంలో కూడా అత్యధిక మెజార్టీతో గెలిచి చరిత్ర సృష్టించారు. సమాజమనే దేవాలయంలో ప్రజలే దేవుళ్లు అనే తాత నినాదం, నాన్న విధానం పుణికిపుచ్చుకున్న నారా లోకేష్ తెలుగుదేశం పార్టీని మరో 30 ఏళ్ల పాటు తిరుగులేని ప్రజాశక్తిగా నడిపించగల దమ్ము ధైర్యం ఉన్న నేత అని నిరూపించుకున్నారు.

బాల్యం..చదువు...

నారా చంద్రబాబునాయుడు, భువనేశ్వరి దంపతులకు 1983 జనవరి 23న జన్మించారు. నాన్నది నారావారిపల్లె. అమ్మది నిమ్మకూరు. బాల్యమంతా హైదరాబాద్‌లోనే గడిచింది. భారతీయ విద్యాభవన్స్ పబ్లిక్ స్కూల్, విద్యాశ్రమ్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తిచేశారు. ఇంటర్మీడియట్ లిటిల్ ఫ్లవర్ జూనియర్ కాలేజీ, హైదరాబాద్‌లో పూర్తిచేశారు. అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఎంబీఏ చేశారు. అక్కడే కార్నెగీ మెలన్ వర్సిటీలో బీఎస్సీ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ డిగ్రీ పొందారు. హెరిటేజ్ ఫుడ్స్ వైస్ ప్రెసిడెంట్‌గా, హెరిటేజ్ ఫిన్‌లీజ్ లిమిటెడ్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేశారు. వరల్డ్ బ్యాంకు మద్దతుతో వివిధ దేశాలలో అమలయ్యే కెపాసిటీ బిల్డింగ్ ప్రాజెక్ట్స్, ఈ గవర్నెన్స్, కనెక్టివిటీ సొల్యూషన్స్ అంశాలలో ప్రాజెక్టు మేనేజర్‌గా(2004-2006) పనిచేసిన నారా లోకేష్ స్వదేశాని కి చేరుకున్నారు.

రాజకీయ ప్రవేశం

2013లో పూర్తిస్థాయి రాజకీయరంగ ప్రవేశం చేసి 2014లో టీడీపీ అధికారం లోకి రావడంలో కీలకపాత్ర వహించారు. 2024లో టీడీపీ కూటమి అధికారం లోకి రావడంలో నారా లోకేష్ పోషించిన పాత్ర ఎనలేనిది. మంగళగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికై 39 ఏళ్లుగా అందని నియోజకవర్గంపై టీడీపీ జెండా ఎగురవేశారు. టీడీపీ సభ్యత్వాల

వారి పేరు నిలిపేలా రాజకీయాల్లో సంచలనాలు

ప్రజల మనిషిగా ఎదిగిన యువతేజం నారా లోకేష్

తాత నినాదం..నాన్న విధానం పుణికిపుచ్చుకున్న నేత

ద్వారా ప్రమాదబీమా, కార్యకర్తల సంక్షేమనిధి ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యసేవలు అందిస్తున్నారు. టీడీపీ నాయకత్వ శిక్షణ శిబిరాల ద్వారా 25 వేల మంది యువ నాయకులను తయారు చేసిన కార్యక్రమ రూపకర్త కూడా నారా లోకేషే కావడం గమనార్హం. 2015లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియామకమయ్యారు. 2018లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2018లో ఐటీ-ఎల క్ట్రానిక్స్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

మంత్రిగా అవార్డులు

30 ఏళ్ల వయసులోనే ముఖ్యమైన మూడు శాఖల మంత్రిగా నారా లోకేష్ చేసిన కృషికి జాతీయ, అంతర్జాతీయ, స్కోచ్ అవార్డులు దక్కాయి. ఏ పొలిటికల్ అనే సంస్థ ప్రకటించిన జాబితాలో ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన యువ నాయకుల్లో మొదటి 20 స్థానాల్లో నిలిచిన ఏకైక భారతీయుడు నాటి ఏపీ మంత్రి నారా లోకేష్. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో వినూత్న ఆలోచనలు, పాలనలో టెక్నాలజీ వినియోగం, ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడంపై నారా లోకేష్‌కు సింగపూర్ ఫారెన్ ఎఫైర్స్ మినిస్ట్రీ ఎస్ఆర్ నాథన్ ఫెలోషిప్ ప్రకటిం చింది. ప్రజల కోసం, రాష్ట్ర ప్రగతి కోసం అహరహం శ్రమిస్తున్న తెలుగు దేశం పార్టీ యువతేజం నారా లోకేష్...స్వచ్ఛ రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్ అన డంలో ఎటువంటి సందేహం లేదు. అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి కల్పన, విద్య, వైద్య, మౌలిక, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలపై స్పష్టమైన విజన్‌తో ఉన్న నారా లోకేష్...తాతకు తగ్గ మనవడు, తండ్రిని మించే తనయుడుగా ప్రజల మన్ననలు అందుకుంటున్నారు.

పులివెందులలో

జగన్ విజయం..
- తగ్గిన మెజార్టీ

అమరావతి: వైసీపీ అధినేత వైఎస్ జగన్ పులివెందులలో 59 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అయితే 2019తో పోలిస్తే భారీగా మెజార్టీ తగ్గింది. అప్పు డు 90,110 మెజార్టీ రాగా ఇప్పుడు 30 వేల ఓట్లు తగ్గిపోయాయి. టీడీపీ అభ్యర్థి రవీంద్రనాథ్ రెడ్డి ఓడిపోయినా భారీగా ఓట్లను కొల్లగొట్టారు.

ఫలితాలు నిరాశ పరిచాయి

- ఫీనిక్స్ పక్షి లెక్క తిరిగి పుంజుకుంటాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందన

హైదరాబాద్,మహానాడు:

లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పార్టీ స్థాపించి 24 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో అన్ని రకాల ఎత్తుపల్లాలను చూశాం. అద్భుతమైన విజయాలతో పాటు అనేక ఎదురుదెబ్బ లు ఎదుర్కొన్నాం. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే మాకు అతి పెద్ద గౌరవం. ఒక ప్రాంతీయ పార్టీగా వరుసగా రెండుసార్లు అద్భుతమైన మెజార్టీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాం. 2014లో 63 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే 2018లో 88 స్థానాలతో రెండవసారి ప్రభుత్వాన్ని విజయవంతంగా ఏర్పాటు చేశాం. ప్రస్తుతం శాసనసభలో 39 సీట్లతో 1/3 స్థానాలతో ప్రధాన ప్రతిపక్షంగా కొనసాగుతున్నాం. ఈరోజు వచ్చిన ఎన్నికల ఫలితాలు కచ్చితంగా నిరాశను కలిగించాయి. అయినా ఎప్పటిలాగే మరింత కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకుంటామన్న విశ్వాసం ఉంది. ఫీనిక్స్ పక్షి లెక్క తిరిగి పుంజుకుంటామని వ్యాఖ్యానించారు.

ఆరు నెలల్లోనే కాంగ్రెస్‌పై విశ్వాసం పోయింది

- వెయ్యికోట్లు ఖర్చు చేసినా భంగపాటు తప్పలేదు
- బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:

దేశవ్యాప్తంతో పాటు తెలంగాణలోనూ కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మ లేదు. రిజర్వేషన్ల అంశం పేరుతో ఫేక్ వీడియోలతో చేసిన కుట్రలను తిప్పికొ ట్టారు. లోక్‌సభ ఎన్నికల్లో ఘన విజయం బీజేపీ విజయం, మోదీ విజయం. ఆరు నెలల్లోనే రేవంత్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం పోయిందని తేలింది. పార్లమెంట్ ఎన్నికలు రెఫరెండం అన్న సీఎం ఇప్పుడు ఏమంటారని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలోనూ ఎన్ని జిమ్మిక్కులు చేసిన వారి చెప్పిన సీట్లు కంటే తక్కువే

గెలిచారని తెలిపారు. 14 సీట్లు గెలుస్తామన్నారు.. ఇప్పుడు 8 సీట్లకే వారిని ప్రజలు పరిమితం చేశారు. అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై ఆరు నెలల్లోనే ప్రజలకు విశ్వాసం పోయిందని తేలిందన్నారు. 16 సీట్లలో కాంగ్రెస్ దాదాపు వెయ్యి కోట్ల వరకు ఖర్చు చేసినప్పటికీ భంగపాటు తప్పలేదన్నారు, ఈ ఎన్నికల్లో 35శాతం ఓటు బ్యాంకు అందించిన రాష్ట్ర ప్రజలందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.

బీజేపీ కార్యాలయంలో సంబరాలు

- కేక్ కట్ చేసిన సిద్దార్థ్‌నాథ్ సింగ్
- పోలవరం వేగవంతం చేస్తామని వెల్లడి

విజయవాడ,మహానాడు:

కూటమి విజయంతో బీజేపీ కార్యాలయం ముందు నేతలు, కార్యకర్తలు బాణసంచా పేల్చి సంబరాల్లో మునిగితేలారు. బీజేపీ రాష్ట్ర ఎన్నికల సహా ఇన్‌చార్జ్ సిదార్థ్‌నాథ్ సింగ్ 2024 విక్టరీ పేరుతో కేక్ కట్ చేసి సంబరాలు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వేగవంతం చేస్తామన్నారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన సంకల్ప పత్రం, బీజేపీ జాతీయ స్థాయిలో మేనిఫెస్టో అమలు చేస్తామన్నారు. ఈ వేదుకల్లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేటుకూరి సూర్యనారాయణరాజు, రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రాశివన్నారాయణ, రాష్ట్ర మీడియా ఇన్‌చార్జ్ పాతూరి నాగభూషణం, ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమార స్వామి, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామినీ శర్మ, బీజేపీ నేతలు కిలారు దిలీప్, వాసిరెడ్డి, సుబ్బయ్య, చైతన్య, మాదల రమేష్, పియూష్ తదితరులు పాల్గొన్నారు.

నేటితో అరాచక సామ్రాజ్యానికి స్వస్తి

- ప్రజలచేత ప్రజా ప్రభుత్వం ఏర్పడిరది
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

అమరావతి,మహానాడు:

కూటమి గెలుపుపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు స్పందించారు. ప్రజలు ఎప్పుడూ విఫ్నూతో ఆలోచిస్తారు. సమయానికి అనుగుణంగా వ్యవహరిస్తారు. గత ఐదు సంవత్సరాల నుంచి అరాచకం సృష్టించినందుకు ఈరోజు జగన్‌కు వచ్చిన ఫలితాలు నిదర్శనం.

ఎంత దుర్మార్గంగా వ్యవ హరించారో వైసీపీకి ఓట్లు వచ్చిన దానిని బట్టే తెలుస్తోంది. ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారో ఈరోజు మాకు వచ్చిన అఖండ విజయమే చెబుతుంది. రౌడీలతో, గుండాలతో పాలన కొనసాగించి పేద ప్రజలను ఆర్థికంగా, మానసికంగా ఎంత ఇబ్బంది పెట్టారనేది స్పష్టంగా ఎన్నికల ఫలితాలు చెబుతున్నాయి. అది చేశాం, ఇది చేశామని చెప్పుకుంటూ పేపర్లో భూతకపు ప్రకటన ఇస్తే సరిపోదు.. క్షేత్రస్థాయిలో వాటి అమలు తీరును కూడా ప్రజలు గమనిస్తారు. వాలంటరీ వ్యవస్థలను పెట్టి అరాచకాలు చేశారు. దీని ప్రతిఫలమే ఈరోజు ఎన్నికల ప్రతిఫలం. నేటితో అరాచక సామ్రాజ్యానికి స్వస్తి పలికారు.. ప్రజలచేత ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని వ్యాఖ్యానించారు.

జనం గుండె చప్పుడు

మహానాడు

9

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 05, జూన్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

కూటమి సునామి

కష్టాల్లో ప్రజలకు నేనున్నానంటూ భరోసా...

పసుపు సైన్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ జైత్రయాత్ర

బాధితులకు అండగా సంక్షేమ నిధి ద్వారా సాయం

పీడిత వర్గాలకు తోడుగా నిలిచిన యువనేత

కుటుంబసభ్యుడిలా భావించిన ఆయా వర్గాల ప్రజలు

అమరావతి: నిత్యం ప్రజల్లో ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ నేను న్నానని భరోసా కల్పించడంలో యువనేత నారా లోకేష్ కృతకృత్యులయ్యారు. భరోసా అన్నది కేవలం మాటల్లో కాకుండా చేతల్లో చూపించి అసలు సిసలైన ప్రజానాయకుడయ్యారు. ఐదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్నా మంగళగిరి నియోజక వర్గంలో సొంత నిధులతో 29 సంక్షేమ కార్యక్రమాలను అమలుచేసి పేదప్రజలకు చేదోడు వాదోడుగా నిలిచారు. యువగళం పాదయాత్రలో తమవద్దకు వచ్చి కష్టాలు చెప్పుకున్న ఆపన్నులకు తమవంతు సాయం అందించి అండగా నిలచారు. 3132 కి.మీ సుదీర్ఘ పాదయాత్రలో ఎంతోమందికి పార్టీపరంగా, వ్యక్తిగతంగా సాయమందించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర కొనసాగుతున్న సమయంలో మునిరాజప్ప అనే రజక మహిళ యువనేతను కలిసి తమ కష్టాలు చెప్పుకుంది. లోకేష్‌ను కలిసి సమస్యలు చెప్పిందన్న అక్కసుతో అక్కడి ఎమ్మెల్యే బియ్యపు

మధుసూదనరెడ్డి 27-2-2023న ఆమె టిఫిన్ బడ్డీని ధ్వంసం చేశారు. వైసీపీ కార్యాలయానికి వచ్చి తన కాళ్లు పట్టుకుని క్షమాపణ చెబితే వదిలేస్తామన్నారు. నేను చనిపోవడానికైనా సిద్ధమే..క్షమాపణ చెప్పనని ఆమె తెగేసి చెప్పింది. ఆ తర్వాత మునిరాజమ్మ లోకేష్ వద్దకు వచ్చి జరిగింది చెప్పడం తో ఆయన వెనువెంటనే స్పందించారు. మునిరాజమ్మ కొత్తషాపు ఏర్పాటు చేసుకోవడానికి ఆర్థిక సాయం అందించారు. ధర్మవరంలో పాదయాత్ర సందర్భంగా చేనేతలతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో రాములమ్మ అనే మహిళ అప్పుల బాధతో తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని, బిడ్డలకు చదువు చెప్పించలేక పోతున్నానని కన్నీరుమున్నీరైంది. దీంతో చలించిపోయిన లోకేష్...ఆమె ఇద్దరి బిడ్డల చదువు బాధ్యత తాను తీసుకుంటానని చెప్పి ఎన్టీఆర్ ట్రస్ట్ స్కూలులో చేర్పిం చారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో పాదయాత్ర సందర్భంగా రైతులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో దళిత మహిళా రైతు రంగమ్మ తన బాధను వెల్లబోసుకుంది. 12 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేయడం వల్ల రూ.30 లక్షల అప్పుకావడంతో తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పింది. అక్కడికక్కడే రంగమ్మకు రూ.లక్ష సాయాన్ని ప్రకటించారు. పాదయాత్ర ఆ నియోజకవర్గం దాటక ముందే 30-4-2023న ఎమ్మిగనూరు సభలో సంబం ధిత చెక్కును రంగమ్మకు అందించారు. దారిపొడవునా ఇలా ఎంతోమందికి యువనేత సాయమందించారు. కష్టాల్లో ఉన్న ప్రజలను వెనువెంటనే చేయూత నందించే ఈ సాయగుణం, సమస్యలపై వెనువెంటనే స్పందించే తీరు లోకేష్ మాటపై ప్రజల్లో అపారమైన నమ్మకాన్ని కలిగించింది.

కుటుంబసభ్యుడి మాదిరిగా కష్టాల ఏకరువు

పాదయాత్ర సమయంలో కుటుంబసభ్యుడి మాదిరిగా వివిధ వర్గాల ప్రజలు యువనేతను కలిసి తమ సమస్యలను చెప్పుకున్నారు. కమ్యూనిటీ సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలను సైతం యువనేతకు చెప్పి సాంత్వన పొందారు. పలమనేరులో వైసీపీ నేత సునీల్ వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకున్న చదువుల తల్లి మిస్సా తల్లిదండ్రులు నసీమా, తండ్రి వజీర్ అహ్మద్ పుంగనూరు నియోజకవర్గం కల్లూరు వద్ద పాదయాత్ర సమయంలో లోకేష్‌ను కలిశారు. లోకేష్ ను కలిస్తే ఊళ్లో ఉండనివ్వం, ఇతర రాష్ట్రాలకు వెళ్లి బతకాల్సిందేనని వైసీపీ నేతలు బెదిరించినా లెక్కచేయకుండా మిస్సా తల్లిదండ్రులు యువనేత వద్దకు వచ్చారు.

వైసీపీ నాయకుడు సునీల్ కుమార్తెకి సెకండ్ ర్యాంక్ వచ్చిందని ప్రిన్సిపాల్‌పై ఒత్తిడి చేసి తమ కుమార్తెకు టీసీ ఇచ్చి బయటకి పంపేశారని, ఆ అవమానాన్ని భరించలేక మా కుమార్తె ఆత్మహత్య చేసుకుందని కన్నీరు మున్నీర్యారు. మిస్సాకు సంబంధించిన మార్కుల లిస్టులు, డ్రాయింగ్ పుస్తకాలు, వివిధ పోటీల్లో మిస్సా సాధించిన విజయాలకు సంబంధించిన సర్టిఫికెట్లు తెచ్చి చూపించినప్పుడు యువనేత చలించిపోయారు. ప్రజాప్రభుత్వం వచ్చాక మీకు న్యాయం చేస్తామని, మిస్సాను పొట్టనబెట్టుకున్న వారిని కటకటాల వెనక్కి పంపుతామని ధైర్యం చెప్పారు. 27-7-2023న ఒంగోలులో జరిగిన జయహో బీసీ సదస్సులో వైసీపీ ముష్కరుల చేతిలో బలైన రేపల్లెకు చెందిన అమర్నాథ్ గౌడ్ అక్క హేమశ్రీ...లోకేష్‌ను కలిసి తమ ఆవేదనను చెప్పకుంది. నన్ను ఏదాదిన్నరగా వైసీపీ కీచకులు ఏడిపిస్తుంటే నా తమ్ముడు ప్రశ్నించినందుకు పెట్రోల్ పోసి తగు లబెట్టేశారు. ఆ తర్వాత ఆత్మహత్య చేసుకున్నాడని సృష్టించారు. కేసు కూడా సరిగా నమోదు చేయలేదు. బీసీలు ఏమీ చేయలేరు... ప్రశ్నించలేరనే ఈ విధమైన అకృత్యాలకు పాల్పడుతున్నా రంటూ ఆక్రోశం వ్యక్తం చేసింది. ఈ సందర్భంలో లోకేష్ స్పందిస్తూ... ఇలాంటి మరో చెల్లికి, అక్కకి జరగకుండా చూసే బాధ్యతను ఈ లోకేష్ తీసుకుంటాడు. అధికారంలోకి వచ్చాక అమర్నాథ్ గౌడ్ హత్య వెనుక ఎంతటి వాడు ఉన్నాసరే తీసుకొచ్చి జైల్లో పడేస్తాం. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో బీసీ రక్షణ చట్టం తెస్తామని ప్రకటించారు. ఎన్నికల సమయంలో ఈ హామీని మేనిఫెస్టోలో పొందుపర్చారు. ఆయావర్గాలకు యువనేత కల్పించిన భరోసాతోనే ఎన్నికల్లో ఓట్లవర్షం కురిపించింది.

యువనేత బలం, బలగం టీడీపీ కార్యకర్తలే...

సుదీర్ఘ పాదయాత్ర చేసినా, రాష్ట్రవ్యాప్తంగా శంఖారావం వంటి కార్యక్రమాలతో సుడిగాలి పర్యటన చేసినా తనకోసం ప్రాణాలిచ్చే కార్యకర్తలే యువనేత లోకేష్ బలం, బలగం. యువగళం సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి స్వచ్ఛందం గా వచ్చిన 400 మంది వాలంటీర్లు క్రమశిక్షణగల సైనికుల్లా పనిచేశారు. యువగళం పాదయాత్రను ఏ విధంగానైనా భగ్నంచేయాలని వైసీపీ తొత్తులుగా మారిన పోలీసులు ఒకవైపు, వైసీపీ ముష్కర మూకలు మరోవైపు ఎంత రెచ్చగొట్టినా వాలంటీర్లు ఎంతో ఓర్పుతో సేవలందించారు. అదేవిధంగా తమను నమ్ముకున్న కార్యకర్తలకు యువనేత లోకేష్ కంటికిరెప్పలా కాపాడుకుంటూ వచ్చారు. ఒకవైపు పాదయాత్ర చేస్తూనే క్షేత్రస్థాయిలో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న కేడర్‌కు యువనేత అండగా నిలిచారు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం అనంతసాగరం మండలం మినగల్లు గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్త చిట్టిబోయిన పెద్ద వెంగయ్యని వైసీపీ నేతలు అత్యంత దారుణంగా హతమార్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా అనంతసాగరంలో నిర్వహించిన బహిరంగ సభలో మృతుడు భార్య ధన లక్ష్మమ్మకి 16-6-2023న రూ.5 లక్షలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. గూడూరు నియోజకవర్గం చిట్టమూరులో వెంకటరమణ అనే కార్యకర్త కుటుంబసభ్యులు యువనేత నారా లోకేష్‌ను కలిశారు. కుటుంబ పెద్దదిక్కును కోల్పోయిన తమ పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని మృతుడి భార్య నాగమణి ఆవేదన వ్యక్తం చేయడంతో కార్యకర్తల సంక్షేమ నిధినుంచి సాయం అందించారు. ఇలా దేశంలో మరెక్కడా లేనివిధంగా కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి ఐదేళ్లలో రూ.130 కోట్ల సాయం అందించారు. లోకేష్ ఇచ్చిన ఈ భరోసాతోనే ఎన్నికల కురుక్షేత్రంలో అరాచక ప్రభుత్వానికి ఎదురొడ్డి పోరాడి పార్టీని విజయతీరాలకు చేర్చారు.

యువనేత దిశానిర్దేశం...
తెలుగుదేశం విజయకేతనం

ఎన్నో అవమానాలు..మరెన్నో హేళనలు..

అరాచకాలకు ఎదురొడ్డి నిలిచిన ప్రజానాయకుడు

రాజకీయ ప్రత్యర్థుల కుట్రలకు ఎదుర్కొన్న ప్రజానేత

పదున్నెన ప్రసంగాలతో ప్రత్యర్థులతో వణుకుపుట్టించిన లోకేష్

అమరావతి: ఎన్నో అవమానాలు.. మరెన్నో హేళనలు.. అడుగడుగునా జగన్ సర్కారు అరాచ కాలకు ఎదురొడ్డి తిరుగులేని ప్రజా నాయకుడిగా ఎదిగారు యువనేత నారా లోకేష్. దాదాపు ఏడాదిన్నరపాటు యువగళం పాదయాత్ర, శంఖా రావం కార్యక్రమాల ద్వారా నిరంతరం ప్రజల్లో ఉండి వారికి అండగా నిలించారు. జనం సమస్యలపై గళమెత్తి ప్రజాకంటక ప్రభుత్వాన్ని చీల్చి చెండాడారు. ఫలితంగా 2024 ఎన్నికల ఫలితాల్లో కూటమి తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకోవడం లో కీలకపాత్ర పోషించారు. తండ్రి నుంచి నేర్చుకున్న రాజకీయ పాఠాలకు, తాత ఎన్టీఆర్ నుంచి వారసత్వంగా వచ్చిన దూకుడును జోడిరచి.. రాక్షస ప్రభుత్వంపై దెబ్బతిన్న బెబ్బులిలా విరుచుకుపడ్డారు. తనపై వచ్చిన విమర్శలకు, హేళనలకు, అవమానాలకు అంతే ధీటుగా సమాధానం చెప్పారు. తనని తాను నిరూపించుకుని తెలుగుదేశం పార్టీలో నవశకానికి నాంది పలికారు. టీడీపీ చారిత్రాత్మక విజయం లో చెరగని ముద్ర వేసిన లోకేష్...టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యతను స్వచ్ఛందంగా భుజానికి ఎత్తుకున్న నిబద్ధత గల కార్యదక్షుడు. కీలక సమయాల్లో పార్టీకి అన్నీ తానై వ్యవహరించి కేడర్‌కు దిశా నిర్దేశం చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా నారా లోకేష్ వైసీపీ నుంచి ఎన్నో అవమానాలు పడ్డారు. ఆయన ఎదుగుదలను అడ్డుకునేందుకు ఆయనపై దుష్ప్రచారం చేస్తూ అన్నివిధాలా కుట్రలు పన్నారు. నారా లోకేష్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాకముందే తానేంటో నిరూపించుకున్నారు. పార్టీ కార్యకర్తలకు బీమా, సంక్షేమ పథకాల లబ్ధిదారులకు నగదు బదిలీ వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఆయన ప్రత్యక్ష రాజకీయాలలోకి వస్తే తమ ఉనికి ప్రమాదంలో పడుతుందన్న భయపడిన ప్రత్యర్థులు మానసికంగా దెబ్బతీసే చర్యలకు తెరతీశా యి. ప్రణాళికాబద్ధంగా ఆయన వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. ఆయన చదువు, భాష, ఆహారం,

ఆహార్యం ఇలా అన్నిటిపైనా దాడి చేశారు. అన్నింటినీ ధీటుగా ఎదుర్కొని అరాచకప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించిన దమ్మున్ననేత లోకేష్.

పడిలేచిన కెరటంలా యువనేత పోరాటం

నారా లోకేష్ తన యువగళం పాదయాత్ర ద్వారా ప్రజానేతగా ఎదిగారు. తాను ఎదగడమే కాదు.. పార్టీ విజయంలో కీలకపాత్ర పోషించారు. పార్టీకి భవిష్యత్ నాయకుడిగా పార్టీలోను, ప్రజలలోనూ నమ్మకాన్ని కలిగించారు. తండ్రికి తగ్గ తనయుడన్న ప్రశంసలు అందుకున్నారు. అంతే కాదు తండ్రిని మించిన నాయకు డన్న నమ్మకాన్ని పార్టీ శ్రేణుల్లోనూ, ప్రజా బాహుల్యంలోనూ కలిగించారు. సమర్థ వంతమైన నాయకత్వ పటిమతో ప్రజలకు దగ్గరవ్వడం ద్వారా తాను ఎదగడం మాత్రమే కాదు.. పార్టీని విజయతీరాలకు చేర్చారు. యువగళం పాదయాత్రతో ప్రజలతో మమేకమై, వారి కష్టాలను తెలుసుకుని, కన్నీళ్లు తుడుస్తూ వారిలో భరో సా కల్పించారు. అందుకు తగ్గట్లుగానే ఎన్నికల్లో ఫలితాలు వచ్చాయి. మండు టెండ, జోరువాన, వణికించే చలిలోనూ ప్రజలమధ్యే నిలిచారు. నెలల తరబడి కుటుంబానికి దూరంగా రోడ్లపైనే ఉన్నారు. రోజూ వేలాది మంది ప్రజలు, పార్టీ నాయకులను, కార్యకర్తలను కలిసి వారి

సమస్యలను ఓపిగ్గా వినడం లోకేష్‌ను జనబాహుళ్యానికి దగ్గర చేశాయి. పాదయాత్రను హేళన చేసిన వారినుంచే నాయ కుడంటే ఇలా ఉండాలని ప్రశంసలందుకున్నారు. ప్రత్యర్థులు ఎంత భయపెట్టినా, దుష్ప్రచారం చేసినా వెనకడుగు వేయలేదు. ప్రత్యక్ష ఎన్నికల్లో తొలి ప్రయత్నంలో పరాజయం పాల్కెనా పడిలేచిన కెరటంలా ముందుకు సాగారు. ప్రతికూలతలను ధీటుగా ఎదుర్కొని సంక్షోభాల్ని అవకాశంగా మల్చుకో వాలన్న తండ్రి మాటల స్ఫూర్తితో ముందుకు సాగారు. ప్రత్యర్థుల గుండెల్లో సింహస్వప్నంగా నిలిచారు. తెలుగుదేశం పార్టీకి పెద్దగా అవకాశాలు లేని మంగళగిరి స్థానంలో పరాజయం పాల్కెనా గత ఐదేళ్లుగా అక్కడే నిలబడి ప్రజాభిమానాన్ని సంపాదించుకున్నారు. పడిలేచిన కెరటంలా భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు.

పదున్నెన ప్రసంగాలతో రాజకీయ ప్రత్యర్థుల్లో వణుకు

యువగళం పాదయాత్ర సమయంలోనూ, ఆ తర్వాత శంఖారావం, యువతతో ముఖాముఖి కార్యక్రమాల్లో పార్టీ వాయిస్ ను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో లోకేష్ పూర్తి విజయం సాధించారు. ముఖ్యంగా రాజకీయ ప్రత్యర్థుల అవినీతి, అక్రమా లను తూర్పారబడుతూ దెబ్బతిన్న బెబ్బులి మాదిరి యువనేత చేసిన ఉత్సాహ పూరిత ప్రసంగాలు యువతను ఆకర్షించాయి. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి శాసనసభ్యు లు చేసిన యథేచ్ఛగా సాగించిన దోపిడీని వారి గడ్డపైనే ఆధారాలతో సహా ఎండగట్టారు. పుంగనూరు నియోజకవర్గంలో పాదయాత్ర సాగిస్తున్న సమయంలో కొత్తపేటలో నిర్వహించిన బహిరంగసభలో పాపాల పెద్దిరెడ్డి అంటూ లోకేష్ చేసిన సింహగర్జన రాష్ట్రవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. పుంగనూరు టీడీపీ కార్యకర్తలను పెద్దిరెడ్డి ప్రోద్బలంతో పోలీసులు అడుగడుగునా ఇబ్బందిపెడుతు న్నారు. వారందరి పేర్లు నేను రాసుకున్నా. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పాపాల పెద్దిరెడ్డిని వదిలేది లేదంటూ తొడగొట్టి చేసిన హెచ్చరికలు పార్టీ కేడర్‌లో ఉత్సాహాన్ని నింపాయి. అదేవిధంగా నెల్లూరులో మహిళలతో జరిగిన మహాశక్తితో లోకేష్ కార్యక్రమంలో యువనేత మాట్లాడుతూ... ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ విజయదుందుభి మోగిస్తున్న వార్తలతోనే అసాంఘికశక్తులు రాష్ట్రంనుంచి పరారవుతాయి, అధికారంలోకి వచ్చాక నా తల్లికి జరిగిన అవమానం మరో చెల్లికి జరగనీయను, మహిళలను అవమానించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తాం. నిర్భయ చట్టాన్ని అమలుచేయడం ద్వారా పటిష్టమైన రక్షణ కల్పిస్తామని యువనేత ఇచ్చిన భరోసా మహిళలకు కొండంత ధైర్యాన్నిచ్చింది. లోకేష్‌లోని పట్టుదల, తెగువను స్ఫూర్తిగా తీసుకున్న యువతలో ఆయనకు అనూహ్యంగా ఫాలోయింగ్ పెరిగింది. సినిమా యాక్టర్లకు మించిన క్రేజ్‌ను ఆయన సొంతం చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 226 రోజులపాటు యువనేత పాదయాత్ర చేయగా, ప్రతిరోజూ 2 వేలమంది వరకు యువత లోకేష్ సెల్ఫీల కోసం శిబిరాల వద్ద గంటల తరబడి వేచిచూశారు. సుదీర్ఘ పాదయాత్రలో లక్షలాదిమంది యువతీయువకులు ఆయన తో ఫొటోలు దిగారు. నెల్లూరులో ఒకేరోజు 2500 మందికి పైగా యువతీ యువకులు లోకేష్‌తో సెల్ఫీలు దిగి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

ప్రజలను చైతన్యవంతం చేస్తూ లోకేష్ చేసిన ఉత్తేజపూరిత ప్రసంగాలు యువతను ఆయన అభిమానులుగా మార్చాయి. రాష్ట్రవ్యాప్తంగా యువతలో లోకేష్ రగిల్చిన చైతన్యమే ఎన్నికల రణరంగంలో తెలుగుదేశం పార్టీ విజయబావుటా ఎగురవేసేలా చేసింది.

లోకేష్ విజయంలోనూ సగం బ్రాహ్మణి

భర్త గెలుపు కోసం మంగళగిరిలో విస్తృత ప్రచారం

వివిధ వర్గాలతో మమేకమవుతూ సమావేశాలు

చేనేత వస్త్రాలకు బ్రాండింగ్‌కు జాతీయస్థాయి ప్రణాళిక

అమరావతి: మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ అత్యధిక మెజారిటీతో విజయం సాధించడంలో ఆయన సతీమణి నారా బ్రాహ్మణి కీలక పాత్ర పోషించా రు. ఎన్ని కల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. హెరిటేజ్ వ్యవహారాలలో క్షణం తీరిక లేకుండా గడిపే బ్రాహ్మణి, వారంరోజుల పాటు మండుటెండల్లో ప్రజలను కలిసి తన భర్తని గెలిపించాలని కోరారు. నియోజకవర్గం పరిధిలో డ్వాక్రా సంఘాలు, స్త్రీశక్తి గ్రూపులతో 5 సమావేశాలు నిర్వహించారు. మహిళల సాధికారతకు టీడీపీ ఎంతో కృషి చేసింద ని, లోకేష్ స్త్రీ శక్తి ద్వారా స్వయం ఉపాధి కల్పిస్తున్నారని వారికి వివరించారు. యర్రబాలెం సంధ్య చిల్లీ పౌడర్ ఫ్యాక్టరీ, పచ్చళ్ల ఫ్యాక్టరీ, కూరగాయల మార్కెట్, విజయ పచ్చళ్ల ఫ్యాక్టరీ, పసుపు తయారీ కేంద్రం, ట్విల్స్ వస్త్రాల తయారీ యూనిట్, తాడే పల్లిలో చేపలు అమ్మే మహిళలు, బేతపూడిలో మల్లెపూలు ఏరే మహిళలతో మాట్లాడి లోకేష్‌ను గెలిపించాల్సిన అవసరాన్ని వివరించారు. ఎకో పార్కుని సందర్శించి వాకర్స్‌తో మాట్లాడారు. నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో క్రీడాకారులతో వాలీబాల్ ఆడారు. పై కేర్ సాఫ్ట్‌వేర్ కంపెనీని సందర్శించి ఉద్యోగు లతో కంపెనీలు రావాల్సిన అవసరం ఉందని, టీడీపీ వల్లే అది సాధ్యమని వివరిం

చారు. అపార్ట్‌మెంట్ వాసులతోనూ, వివిధ వర్గాలతో సమావేశమై లోకేష్ గెలుపు తోనే మంగళగిరి అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని భరోసా ఇచ్చారు. మంగళగిరి పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. మంగళగిరి చేనేతకు మహర్దశ తీసుకొస్తానని తన భర్త నారా లోకేష్ ఇచ్చిన హామీ నెరవేర్చేందుకు బ్రాహ్మణి విశేష కృషి చేశారు. మంగళగిరి చేనేత వస్త్రాలకు మంచి ధర రావడంతోపాటు జాతీయ స్థాయిలో బ్రాండిరగ్ కల్పించేందుకు, చేనేత కళాకారులకు ఆర్థికంగా ఉపయో గపడే ప్రణాళిక సిద్ధం చేశారు. టాటా వారితో మాట్లాడి వారి అనుబంధ సంస్థ తనేరియా సహకారంతో మంగళగిరిలో వీవర్ శాల ఏర్పాటు చేయడంలో బ్రాహ్మ ణిదే కీ రోల్. నారా లోకేష్ ఎమ్మెల్యేగా తొలిసారి అత్యధిక మెజారిటీతో విజయం సాధించేందుకు భార్య బ్రాహ్మణి ప్రచారం, కృషి ఎంతో దోహదపడింది.

జనం గుండె చప్పుడు
మహానాడు
10
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 05, జూన్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

కూటమి సునామి

సత్తెనపల్లిలో అంబటిపై
కన్నా ఘన విజయం

అమరావతి: సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ 20వ రౌండ్ ముగిసే సరికి ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి అంబటి రాంబాబుపై 27196 ఓట్లతో విజయం సాధించారు. ఈ నియోజకవర్గంలో మొదటి నుంచి టీడీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అంబటి రాంబాబు పరాజయంతో టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు.

జగన్‌కు ఫోన్ లేదట..
జనం దగ్గర లోకేష్ నెంబర్!

వైసీపీ అధినేతకు కాల్స్ అతిపెద్ద మిస్టరీ

ట్రాన్స్‌పరేన్సీకి పెట్టింది పేరు లోకేష్

లక్షల మందికి ఫోన్ నెంబర్

అమరావతి: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వైసీపీ అధినేత జగన్ రెడ్డి తనకు ఫోన్ లేదు.. నెంబరూ లేదని చెప్పి అందరికీ షాక్ ఇచ్చారు. ఫోన్ లేని వాడికి బాబాయ్ మర్డర్ కాల్ వేకువనే ఎలా వచ్చిందో సీబీఐ దర్యాప్తులో తేల్చాల్సి ఉంది. నెంబర్ లేని జగన్...సీఎంగా ఉన్నప్పుడు జగన న్నకు చెబుదాం అనే కార్యక్రమంలో తనకు ఫోన్ చేయాలని పిలుపునిచ్చాడు. ఫోన్ లేని జగన్‌కు, నెంబరే లేని జగన్‌కు ఫోన్లు ఎలా వెళతాయో, ఆయన ఫోన్లు ఎలా తీసుకుంటున్నాడో అతిపెద్ద మిస్టరీ. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ట్రాన్స్‌పరెన్సీ పాలిటిక్స్‌కు పెట్టింది పేరు. ఏ సభకు వెళ్లినా, ఏ సమావేశా నికి హాజరైనా బహిరంగంగా తన ఫోన్ నెంబర్ చెబుతాడు. అత్యవసరం అయితే మెసేజ్ చేయండి.. గుడ్ మార్నింగ్‌లు, గుడ్ న్కెట్లు పెట్టొద్దు...అటువంటి మెసేజ్‌లు పెడితే ముఖ్యమైన సాయం అందాల్సిన సమాచారం మిస్ అవుతుందని రిక్వెస్ట్ చేసి చెబుతారు. లోకేష్ ఫోన్ నెంబర్ ఏపీలో లక్షల మంది దగ్గర ఉంది.

వైసీపీ బాధిత ప్రజలకు
కొండంత అండ!

సుదీర్ఘ పాదయాత్రలో సమస్యలపై ఆకళింపు - మేనిఫెస్టో రూపకల్పనలో లోకేష్ కీలకపాత్ర - తోబుట్టువులా మహిళలకు అండ

యువతకు భరోసా కలిగించడంలో సఫలీకృతం - ఆ నమ్మకంతోనే యువత, మహిళల ఓట్ల వర్షం - మిషన్ రాయలసీమతో సీమ ప్రజలకు సాంత్వన

అమరావతి: రాష్ట్రంలో ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనలో నరకం చూసిన ప్రజలకు నేనున్నానని భరోసా కల్పించడంలో యువనేత నారా లోకేష్ పూర్తి విజయం సాధించారు. 226 రోజుల పాటు జరిగిన సుదీర్ఘ పాదయాత్రలో క్షేత్ర స్థాయిలో వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను యువనేత ఆకళింపు చేసుకున్నారు. పాదయాత్ర సమయంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను తమ డ్కెరీలో నిక్షిప్తం చేసుకోవడమే గాక ఆయావర్గాల మనోభీష్టాన్ని అధిష్టానానికి తెలియజేసి ఎన్నికల సమయంలో విడుదల చేసిన మేనిఫెస్టో రూపకల్పనలో కీలకపాత్ర వహించారు. ముఖ్యంగా జగన్ పాలనలో తీవ్ర నిరాశ, నిస్పృహల్లో మునిగి పోయిన యువతకు భరోసా కల్పించడంలో లోకేష్ సఫలీకృతులయ్యారు. యువగళం చిత్తూరు జిల్లాలో కొనసాగుతున్న సమయంలో జరిగిన రాష్ట్రవ్యాప్తంగా 107 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మూడు పట్టభద్రుల స్థానాలకు జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించడమే ఇందుకు నిదర్శనం. పాదయాత్ర సమయంలో వివిధ ప్రాంతాల్లో యువతతో నిర్వహించిన ముఖాముఖి సమావేశాల్లో వారి మనోభావాలను తెలుసుకున్నారు. చిత్తూరులో 26వ రోజు యువతతో నిర్వహించిన హలో లోకేష్ కార్యక్రమంలో రాష్ట్రంలో పెద్దఎత్తున పరిశ్రమల ఏర్పాటు, యువతకు ఉద్యోగావకాశాల కల్పన, రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధిపథంలో గాడిన పెట్టడానికి తమవద్ద ఉన్న ప్రణాళికలను లోకేష్ స్పష్టంగా తెలియజేశారు. ప్రతిఏటా జాబ్ క్యాలండర్ ద్వారా అయిదేళ్లలో ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ప్రభుత్వ, ప్రైవేటు, ఉపాధి రంగాల్లో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన, ఉద్యోగం వచ్చే నిరుద్యోగులకు రూ.3 వేల భృతి వంటి అం శాలను మేనిఫెస్టోలో పొందుపర్చడంలో కీలకపాత్ర వహించారు. దీంతోపాటు జగన్మోహన్‌రెడ్డి పాలనలో మహమ్మారిలా తయారైన గంజాయిపై తాము అధికారం లోకి వచ్చిన వందరోజుల్లో ఉక్కుపాదం మోపుతామంటూ తెలుగుదేశం పార్టీ విధానాన్ని సాక్షాత్కరించారు.

తోబుట్టువులా మహిళలకు యువనేత అండ

జగన్ పాలనలో భయకంపితుల్కెన మహిళలకు తోబుట్టువు మాదిరిగా మనోనిబ్బరా న్ని కలిగించ డంలో యువనేత లోకేష్ సఫలీకృతులయ్యారు. యువగళం పాద యాత్రలో లోకేష్ ను కలిసి బాధలు చెప్పుకున్న వారిలో అత్యధిక శాతం మహిళలే. పాదయాత్రకు ముందు అరాచకశక్తుల చేతిలో బల్కెన రమ్య, అనూష ఘటనల్లో జగన్ సర్కారు సృష్టించిన అడ్డంకులను అధిగమించి ఆయా కుటుం బాల తరపున న్యాయం కోసం పోరాడారు. రమ్య హత్య తర్వాత ఆమె కుటుంబానికి న్యాయం చేయా లని ఆందోళన చేపట్టినందుకు తొలిసారి లోకేష్ పోలీస్ స్టేషన్ గడప తొక్కారు. యువనేత పాద యాత్రలో తెలుసుకున్న సమస్యలను లోకేష్ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాకే అధినేత చంద్రబాబు నాయుడు మహాశక్తి పథకాన్ని మహానాడు సాక్షిగా చంద్రబాబు ప్రకటించారు.

ఆ తర్వాత దీనిని పార్టీ మ్యానిఫెస్టోలో కూడా పొందుపర్చారు. జగన్ పాలనలో బతుకుభారంగా మారి తమ బిడ్డలను చదివించుకోలేక పోతున్నామన్న మహిళల వేదనను చూసి వారి కన్నీళ్లు తుడవాలని నిర్ణయించారు. మహాశక్తిలో భాగంగా తల్లికి వందనం కింద ప్రతిబిడ్డకు 15 వేల సాయం, ఆడబిడ్డ నిధి కింద మహిళలకు ప్రతినెలా 1500 రూపాయల ఆర్థిక సాయం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ప్రతిఏటా ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్ల హామీలను ప్రకటించడంలో లోకేష్ కీలకపాత్ర వహించారు.

యువగళం పాదయాత్ర 145వ రోజు నెల్లూరులో నిర్వహించిన మహాశక్తితో లోకేష్ కార్యక్రమంలో మహిళల భరోసా, భద్రత కోసం అధికారంలోకి వచ్చాక తాము ఏం చేయబోతున్నామో తెలియ జేశారు. జగన్ పాలనలో తన తల్లికి జరిగిన అవ మానం మరో చెల్లికి జరగనీయబోనని, అధికారం లోకి వచ్చాక మహిళలను అవమానించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని, నిర్భయ చట్టాన్ని అమలు చేయడం ద్వారా పటిష్టమైన రక్షణ కల్పి స్తామని చెప్పారు. మహిళలను గౌరవిం చాలన్న ఆలోచన మనసులో రావాలి. ఇందుకోసం కేజీ నుంచి పీజీ వరకు మహిళలను గౌరవించాలనే ప్రత్యేక పాఠ్యాంశాలు తెచ్చి, సామాజిక చ్కెతన్యం తెచ్చే బాధ్యత తీసుకుంటామని అభయమిచ్చారు. మహిళల వంక కన్నెత్తి చూడాలంటే భయపడేలా చేస్తామంటూ నెల్లూరు సమావేశంలో సింహగర్జన చేశారు. మహిళల భద్రతకు లోకేష్ ఇచ్చిన భరోసా ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లవర్షం కురిపించింది.

మిషన్ రాయలసీమతో సీమ ప్రజలకు సాంత్వన

ముఖ్యంగా రాయలసీమలో గతంలో ఏ నాయకుడు చేయని విధంగా 124 రోజుల పాటు 1584 కి.మీ పాదయాత్ర చేసి రికార్డు సృష్టించారు. ముఖ్యంగా రాయలస మెలో పాదయాత్ర నిర్వహించే సమయంలో ఎదురైన పలు సంఘటనలు యువనే త లోకేష్‌ను కదిలించాయి. యువగళం పాదయాత్ర 81వ రోజు మంత్రాలయం నియోజకవర్గంలో కొనసాగుతున్న సమయంలో కోసిగికి చెందిన 20 మంది వలసకూలీలు గుంటూరువెళ్లి మిర్చి కోత పనులు చేసుకొని ఒక వాహనంలో తిరిగివస్తుండగా యువనేత వారిని పలకరించారు.

స్థానికంగా పనుల్లేక మూడు నెలలు పనులకోసం గుంటూరు వెళ్లి వస్తున్నామని వారు చెప్పడంతో లోకేష్ భావోద్వేగానికి గురయ్యారు. ప్రత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల్లో పాదయాత్ర చేస్తున్న సమయంలో గుక్కెడు నీటికోసం ప్లాస్టిక్ బిందెలతో కి.మీ దూరం వెళ్లడం చూసి చలించిపోయారు. ఇవన్నీ చూశాకే రాయలసీమ ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ కడపలో 119వ రోజు (7-6-2023)న నిర్వహించిన సదస్సులో మిషన్ రాయలసీమను ప్రకటించారు. ఈ సదస్సులో టీడీపీ అధికా రంలోకి వచ్చాక మిషన్ రాయలసీమ పేరుతో రాబోయే అయిదేళ్లలో ఏంచేస్తామనే విషయమై లోకేష్ విస్పష్టమైన విధానాన్ని ప్రకటించారు. పెండిరగ్ ప్రాజెక్టులను పూర్తిచేయడం ద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు, 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్, హార్టీకల్చర్ హబ్‌గా రాయలసీమను మార్చడం, హార్టీకల్చర్ పంటల కోసం రీసెర్చ్ సెంటర్ల ఏర్పాటు, వాటర్ గ్రిడ్ ద్వారా 24/7 ఇంటింటికీ సురక్షిత మైన మంచినీరు, ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్ పరిశ్రమల ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన, రాయలసీమలో స్పోర్ట్స్ యూని వర్సిటీ ఏర్పాటు, శ్రీశ్కెలం కేంద్రంగా రాయలసీమను పర్యాటక కేంద్రంగా అభివద్ధి చేయడం... టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, ట్కెగర్ ఏకో టూరిజం ఏర్పాటు ద్వారా గిరిజనులు, చెంచులకు ఉపాధి అవకాశాలు కల్పించడం మిషన్ రాయలసీమలో అంతర్భాగా లుగా ఉన్నాయి.

జగన్మోహన్ రెడ్డి తమకు తిరుగులేదని అనుకున్న రాయలసీమలో తెలుగుదేశం సాధించిన ఘన విజయాల వెనుక లోకేష్ ముద్ర స్పష్టంగా కన్పించింది.

కార్యకర్తల్లో మనోస్థైర్యం నింపిన యువకెరటం

సమస్యలపై లోకేష్ పోరాటం స్ఫూర్తిదాయకం

పార్టీ శ్రేణులకు రక్షణగా ముందడుగు

తప్పుడు కేసులతో వేధించినా బెదరని గుండెధ్కెర్యం

రాష్ట్ర రాజకీయాల్లో "రెడ్ బుక్" సంచలనం

అలుపెరగని పోరాటంతో పసుపుజెండా రెపరెపలు

కష్టకాలంలో ముందుండి నడిపించిన
యువగళం దళపతి

అమరావతి: రాష్ట్రంలో అరాచకపాలనపై ప్రజలు తమ మనోగతాన్ని బయటకు చెప్పడానికే భయపడుతున్న పరిస్థితుల్లో ప్రభుత్వ ప్రజావ్యతిరేక చర్యలను క్షేత్ర స్థాయిలో ఎండగడుతూ అలుపెరగని పోరాటం చేసి తెలుగుదేశం పార్టీ జెండాను రెపరెపలాడిరచిన దమ్మున్న నాయకుడు యువనేత నారా లోకేష్. అరాచకశక్తుల కుట్రలు, కుతంత్రాలకు ఎదురొడ్డి అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి కష్టాలు కన్నీళ్లను తుడుస్తూ, కేడర్‌కు మనోధ్కెర్యాన్నిస్తూ లోకేష్ చేసిన పోరాటం యువతరా నికి స్ఫూర్తిదాయకంగా నిలచింది. పార్టీ అధినేత నుంచి సామాన్య కార్యకర్తలవరకు తప్పుడు కేసులతో వేధించిన జగన్మోహన్ రెడ్డి అరాచక ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించడంలో లోకేష్ చూపిన తెగువ పార్టీని విజయతీరాలకు చేర్చింది. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఐదేళ్ల పాటు తాలిబాన్ తరహా నియంతృత్వ పాలన సాగింది. బహిరంగ వేదికలపై ప్రభుత్వాన్ని విమర్శించిన నేతలతోపాటు సామాజిక మాధ్యమాల్లో తమ అభిప్రాయాలను వ్యక్తం చేసిన సాధారణ కార్యకర్తలను సైతం తప్పుడు కేసులతో వేధించారు. కొందరు అరాచక పోలీసు అధికారులు అర్ధరాత్రి వేళల్లో గోడలుదూకి తలుపులు బద్దలుగొట్టి పార్టీ కేడర్‌ను భయభ్రాంతులకు గురిచేశారు. ఒకవైపు ప్రజాక్షేత్రంలో పోరాడుతూ... మరోవైపు కేడర్‌ను కాపాడు కుంటూ ముందుకు సాగారు. అర్ధరాత్రి వేళ సాధారణ కార్యకర్త మెసేజ్ చేసినా తక్షణమే స్పందించి వారికి అండగా నిలిచారు. ఎంపీ రఘురామకృష్ణంరాజు లాంటి వారినే థర్డ్ డిగ్రీతో వేధించిన అరాచక ప్రభుత్వం పసుపు సైనికులను అన్ని రకాలుగా ఇబ్బందుల పాల్జేసింది. రాష్ట్రంలో దాదాపు 70 మందికి పైగా కార్యకర్తలను జగన్ ప్రభుత్వం పొట్టన బెట్టుకుంది. ఈ నేపథ్యంలో పార్టీ కేడర్‌కు అండగా నిలిచేందుకు పార్టీ కేంద్ర కార్యాలయంలో న్యాయ నిపుణులతో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేసి న్యాయ సహాయాన్ని అందించారు. గత ఐదేళ్లలో వివిధ సంఘటనల్లో చనిపోయిన, దెబ్బతిన్న కేడర్‌కు కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా రూ.130 కోట్ల రూపాయల సహాయాన్ని అందించారు. అరాచకశక్తుల చేతిలో బల్కెన వారి బిడ్డలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్యనందిస్తున్నారు. పార్టీ కేడర్‌కు ఏ కష్టమొచ్చినా నేనున్నానంటూ లోకేష్ భరోసా కల్పించారు. రాయలసీమలో పాద యాత్ర సమయంలో లోకేష్ కాళ్లకు బొబ్బలు రావడం చూసిన తల్లి భువనేశ్వరి కన్నీళ్ల పర్యంతమయ్యారు. ఆ సంద ర్భంలో లోకేష్ తల్లిని ఊరడిస్తూ... పార్టీకోసం కార్య కర్తలు ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడుతున్నారు... వారితో పోలిస్తే నేను పడుతున్న కష్టం అంత పెద్దదేం కాదమ్మా... నాకేం కాదంటూ అనునయించారు. పార్టీ కేడర్‌కు లోకేష్ ఎంత ప్రాధాన్యత ఇస్తారనడానికి ఈ వ్యాఖ్యలే నిదర్శనం.

అగ్నిపరీక్ష సమర్థవంతంగా ఎదుర్కొన్న యువనేత

యువగళంతో ప్రజాకంటక పాలనపై అవిశ్రాంత పోరాటం సాగిస్తున్న నారా లోకేష్ పాదయాత్రను ఏ విధంగా అయినా అడ్డుకోవాలని కుట్రపన్నిన జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ ప్రభుత్వం గత ఏడాది సెప్టెంబర్ 9వ తేదీన పార్టీ అధినేత చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసులు బనాయించి జైలులో పెట్టింది. ఆరోజు తెల్లవారు జామున 4 గంటల సమయంలో కోనసీమలోని రాజోలు నియోజకవర్గం పొదలాడ వద్ద యువగళం శిబిరంపై పోలీసులు బందిపోటు దొంగల్లా విరుచుకు పడ్డారు. యువగళం వాలంటీర్లను అపహరించి సమీపంలోని ఒక రైస్ మిల్లులో నిర్బంధించారు. భీమవరంలో పాదయాత్ర సమయంలో రెచ్చగొట్టి గొడవలు సృష్టించి తిరిగి యువగళం వాలంటీర్లపైనే తప్పుడు కేసులు బనాయిం చారు. లోకేష్ బస చేస్తున్న శిబిరాన్ని చుట్టుముట్టి అష్ట దిగ్బంధనం చేశారు. ఒక పక్క తండ్రి అరెస్టు, మరోవైపు యువగళం వాలంటీర్ల నిర్బంధంతో ఉక్కిరిబిక్కిరైన యువనేత లోకేష్ తాను బసచేస్తున్న శిబిరం వద్దే నేలపై కూర్చుని గాంధేయ మార్గంలో ఆందోళనకు దిగారు. తన తండ్రిని చూసేందుకు వెళ్లాలని చెప్పినా అనుమతించ కుండా అడ్డుకున్నారు. తనను అనుమతించేవరకు కదిలేది లేదంటూ నిరసనకు దిగడంతో యువనేత తాడేపల్లి వెళ్లేందుకు అనుమతించారు. పాదయా త్రకు తాత్కాలిక విరామం ప్రకటించి న్యాయపోరాటం చేశారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడును 53 రోజులపాటు జైలులో ఉంచిన సమయంలో లోకేష్ అగ్నిపరీక్షను ఎదుర్కొన్నారు. ఒకవైపు అధినేతపై పెట్టిన తప్పుడు కేసుల్లో న్యాయ పోరాటానికి డిల్లీవెళ్లి నిపుణులతో నిరంతర చర్చలు, మరోవైపు రాష్ట్రంలో అక్రమ నిర్బంధానికి గురైన కేడర్‌ను కాపాడుకోవడం, ఇంకోవైపు రాజమండ్రి సెంట్రల్ జైలులో నిర్బంధించిన యువగళం వాలంటీర్లను బయటకు రప్పించేందుకు యువనేత రేయింబవళ్లు పోరాడారు. చంద్రబాబు కోసం డిల్లీలో న్యాయపోరాటం చేస్తూనే జ్కెలులో ఉన్న యువగళం కార్యకర్తలను బయటకు తెచ్చేందుకు ప్రత్యేకంగా న్యాయ నిపుణులను ఏర్పాటుచేశారు. కొంతకాలం తర్వాత వారిని బెయిల్‌పై బయటకు రప్పించారు. ఈలోగా అవుటర్ రింగ్ రోడ్డులో భూముల కుంభకోణ మంటూ తప్పుడు కేసు మోపి లోకేష్‌ను సైతం సీఐడీ విచారణకు పిలిచింది. ఏ తప్పూ చేయని లోకేష్ ఏ మాత్రం జంక కుండా సిఐడికి సమాధానమిచ్చారు. అన్ని ప్రతిబంధ కాలను అధిగమించి పులు కడిగిన ముత్యంలా 79 రోజుల సుదీర్ఘ విరామానంతరం యువగళం జైత్ర యాత్రను పునః ప్రారంభించి దిగ్విజయంగా గాజువాక శివాజీనగర్‌లో ముగించారు. ఆ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ సాధించబోయే అప్రతిహతమైన విజయాలకు యువగళం పునాదులు వేసిందని చెప్పిన మాటలు ఈ ఎన్నికల్లో నిజమయ్యాయి.

రాష్ట్ర రాజకీయాల్లో "రెడ్ బుక్" సంచలనం

సాంప్రదాయ రాజకీయ నాయకులకు భిన్నంగా యువనేత లోకేష్ చేసిన ప్రసం గాలు రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త ఒరవడి సృష్టించాయి. యువగళం పాదయాత్ర తర్వాత పార్టీ కేడర్‌ను ఎన్నికలకు సమాయాత్తం చేసేందుకు శంఖారావం కార్యక్ర మం ద్వారా ఉత్తరాంధ్రలోని 31 అసెంబ్లీ నియోజకవర్గాలతోపాటు రాయలసీ మలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాల్లో యువనేత సుడిగాలి పర్యటన చేశారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా యువగళం పేరుతో యువతతో సదస్సులు నిర్వహించి ఎన్నికల్లో వారు పోషించాల్సిన పాత్రపై దిశానిర్దేశం చేశారు. రాజకీయ ప్రత్యర్థు లపై మాటల తూటాలతో లోకేష్ చేసే ప్రసంగాలు కార్యకర్తల్లో నూతనోత్తేజాన్ని నింపాయి. అధికార పార్టీ వైఫల్యాలు, అవినీతి చర్యలను ఆధారాలతో సహా ఎండ గట్టడంతో లోకేష్ ప్రసంగాలు ప్రత్యర్థులను ఇరకాటంలో పడేశాయి. దీనికితోడు తెలుగుదేశంపార్టీ కార్యకర్తలను తప్పుడు కేసులతో వేధించిన వారి వివరాలను పొందుపరుస్తూ లోకేష్ రూపొందించిన రెడ్‌బుక్ రాష్ట్ర రాజకీయాల్లో సంచల నంగా మారింది. దీనిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సుప్రీంకోర్టు వరకు వెళ్లడం వారిలో నెలకొన్న భయాందోళనలకు అద్దంపట్టింది. ఈ విషయంలో తాను ఏ మాత్రం తప్పు మాట్లాడటం లేదని, ఎవరైతే అమాయక ప్రజలు, కార్యకర్తలను తప్పుడు కేసులతో వేధించారో వారిపై అధికారంలోకి వచ్చాక విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. అధికారపార్టీ వత్తిళ్లతో పక్షపాతంతో వ్యవహరించిన పోలీసు అధికారులను రెడ్ బుక్ ఆందోళనకు గురి చేయగా, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో మనోస్థయి ర్యాన్ని నింపింది. దీంతోపాటు ఎటువం టి శషభిషలు లేకుండా పార్టీ వాయిస్‌ను తనద్కెన శ్కెలిలో సూటిగా, సుత్తిలేకుండా లోకేష్ చేసిన ప్రసంగాలు ప్రజలను ఆలోచింపజేశాయి. తాలిబాన్ల మాదిరిగా జగన్ ప్రభుత్వం సాగించిన అరాచకానికి ఎదుర్కోవడంలో లోకేష్ చూపిన తెగువ ప్రజలు, పార్టీ కేడర్‌లో కొండంత ధ్కెర్యాన్ని నింపాయి. మాచర్ల, తాడిపత్రి నియోజ కవర్గాల్లో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పెద్దారెడ్డి లాంటి నరరూప రాక్షసులకు కేడర్ ఎదురొడ్డి నిలబడిరదంటే లోకేష్ ఇచ్చిన మనోస్థయిర్యమే ప్రధానకారణం. రాజకీ యాల్లో యువతరాన్ని ప్రోత్సహించేలా లోకేష్ సూచన లతో తెలుగుదేశం పార్టీ అధిష్టానం తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు పార్టీని విజయపథంలో నడిపించాయి.

జనం గుండె చప్పుడు

మహానాడు

11

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 05, జూన్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

కూటమి సునామి

- చంద్రబాబు జైలులో ఉన్నప్పుడు అండగా జనసేనాని
- అన్నయ్యగా భావించి గౌరవించిన నారా లోకేష్
- కూటమి గెలుపు కోసం అన్నదమ్ముల్లా పోరాటం
- సోదర బంధంతో రాష్ట్రానికి మంచిరోజులు

లోకేష్‌కు... దేవుడిచ్చిన అన్నయ్య

పవన్‌కళ్యాణ్



అమరావతి,మహానాడు:

ఉరుముకి మెరుపు తోడ్కెతే ప్రళయగర్జనలే. ఇరుపార్టీలకు చెందిన ఇద్దరు యువ అగ్రనేతలు చేయి కలిపితే అది జన ప్రభంజనమే అవుతుంది. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడిను అక్రమ కేసులో అరెస్టు చేయించింది వైసీపీ సర్కారు. యువగళం పాదయాత్రలో ఉన్న తనయుడు నారా లోకేష్ తన తండ్రి వద్దకు వెళ్లకుండా అడ్డుకున్నారు. సమాచారం తెలుసుకున్న జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ హుటాహుటిన ఏపీకి తరలివచ్చారు. అదే సమయంలో పవన్‌ను అష్టదిగ్బంధనం చేశారు పోలీసులు. అయినా వెనక్కుతగ్గకుండా చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ నారా లోకేష్ న్యాయపోరాటానికి తాను అండగా నిలుస్తున్నట్టు ప్రకటించారు. చంద్రబాబు జైలు నుంచి బయటకొచ్చేవరకూ మద్దతు గా నిలిచిన పవన్‌కళ్యాణ్ తనకు దేవుడిచ్చిన అన్నయ్య అని నారా లోకేష్ ప్రస్తావిం చడం గమనార్హం. వైకాపా అరాచక పాలన అంతమే తన పంతమని, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వనని మాట ఇచ్చిన జనసేనాని, రాష్ట్ర దీర్ఘకాలిక ప్రయోజనా లు దృష్టిలో ఉంచుకుని బీజేపీతోనూ పొత్తు కుదిర్చారు. పవన్, లోకేష్‌లు ఇద్దరూ ఇరుపార్టీల అగ్రనేతలుగా కాకుండా... కుటుంబం అనే రాష్ట్రాన్ని కాపాడు కోవడానికి ఎన్ని త్యాగాలకైనా, ఎంతటి పోరాటానికైనా రెడీ అంటూ రంగంలోకి దిగి సొంత అన్నదమ్ముల్లాగే పనిచేశారు. అభ్యర్థుల ఎంపికలోనూ, సభల నిర్వహణ లోనూ, మేనిఫెస్టో ప్రకటనలోనూ ఉమ్మడి కార్యాచరణ స్పష్టంగా కనపడిరది. యువనేతల మధ్య సమన్వయం..పరస్పర గౌరవ భావం, సోదరబంధం రాష్ట్రానికి మంచిరోజులు తెచ్చాయి.

అరాచకపాలనను కూకటివేళ్లతో పెకలించిన అనితరసాధ్యుడు

యువగళంతోనే మొదలైన ప్రజా తిరుగుబాటు

ప్రజల్లో చైతన్యం రగిల్చిన పోరాటయోధుడు

పోలీసు ఒత్తిళ్లకు వెనక్కుతగ్గని యువకెరటం

తెలుగుదేశం ఘనవిజయంలో యువనేత లోకేష్ పాత్ర

అమరావతి: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనపై యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రజాతిరుగుబాటుగా మారి చివరకు వైసీపీ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించి వేసింది. 2023 జనవరి 27న కుప్పం వరదరాజ స్వామి పాదాలచెంత యువనేత లోకేష్ ప్రారంభించిన చారిత్రాత్మక పాదయాత్ర రాష్ట్ర రాజకీయ యవనికపై చెరగని ముద్ర వేసింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి విశాఖ వరకు 226 రోజులపాటు 97 అసెంబ్లీ నియోజకవర్గాలు,

2300 గ్రామాలమీదుగా 3132 కి.మీ మేర సాగిన యువగళం పాదయాత్ర జగన్ విధ్వంసకపాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో సంపూర్ణ విజయం సాధించింది. పాదయాత్ర ప్రారంభంలో యువగళంపై అధికారపార్టీతోపాటు స్వపక్షంలో కూడా పెద్దగా అంచనాలులేవు. పాదయాత్రకు ప్రజల నుంచి రోజురోజుకు పెరుగుతూ వచ్చిన అనూహ్య స్పందనతో ప్రభుత్వ పెద్దల్లో వణుకు మొదల్మెంది. జీవో1తో నల్ల జీవో తెచ్చి యువనేత గొంతునొక్కే ప్రయత్నం చేశారు. మాట్లాడే మైక్ నుంచి నిలబడే స్కూలు వరకు అన్నీ లాగేసి అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. అయితే యువనేత లోకేష్ ఏ మాత్రం వెన్నుచూపకుండా కోట్లాదిమంది ప్రజాగళాన్నే తమ గొంతుకగా రెట్టించిన ఉత్సాహంతో జగన్ సర్కారు అరాచకపర్వాన్ని ఎలుగెత్తిచాటారు. కుప్పంలో యువగళం పాదయాత్ర ప్రారంభం మొదలు తంబళ్లనియోజకవర్గం వరకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రతి 20 కిలోమీటర్లకు ఒకటి చొప్పున మొత్తంగా 25 పోలీసు కేసులు నమోదుచేశారు. రెండురోజులకు ఒక కేసు చొప్పున బనాయించి నియతృత్వంగా వ్యవహరించారు. ప్రచార రథం, సౌండ్ సిస్టమ్, మైక్, స్టూల్‌తో సహా అన్నింటినీ పోలీసులు సీజ్ చేసినా యువనేత ఏ దశలోనూ వెనక్కి తగ్గకుండా తమ గళాన్ని మరింత బలంగా విన్పించారు.

అన్నీ తానై అరాచకశక్తులకు ఎదురొడ్డి...

పాదయాత్ర సమయంలో యువనేత లోకేష్ అసాధారణ పోరాటపటిమతో ప్రత్యర్థు లకు ముచ్చెమటలు పోయించారు. సాధారణంగా సమస్య తలెత్తినపుడు నాయకుడి తరపున కార్యకర్తలు ఆందోళనలు చేయడం పరిపాటి. ఇటువంటి సందర్భాల్లో యువకెరటం లోకేష్ వ్యవహరించిన తీరు స్ఫూర్తిదాయకంగా నిలచింది. పాదయాత్రను అడ్డుకోవాలన్న కుతంత్రంతో జగన్ రెడ్డి తొత్తులుగా మారిన కొందరు పోలీసులు, వైసీపీ మూకలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడ్డాయి. ఆ సందర్భంగా కార్యకర్తలకంటే ముందుగా తానే రోడ్డుపై కూర్చుని తమదైన శైలిలో నిరసన చేపట్టి కేడర్‌లో మనోధైర్యాన్ని నింపారు. పాదయాత్ర 14వ రోజు జీడీ నెల్లూరు నియోజకవర్గం సంసిరెడ్డిపల్లిలో యువనేత లోకేష్ ప్రజలనుద్దేశించి ప్రసంగించడానికి సిద్ధమయ్యారు. ఆ సమయంలో అక్కడి డీఎస్పీ ప్రసాద్ నేతృత్వంలో వందమందికి పైగా పోలీసులు కార్యకర్తలను చుట్టుముట్టి యువగళం పాదయాత్రపై ఒక్కసారిగా దాడికి దిగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. లోకేష్ మాట్లాడేందుకు బాషా అనే కార్యకర్త మైక్ తీసుకొస్తుండగా, అతడిపై పోలీ సులు గూండాలమాదిరిగా దాడిచేసి మైక్ లాక్కున్నారు. పాదయాత్రను అనుసరి స్తున్న వాలంటీర్లు, నాయకులపై కూడా పోలీసులు దౌర్జన్యానికి దిగి యుద్ధ వాతావరణం సృష్టించారు. చివరకు లోకేష్ స్టూల్‌పై నిలబడి మాట్లాడేందుకు ప్రయత్నించగా, ఆ స్టూలును కూడా లాక్కునే ప్రయత్నం చేశారు. పోలీసులకు రాజ్యాంగాన్ని చూపుతూ ఏ నిబంధన ప్రకారం తనను అడ్డుకుంటున్నారో చెప్పాల ని యువనేత నిలదీశారు. ఈ సందర్భంగా సంసిరెడ్డిపల్లి గ్రామస్థులు పోలీసులపై తిరగబడి, లోకేష్‌ను తమ గ్రామంలో మాట్లాడవద్దు అనడానికి మీకు ఏం హక్కు ఉందని ప్రశ్నించారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కును హరించడానికి మీరెవరంటూ పోలీసులపై లోకేష్ బెబ్బులిలా విరుచుకుపడ్డారు. ఎటువంటి జంకూగొంకు లేకుండా లోకేష్ చూపిన ఈ పోరాట పటిమే ప్రజల్లో చైతన్యాన్ని రగిల్చి చివరకు అరాచక ప్రభుత్వాన్ని అంతమొందించింది.

యువగళం స్ఫూర్తితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘనవిజయం

పాదయాత్ర చిత్తూరు జిల్లా దాటే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా 107 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో జరిగిన 3 గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ విజయదుందుభి మోగించింది. భగభగమండే నిప్పుకణంలా లోకేష్ చేపట్టిన పాదయాత్ర పవర్ ఏమిటో అప్పుడు గానీ అధికారపక్షానికి అర్థం కాలేదు. పాద యాత్ర చిత్తూరు జిల్లా నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లాలోకి ప్రవేశించే సమ యంలోనే రాష్ట్రంలోని మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో యువగళం ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా విద్యావంతుల్లెన యువ ఓటర్లపై స్పష్టంగా కన్పించింది. అధికార యంత్రాంగాన్ని మొత్తం తమ గుప్పెట్లో పెట్టుకుని ఒక్కొక్క ఎమ్మెల్సీ స్థానానికి వందకోట్ల రూపా యలకు పైగా వైసీపీ అభ్యర్థులు ఖర్చుచేసినప్పటికీ చైతన్యవంతమైన యువత తెలుగుదేశం అభ్యర్థుల వైపే మొగ్గుచూపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గతంలో ఏ నాయకుడు చేపట్టని విధంగా 14 అసెంబ్లీ నియోజకవర్గాలలో 45 రోజుల పాటు 577 కిలోమీటర్ల దూరం కొనసాగిన యువగళం పాదయాత్రకు అడగడుగునా అన్నివర్గాల ప్రజలు నీరాజనాలు పలికారు. యువనేత పాదయాత్ర 40వ రోజున మదనపల్లిలో నిర్వహించిన బహిరంగసభలో యువనేత చేసిన ప్రసంగంతో పెద్దిరెడ్డి గ్యాంగ్‌లో ప్రకంపనలు చెలరేగాయి. ఆ సభలో పెద్దిరెడ్డి కుటుంబ అవినీతిని ఆధారాలతో సహా బట్టబయలు చేయడంతో వారికి కంటిమీద నిద్ర కరువైంది. పాదయాత్ర 41వ రోజు తంబళ్లపల్లి నియోజకవర్గంలో కొనసాగుతున్న సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సాకుతో యువనేత లోకేష్ క్యాంప్ సైట్ ఖాళీ చేయాలని ఆర్డీఓపై వత్తిడి తెచ్చి నోటీసులు ఇప్పించారు. కనీసం కంటేవారిపల్లి క్యాంప్ సైట్‌లో ఉండేందుకు కూడా అనుమతించలేదు.

దీంతో మూడురోజుల పాటు ఆయన క్యాంప్‌ను వీడి హైదరాబాద్ వెళ్లిపోయారు. యువగళం గొంతునొక్కేందుకు చేసిన ప్రయత్నాలన్నీ బెడిసికొట్టాయి. ఎమ్మెల్సీ ఎన్నికల నుంచే అరాచక ప్రభుత్వంపై ప్రజాతిరుగుబాటు మొదలైంది.

యువగళం అనుభవాలే కూటమి మేనిఫెస్టోకు పునాది

ప్రజల కష్టాలు, కన్నీళ్లు నేరుగా చూశాకే రూపకల్పన

యువత, రైతులు, మహిళల సమస్యల ప్రస్తావన

బీసీల కోసం రక్షణ చట్టం తెచ్చేలా సూచనలు

దళిత, ముస్లింలకు చేయూతగా కార్యక్రమాలు

అమరావతి: రాష్ట్రంలో 5 కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజాచైత న్యమే లక్ష్యంగా 226 రోజుల పాటు సాగిన యువగళం పాదయాత్రలో యువనేతకు లోకేష్‌కు ఎదురైన అనుభవాలు, ప్రజలు చెప్పుకున్న కష్టాలు, కన్నీళ్లే ప్రాతిపదికగా కూటమి మేనిఫెస్టో రూపొందింది. ప్రజల మనోభీష్టానికి అనుగు ణంగా తయారైన మేనిఫెస్టో అన్ని వర్గాలకు చేరువై కూటమికి ఓట్లవర్షం కురి పించింది. ఉద్యోగాలు లేక నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న యువత ఒకవైపు... ఇంటినుంచి బయటకు వెళితే తిరిగి క్షేమంగా తిరిగివస్తామనే గ్యారంటీ లేక భయాందోళనలతో బతుకుతున్న మహిళలు మరోవైపు, అడ్డగోలు బాదుడుతో బతుకుభారంగా మారిన జనసామాన్యం ఇంకోవైపు.. ఇలా అడుగడుగునా అభద్ర తాభావం, నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు నేనున్నానంటూ లోకేష్ యువగళం యాత్ర ద్వారా భరోసానిచ్చారు. ప్రజల కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ 226 రోజులపాటు సాగిన యువగళం పాదయాత్రలో వివిధ వర్గాల ప్రజలు చెప్పుకున్న సమస్యలు, వినతులను పాదయాత్ర పూర్తికాగానే యువనేత లోకేష్ నివేదిక రూపంలో పార్టీ అధినేతకు సమర్పించారు. పాదయాత్ర ముగిశాక విజయనగరం జిల్లా పోలేపల్లిలో నిర్వహించిన బహిరంగసభలో యువనేత ప్రసంగిస్తూ "పాదయాత్ర నాకు ఎన్నో పాఠాలు నేర్పింది..నాయకుడు ఎంత బాధ్యతగా ఉండాలో తెలుసుకున్నాను. ఒక్క నాయకుడు చేసిన తప్పుల వలన రాష్ట్ర ప్రజలు ఎంత నష్టపోయిందో కళ్లారా చూసాను. జగన్ చేసిన విధ్వం సాన్ని ప్రతి అడుగులో చూసాను. ఉద్యోగాలు లేక యువత ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు, నకిలీ విత్తనాలతో రైతన్న నష్టపోతున్నాడు, తాగునీటి కోసం మహిళలు బిందెలు మోసుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో విజనరీ లీడర్ చంద్రబాబు తెచ్చిన ఎలెక్ట్రానిక్స్, ఐటి కంపెనీలు కనిపిం చాయి... పాపాల పెద్దిరెడ్డి పది వేలకోట్ల అవినీతి సామ్రాజ్యం కూడా కనిపిం చింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో చంద్రన్న తెచ్చిన కియా, డ్రిప్ ఇరిగేషన్ కనపడిరది... జగన్ తెచ్చిన కష్టాలు, కన్నీళ్లు కూడా కన్పించాయి. ఉమ్మడి కర్నూ లు జిల్లాలో చంద్రబాబు తెచ్చిన విమానాశ్రయం, మెగా సీడ్ పార్క్, జ్నెన్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, మెగా సోలార్ పార్క్, సిమెంట్ ఫ్యాక్టరీలు, సాగునీటి ప్రాజెక్టులు కనిపిం చాయి...జగన్ చేసిన విధ్వంసం, అక్కడ ప్రజల కన్నీళ్లు చూశాను" అని నవశకం సభలో లోకేష్ చెప్పుకొచ్చారు. యువనేతకు ఎదురైన ఈ అనుభవాలే మేనిఫెస్టోకు ప్రేరణగా నిలిచాయి.

యువనేత దృష్టికి అరాచక పాలకుల అకృత్యాలు

సుదీర్ఘ పాదయాత్రలో అరాచకపాలకుల అకృత్యాలను యువనేత లోకేష్ నేరుగా తెలుసుకున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బీసీ మహిళ మునిరాజమ్మ జగన్ పాలనలో పడుతున్న బాధలని పాదయాత్ర సంద ర్భంగా యువనేతకు చెప్పుకుంది. దీంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మునిరాజమ్మ టిఫిన్ బండిని ధ్వంసం చేసాడు. కాళ్లు పట్టుకుని క్షమాపణ కోరితే వదిలేసామన్నారు, అయినా ఆమె తగ్గలేదు. ఆమెకు యువనేత లోకేష్ అండగా నిలిచి తిరిగి కొత్తషాపు ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థిక సాయం అందించారు. పలమనేరుకి చెందిన మిస్బా తల్లితండ్రులు పాదయాత్ర సమయంలో లోకేష్‌ను కలిసారు. వైసిపి నాయ కుడు కూతురు స్కూల్ ఫస్ట్ రావాలి అని మిస్బాకి టీసీ ఇచ్చి వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేసారు. డాక్టర్ అవుతానని మిస్బా రాసుకున్న డైరీని చూసి యువనేత చలించిపోయారు. ఇటువంటి కడుపుకోతను మరే తల్లిదండ్రులకు రానీయబోనని ఆనాడే యువనేత ప్రతినబూనారు. ఎమ్మిగ నూరులో రైతులతో సమావేశమైనప్పుడు రంగమ్మ అనే మహిళా రైతు తన భర్త 12 ఎకరాలు కౌలుకి తీసుకోని అప్పులపాలై ఆత్మహత్య చేసుకున్నాడు అని కన్నీరు పెట్టుకుంది. ప్రభుత్వం చిల్లి గవ్వ ఇవ్వకపోవడంతో ఆ మహిళా రైతు కష్టాన్ని చూసిన లోకేష్ ఆమెకు పార్టీ తరపున సాయం అందించారు. మంత్రాలయం నియోజకవర్గం వలస కూలీలను కలిసినప్పుడు వ్యవసాయ పనులు లేక పిల్లలతో సహా సుదూర ప్రాంతాలకు వలస వెళ్లి వస్తున్న విషయం తెలుసుకుని యువనేత ఆవేదన చెందారు. ఆలూరు నియోజక వర్గంలో నీళ్ల కోసం మహిళలు కిలోమీటర్లు నడవడం చూసి అధికారంలోకి వచ్చాక సీమలో నీటికష్టాలు చూడరాదని నిశ్చయిం చుకున్నారు. ఇక్కడి ప్రజల కష్టాలను యువనేత చెప్పడంతోనే ప్రతిఇంటికి కుళా యి ద్వారా తాగునీరు అందిస్తామన్న హామీని కూటమి మేనిఫెస్టోలో పొందుపర్చారు.

ప్రాంతాలవారీగా స్పష్టమైన హామీలు

యువగళం పాదయాత్ర ద్వారా వివిధ ప్రాంతాల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసు కున్న యువనేత లోకేష్ ప్రాంతాల వారీగా స్పష్టమైన హామీలను ఇచ్చి భరోసా కల్పించారు. రాయలసీమ జిల్లాల ప్రజలు పడుతున్న కష్టాలు చూసిన తరువాత మిషన్ రాయలసీమ డిక్లరేషన్ ప్రకటించారు. పెండిరగ్ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, హార్టీ కల్చర్ హబ్‌గా తయారు చేస్తామని, స్పోర్ట్స్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా రాయలసీమను మారుస్తామని హామీ ఇచ్చారు. అన్నివిధాలా వెనుక బడిన ప్రకాశం జిల్లాను ఫార్మా హబ్‌గా మారుస్తామని, దశాబ్దాల కల అయిన వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ఉభయగోదావరి, నెల్లూరు జిల్లాలో ఆక్వా రైతుల కష్టాలు చూసాక ఆక్వా, నాన్ ఆక్వా జోన్‌తో సంబంధం లేకుండా రూ.1.50కే యూనిట్ విద్యుత్ అందిస్తామని ప్రకటించారు. మూడుముక్కలాటతో రాజధానిని చంపేసి జగన్ పడుతున్న రాక్షస ఆనందం చూసిన లోకేష్... అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా రాజధాని అమరావతి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తిచేస్తామని చెప్పారు. జగన్ పాలనలో దారితప్పిన ఉత్తరాంధ్రను గాడిలో పెట్టే బాధ్యత నేను తీసుకుంటానని, ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. విశాఖపట్నానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని, విశాఖను ఆదర్శనగరంగా, ఐటీ క్యాపిటల్‌గా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. వీటితో పాటు సామాజికవర్గాల వారీగా యువనేత ఇచ్చిన పలు కీలకమైన హామీలు ఇచ్చారు. బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం, దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షల అమలు, జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాల పునరుద్ధరణ, ముస్లింల స్వావలంబనకు ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు వంటి వాటిలో మెజారిటీ హామీలు కూటమి మేనిఫెస్టోలు పొందు పర్చారు. యువ నేత ప్రత్యక్షంగా తెలుసుకున్న సమస్యలతో రూపొందించిన హామీలే ఈ ఎన్నికల్లో కూటమికి ఓట్లవర్షం కురిపించాయి.

జనం గుండె చప్పుడు

మహానాడు

12

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 05, జూన్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

కూటమి సునామి

కృష్ణాజిల్లా గుడివాడ...

గుడివాడ రూరల్ మండలం సైదేపూడి గ్రామంలో కొడాలి నాని ఓటమిని తట్టుకోలేక.. ఫ్యాన్‌కి ఉరి వేసుకున్న.. పిట్ట అనిల్ (వాలంటీర్)

అనకాపల్లి పార్లమెంటు ఉమ్మడి పార్టీ అభ్యర్థి అయిన సీఎం రమేష్‌కు డిక్లరేషన్ ఫామ్ అందజేసిన జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి

ఏపీలో టీడీపీ విజయం సాధించిన సందర్భంగా సనత్‌నగర్ లో జరిగిన విజయోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన, యువనేత కరణం అంబికా కృష్ణ చౌదరి.

ఇద్దరు అల్లుళ్ల ముద్దుల ఎమ్మెల్యే మామయ్య!

మిగిలిన వారిని పక్కనపెడితే.. బాలకృష్ణకి ఈ ఫలితాలు ప్రత్యేకం.
ఎందుకంటే ఆయన పెద్దల్లుడు నారా లోకేష్ మంగళగిరి టీడీపీ ఎమ్మెల్యేగా 91,413 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఇది రాష్ట్రంలోనే రెండో అతి పెద్ద రికార్డు. చిన్నల్లుడు భరత్ విశాఖ ఎంపీగా అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. అటు వీరి మామ బాలయ్య కూడా హిందూపురంలో ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించారు. వీరంతా అమరావతిలోని చంద్రబాబు నివాసంలో కలిశారు. విచిత్రమేమిటంటే.. ఈ సంబరాల్లో అంతా విజేతలే. చంద్రబాబు వీరిని అభినందించగా, మామ బాలకృష్ణ మాత్రం 'అల్లుడోత్సాహం'తో ఇద్దరి భుజాలు తట్టి. మీసం మెలేశారు.

చంద్రబాబు నాయుడుకి శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ రాజకీయ కార్యదర్శి టీడీ జనార్దన్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి.

నాగర్ కర్నూల్ ఎంపీగా గెలిచిన మల్లు రవిని అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .

15,977 మెజార్టీతో గెలుపొంది రిటర్నింగ్ ఆఫీసర్ వద్ద నుండి జగ్గయ్యపేట ఎమ్మెల్యేగా గెలుపు ధృవీకరణ పత్రాన్ని అందుకుని జగ్గయ్యపేటకు బయలుదేరిన శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

గోరంట్లకు ఎమ్మెల్యేగా ధృవీకరణ పత్రం అందజేసిన రూరల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి తేజ్ భరత్

ఏపీలో తారల విజయం

మండీ నుంచి కంగనా రనౌత్
కేరళలో నటుడు సురేష్ గోపి
సార్వత్రిక సమరంలో గ్లామర్ గెలుపు

అమరావతి:

లోక్‌సభ ఎన్నికల్లో గ్లామర్‌గిలిచింది. ఆయా రాష్ట్రాల్లో ఎంపీ సెగ్మెంట్లలో పలువురు సినీ తారలు విజయం సాధించారు. ప్రధానంగా ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇద్దరు స్టార్లు సత్తా చాటారు. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్తనతో సహా.. మొత్తం 21 స్థానాల్లో పార్టీ నేతలను గెలిపించుకున్నారు. పిఠాపురం నుంచి బరిలోకి నిలిచిన పవన్.. ఈసారి భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఇక, బీజేపీకి చెందిన కంగనా రనౌత్, సురేష్ గోపి విజయం సాధించారు. మధుర బీజేపీ అభ్యర్థి హేమ మాలిని ఆధిక్యం ప్రదర్శించారు.

బాలయ్య హ్యాట్రిక్

హిందూపురంలో సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఘనవిజయం సాధించారు. వైసీపీ అభ్యర్థి టీఎన్ దీపికపై ఆయన 31,602 ఓట్లతో గెలుపొందారు. ఇది ఆయనకు హ్యాట్రిక్ విజయం. ఎన్టీ రామారావు రాజకీయాల్లో ఉన్నప్పటి నుంచే కంచుకోటగా ఉన్న హిందూపురంలో.. బాలకృష్ణ 2014 నుంచి విజయం సాధిస్తూ వస్తున్నారు. 2014లో 81,543 ఓట్ల మెజార్టీతో విజయఢంకా మోగించిన ఆయన.. 2019లో 91,704 వేల ఓట్ల మెజార్టీతో అఖండ విజయాన్ని నమోదు చేశారు. అయితే.. 2019లో టీడీపీ ఓడిపోవడంతో బాల కృష్ణ ప్రతిపక్ష నేతగా కొనసాగారు. ఇప్పుడు 2024లోనూ సమీప వైసీపీ అభ్యర్థి టీఎన్ దీపికను భారీ మెజారిటీతో ఓడించి విజయకేతనం ఎగరవేశారు. దీంతో.. నందమూరి అభిమానులతో పాటు టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. అటు.. బాలయ్యకు శుభాకాంక్షలు తెలపడం కోసం భారీఎత్తున ఫ్యాన్స్, పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. అక్కడ వారి సంబరాలు అంబరాన్ని అంటాయి.

పవన్ టీం

జనసేన అధినేత.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చరిత్ర సృష్టించారు. పిఠాపురంలో డెబ్భై వేలకు పైగా మెజార్టీతో భారీ విజయాన్ని అందుకున్నారు. వైసీపీ అభ్యర్థి వంగా గీత మీద పవన్ విజయం సాధించడంతో జనసైనికులు సంబంరాలు చేసుకున్నారు. అటు ఏపీలో.. ఇటు హైదరాబాద్ లో పవన్ ఫ్యాన్స్ సెలబ్రెట్ చేసుకున్నారు. ఓట్ల లెక్కింపు మొదలైనప్పటి నుంచే పవన్ కళ్యాణ్ మెజార్టీ వైపు దూసుకుపోయారు. దీంతో ఉదయం నుంచే పవన్ ఇంటివద్దకు భారీగా అభిమానులు చేరుకోగా.. పవన్ సతీమణి అన్నా లెజినోవా, అకిరా నందన్ బయటకు వచ్చి ఫ్యాన్స్?కు అభివాదం చేశారు. అన్నా లెజినోవా అభిమానులకు ధన్యవాదాలు తెలుపుతుండగా.. గేటు వద్ద అకిరా నిలబడి అందరికీ అభివాదాలు తెలిపారు. పవన్ గెలుపుతో ఇటు సినీ పరిశ్రమలో కూడా సంబరాలు చేసుకున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోలు, సినీ ప్రముఖులు, నటీనటులు జనసేన అధినేతకు శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్స్ చేస్తున్నారు. మెగా హీరో సాయి ధరమ్ తేజ్, నితిన్, డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ పవన్ కు శుభాకాంక్షలు తెలుపుతూ వరుస ట్వీట్స్ చేస్తున్నారు. బేబీ ప్రొడ్యూసర్ ఎస్కేఎన్ పవన్ కు అభినందనలు తెలుపుతూ.. వ్యూహం నాకు వదిలేయండి అంటూ ట్వీట్ చేశారు. అలాగే నిర్మాత నాగవంశీ, నటుడు బ్రహ్మాజీ, డైరెక్టర్ మారుతీ, కాజల్ అగర్వాల్ జనసేన అధినేతకు కంగ్రాట్స్ చెబుతూ ట్వీట్స్ చేశారు. మరోవైపు మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న మిస్టర్ బచ్చన్ సినిమా షూటింగ్ యూనిట్ లో చిత్రయూనిట్ టపాసులు కాల్చి, డ్యాన్సులు చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సెలబ్రేషన్లలో డైరెక్టర్ హరీష్ శంకర్ పాల్గొన్నాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోస్ నెట్టింట వైరలైంది.

పిఠాపురం నుంచి పవన్ కళ్యాణ్ నామినేషన్ వేసినప్పటి నుంచి కళ్యాణ్ గెలుపు కోసం మెగా ఫ్యామిలీ మొత్తం వచ్చి పిఠాపురంలో ప్రచారం చేశారు. నాగబాబు.. నాగబాబు భార్య పద్మజ, నాగబాబు కొడుకు వరుణ్ తేజ్ హీరో సాయిధరమ్ తేజ్ మెగాస్టార్ చిరంజీవి భార్య సురేఖ, రామ్ చరణ్ ఇలా ప్రతి ఒక్కరు పవన్ కళ్యాణ్ కి సపోర్ట్ చేశారు . చిరంజీవి సైతం స్పెషల్ వీడియో రిలీజ్ చేశారు. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ దాదాపు 74 వేల ఓట్ల మెజారిటీతో వంగా గీతాపై ఘనవిజయం సాధించారు.

పవన్తో పాటుగా జనసేన నుంచి టికెట్లు ఇప్పించుకున్న 20 మంది సైతం ఏపీలో విజయం సాధించారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో పవన్ గెలుపు సంచలనంగా మారింది . పిఠాపురంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గెలవడం పై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాలు పిఠాపురంలో లైవ్ స్క్రీన్లై చూసిన పవన్ సోదరుడు నాగబాబు సోదరి కన్నీళ్లు పెట్టుకున్నారు. అంతేకాదు పవన్ కళ్యాణ్ భార్య అన్న లెజినవో.. పవన్ కళ్యాణ్ కొడుకు అకీరానందన్ అభిమానులకు థాంక్స్ చెప్పారు. ఈ క్రమంలోని పవన్ కళ్యాణ్ కొడుకు సేమ్ తండ్రిలాగే జనసేన పిడికిలి చూపించి విన్నింగ్ మూమెంట్లు ఎంజాయ్ చేశారు .

తిలకం దిద్దిన అనా

భారీ విజయోత్సాహంతో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మంగళగిరికి వెళ్లారు. హైదరాబాద్ లో పవన్ కళ్యాణ్‌కు ఆయన సతీమణి అనా కొణిదెల విజయ తిలకం దిద్ది హారతి ఇచ్చారు. పవన్ తనయుడు అకిరా నందన్ సైతం ఆయన తండ్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అకిరానందన్ ఎమోషనల్ అవుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

రోజా ఓడిపోయింది

సీనీ తార, మాజీ మంత్రి రోజా ఈసారి ఓటమిపాలయ్యారు. చిత్తూరు జిల్లా నగరి నుంచి పోటీ చేసిన రోజా.. టీడీపీ అభ్యర్థి గాలి భాను ప్రకాష్ రెడ్డి చేతుల్లో ఓటమిపాలయ్యారు. కాగా ఫలితం వెలువడక ముందే ఓటమిని అంగీకరించిన రోజాపై ప్రముఖ నిర్మాత, కాంగ్రెస్ నేత బండ్ల గణేశ్ సెటైరికల్ ట్వీట్ వేశారు. 'జబర్దస్త్ పిలుస్తోందిరా.. కదలిరా' అంటూ రోజా ఫొటోను పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది.

ప్రచారం చేసి గెలిపించారు.

ఎన్నికల సందర్భంగా పలువురు సినీ నటులు , సినిమాలను కూడా పక్కన పెట్టి మరీ తమ సన్నిహితుల తరపున పొలిటికల్ ప్రచారాలు చేశారు. తమకు నచ్చిన పొలిటికల్ పార్టీకి మద్దతు ప్రకటిస్తూ, అభ్యర్థులను



గెలిపించేందుకు తమవంతు కృషి చేశారు. మెగాస్టార్ చిరంజీవి నేరుగా రంగంలోకి దిగకున్నా జనసేన కు రూ. 5 కోట్లు విరాళంగా ఇచ్చి తన మద్దతు తెలిపారు. అనకాపల్లి ఎంపీ స్థానానికి బీజేపీ నుంచి బరిలో ఉన్న సీఎం రమేష్.. పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం కూటమి అభ్యర్థి పంచకర్ల రమేశ్ లను గెలిపించాలని కోరుతూ వీడియోను హీరో వెంకటేశ్ రిలీజ్చేసి.. ప్రచారం చేశారు. ఇటు పవర్ స్టార్ కోసం జబర్దస్త్ స్టార్స్ అందరు

పిఠాపురంలో దిగి.. అక్కడే ఉంటూ స్వచ్ఛందంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. హైపర్ ఆది, గెటప్ శ్రీను, సుడిగాలి సుధీర్, ఆటో రామ్ ప్రసాద్ లాంటి జబర్దస్త్ కమెడియన్స్ కూడా పవన్ కు ప్రచారం చేశారు. యంగ్ హీరో నిఖిల్ కూడా చీరాల టిడిపి అభ్యర్థి కొండయ్య కు ఓటు వేసి గెలిపించాలని అక్కడి ప్రజల జీవన విధానాన్ని కష్టాలను దగ్గరుండి చూస్తూ ,ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. చంద్రబాబు నాయుడు సోదరుడి కుమారుడు నారా రోహిత్ సైతం తెలుగుదేశం, జనసేన, భాజాపా అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం చేశారు. మన కోసం మన నారా రోహిత్ అంటూ ఏపీలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. 30 ఇయర్స్ పృథ్వీరాజ్ కూటమి గెలుపు కోసం ఏపీలో ప్రచారాలను నిర్వహించారు . అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్ కు మద్దతుగా భాజపా నాయకురాలు, సీనియర్ నటి ఖుష్బూ సుందర్ ప్రచారం చేశారు. ధర్మవరం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ ను గెలిపించాలని బీజేపీ మద్దతుదారు, సినీ నటి నమిత ప్రచారం చేశారు. ఇలా పలువురు నటులు, తమకు నచ్చిన అభ్యర్థులు, పార్టీల కోసం స్టార్ క్యాంపెయినర్లుగా మారి ప్రచారం చేసి గెలిపించుకున్నారు.

దేశంలో..!

హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నుంచి బీజేపీ అభ్యర్థి కంగనా రనౌత్ పోటీ చేయగా, ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో నటుడు అరుణ్ గోవిల్ , కేరళలోని త్రిసూర్‌లో సురేష్ గోపి కాషాయ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. పశ్చిమ బెంగాల్‌లోని అసన్‌సోల్‌లో శతృఘ్న సిన్హాను టీఎంసీ బరిలోకి దింపింది. ప్రముఖ సెలబ్రిటీ అభ్యర్థులు రాధికా శరత్‌కుమార్ (బీజేపీ) విరుదునగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. లాకెట్ ఛటర్జీ (బిజెపి, హుగ్లీ), మనోజ్ తివారీ (బిజెపి, ఈశాన్య ఢిల్లీ), రవి కిషన్ (బిజెపి, గోరఖ్‌పూర్), పవన్ సింగ్ (స్వతంత్ర, కరకట్), పవన్ కళ్యాణ్ (జనసేన, పిఠాపురం) , ముఖేష్ (సీపీఐఎం, కొల్లాం), జీ కృష్ణ కుమార్ (బీజేపీ, కొల్లం) పోటీ చేశారు.

బాలీవుడ్ డ్రీమ్ గార్ల్ గెలిచింది

అలనాటి మేటి నటి, దర్శకురాలు, నిర్మాత కూడా అయిన హేమమాలిని బీజేపీలో చాలాకాలంగా పనిచేస్తున్నారు. 2014 నుంచి ఉత్తర్‌ప్రదేశ్‌లోని మధుర ఎంపీగా గెలుస్తున్న ఆమె, తాజా ఎన్నికల్లోనూ అక్కడి నుంచే పోటీ చేసి గెలిచారు. 1999లో సీనియర్ నటుడు వినోద్ ఖన్నా పంజాబ్‌లోని గురుదాస్‌పుర్‌లో బీజేపీ తరఫున పోటీచేయగా ఆయన గెలుపు కోసం హేమమాలిని ప్రచారం చేశారు. 2003 నుంచి 2009 వరకూ బీజేపీ

క్రియాశీలక నేతగా ఉన్న హేమమాలిని 2011లో రాజ్యసభకు నామినేట్ అయ్యారు. 1963లో తమిళ చిత్రం ద్వారా సినీ రంగప్రవేశం చేసిన హేమమాలిని అద్భుత నటనతో బాలీవుడ్‌లో డ్రీమ్ గాళ్‌గా స్థిరపడ్డారు. వందలాది హిందీ చిత్రాల్లో నటించి ప్రేక్షకులను అలరించిన హేమ, సీనియర్ నటుడు ధర్మేంద్రను వివాహం చేసుకున్నారు. తాజా ఎన్నికల్లో డ్రీమ్ గార్ల్ గెలిచింది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144